Postail Licence No. L/KNL/3-19(D). 2016 - 2018

# ఉత్తేజిత దినపత్రిక

ఎడిటర్ : చంద్ర శేఖర్ యం

Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi

సంపుటి :04 సంచిక : 88 పేజీలు 8 వెల : 5 గురువారం 18 సెప్టెంబర్ 2025




# మహిళల భద్రతలో విశాఖ అగ్రస్థానం



**పివి ఆర్థిక సంస్కరణలతో ముందడుగు**

**ఐటి రంగంలో భారత్ బలంగా ఉంది**

**వికసిత్ భారత్ లక్ష్యంతో మోడీ కృషి**

**సిఎం చంద్రబాబు నాయుడు**

విశాఖపట్నం: మహిళల భద్రతలో విశాఖ అగ్రస్థానంలో ఉన్నట్లు ఇటీవల సర్వేలో తేలిందని ఎపి సిఎం చంద్రబాబు నాయుడు తెలిపారు. వివిధ వ్యాపార ఆలోచనలతో యువత ముందుకొచ్చిందని అన్నారు. విశాఖలో అద్భుత వాతావరణం ఉందని, సముద్రం, అందమైన కొండలు ఉన్నాయని, అరకు కాఫీ కూడా చాలా ప్రసిద్ధి చెందిందని కొనియాడారు. 1991 లో పివి నరసింహారావు ఆర్థిక సంస్కరణలు తీసుకువచ్చారని, రెండో తరం సంస్కరణలను తాను తీసుకువచ్చానని చెప్పారు. ఎపికి చెందిన ఆర్థిక మంత్రి దేశ పురోగతిలో తన వంతు పాత్ర పోషిస్తున్నారని అన్నారు. సరైన సమయంలో సరైన నాయకుడు ప్రధాని నరేంద్ర మోడీ అని ప్రధాని మోడీ 75 వ జన్మదిన శుభాకాంక్షలు చంద్రబాబు తెలియజేశారు. ప్రధాని మోడీ దేశానికి అతి పెద్ద ఆస్తి అని ప్రశంసించారు. గత నాయుకులు టెలికామ్ రంగంలో సంస్కరణలు చేపట్టలేదని, వాజ్ పేయి హయాంలో టెలికామ్ రంగంలో సంస్కరణలు మొదలయ్యాయని పేర్కొన్నారు. మౌలిక సౌకర్యాల రంగంలో అనేక సంస్కరణలు తీసుకువచ్చారని, ఐటి రంగంలో భారత్ చాలా బలంగా ఉందని అన్నారు. గణితం, ఆంగ్లంలో ముందుండడం కలిసి వస్తోందని చంద్రబాబు స్పష్టం చేశారు. 2047 నాటికి వికసిత్ భారత్ సాధించడానికి, పేదరికాన్ని పూర్తిగా నిర్మూలించేందుకు ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ కంకణం కట్టుకుని పనిచేస్తున్నారని చంద్రబాబు నాయుడు అన్నారు. స్వస్థ్ నారీ స్వశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమంలో సీఎం మాట్లాడుతూ.. ఆబిడ్డల ఆరోగ్యం ఏ విధంగా కాపాడాలనే ఉద్దేశంతోనే ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు- తెలిపారు. ప్రధాని మోదీ 11 ఏళ్ల పాలనలో భారత్ ను 11వ ఆర్థిక వ్యవస్థ నుంచి నాలుగో ఆర్థిక వ్యవస్థకు తీసుకువచ్చారని... 2047 నాటికి నెంబర్ వన్ గా తయారవుతామని స్పష్టం చేశారు. ప్రతి ఇంటికీ ఫైనాన్స్ మినిస్టర్ మహిళలే అని అన్నారు. దేశం అభివృద్ధి చెందాలంటే స్వదేశీ ఉత్పత్తులను ప్రోత్సహించాలని పిలుపునిచ్చారు. ఆరోగ్య సమస్యతో కుటుంబం మొత్తం మీద భారం పడుతుందని.. అందుకోసం ప్రతి కుటుంబానికీ ఇన్సూరెన్స్ పాలసీ తీసుకు వస్తున్నామన్నారు.

# పటేల్ చొరవతో హైదరాబాద్‌కు విముక్తి



**పాక్ అణుబెదరింపులకు లొంగేది లేదు**

**ఆపరేషన్ సిందూర్‌తో మన సత్తా చాటాం**

**మధ్యప్రదేశ్ పర్యటనలో ప్రధాని మోడీ**

భోపాల్: నిజాం పాలనలో హైదరాబాద్ సంస్థానంలో అనేక దారుణాలు జరిగాయని ప్రధాని నరేంద్ర మోదీ గుర్తుచేశారు. బుధవారం మధ్యప్రదేశ్‌లోని ధార్ జిల్లాలో నిర్వహించిన బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. ఈ రోజు సెప్టెంబర్ 17. ఇది మరో చరిత్రాత్మకమైన రోజు. సర్దార్ వల్లభాయ్ పటేల్ ఎంతో ధైర్య సాహసాలు చూపించి హైదరాబాద్‌ను దేశంలో విలీనం చేశారు. దీంతో నిజాం అకృత్యాల నుంచి సంస్థానానికి విముక్తి లభించింది. దానికి గుర్తుగా హైదరాబాద్ విమోచన దినం నిర్వహిస్తున్నాం అని మోదీ అన్నారు. దేశ ఐక్యత కోసం మన సైనికులు అనేక త్యాగాలు చేశారని కొనియాడారు. అణు ముప్పులకు నవ భారతం భయపడదని మోదీ అన్నారు. ఇది నవభారతం. ఎవరికీ భయపడదు. శత్రువుల భూభాగంలోకి వెళ్లి వారిని మన బలగాలు మట్టుపెట్టాయి. అణుబెదిరింపులకు తలొగ్గదని స్పష్టం చేశారు. పాకిస్థాన్ ఆర్మీ చీఫ్ ఆసీం మునీర్ అణు బెదిరింపులపై మరోసారి స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. పహల్గాం ఉగ్రదాడికి ఆపరేషన్ సిందూర్ తో భారత్ గట్టి బదులు ఇచ్చిన సంగతి తెలిసిందే. ఈ దాడుల్లో జైషే మహ్మద్ చీఫ్ మసూద్ అజార్ కుటుంబంలోని పలువురు ప్రాణాలు కోల్పోయినట్లు కథనాలు వచ్చాయి. తాజాగా ఈ విషయాన్ని జైషే కమాండర్ మసూద్ ఇలియాస్ కశ్మీరీ అంగీకరించిన సంగతి తెలిసిందే. భారత్ ఆర్మీ తమ రహస్య స్థావరాల్లోకి ప్రవేశించి ఎలా దాడులు చేసిందనే విషయాలను వెల్లడించాడు. పాకిస్థాన్ బుద్ధిని వారు బయటపెట్టారంటూ దీనిని ఉద్దేశించి మోదీ వ్యాఖ్యలు చేశారు. పుట్టిన రోజున మధ్యప్రదేశ్‌లో పర్యటిస్తోన్న ప్రధాని మోదీ.. స్వస్థ్ నారీ – సశక్త్ పరివార్, రాష్ట్రీయ పోషణ్ మాహ్ కార్యక్రమాలను ప్రారంభించారు. మహిళల ఆరోగ్యాన్ని మెరుగుపరచడం, మెరుగైన వైద్య సేవల ద్వారా కుటుంబాలను, దేశాన్ని బలోపేతం చేసే లక్ష్యంతో ఈ పథకాలను తీసుకొచ్చారు.

# నెల్లూరు జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం

**రాంగ్‌రూట్‌లో వచ్చి కారును ఢీకొన్న టిప్పర్**

**ప్రమాదంలో ఏడుగురు అక్కడికక్కడే మృతి**

**ఘటనపై సిఎం చంద్రబాబు, మంత్రులు దిగ్భ్రాంతి**





# నేటినుంచి ఎపి అసెంబ్లీ సమావేశాలు

**అధికారులతో సమీక్షించిన స్పీకర్ అయ్యన్నపాత్రుడు**

**వైకాపా ఎమ్మెల్యేలు సభకు రావాలని సూచన**



# పంట వ్యర్థాలను తగులబెడుతూ పర్యావరణ విధ్వంసమా

**కొందరినైనా జైలుకు తరలిస్తే బుద్ధి వచ్చేలా లేదు**

**సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ గవాయ్ కీలక వ్యాఖ్యలు**

# ఆర్టీసీలో డ్రైవర్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్

హైదరాబాద్: ఆర్టీసీలో డ్రైవర్లు, శ్రామిక్ పోస్టుల భర్తీకి తెలంగాణ పోలీసు నియామక మండలి నోటిఫికేషన్ విడుదల చేసింది. ఆర్టీసీలో 1000 డ్రైవర్, 743 శ్రామిక్ పోస్టులు భర్తీ చేయనున్నట్టు- నోటిఫికేషన్‌లో పేర్కొన్నారు. అక్టోబరు 8 నుంచి 28 వరకు దరఖాస్తు గడువు తేదీగా నిర్ణయించారు. డ్రైవర్ పోస్టులకు 22 నుంచి 35ఏళ్లు, శ్రామిక్ పోస్టులకు 18నుంచి 30ఏళ్ల వయసు వారు అర్హులని తెలిపింది. ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈడబ్ల్యూఎస్ కేటగిరి వారికి 5 ఏళ్లు, ఎక్స్ సర్వీస్ మెన్ అయితే 3ఏళ్లు వయో పరిమితి సడలింపు ఉంటు-ందని బోర్డు తెలిపింది. స్కిల్ -టె-స్ట్, సర్టిఫికెట్ వెరిఫికేషన్ ఆధారంగా ఎంపిక చేయనున్నట్లు- పేర్కొంది.



# సరైన సమయంలో కెసిఆర్ జనంలోకి వస్తారు

**జనం కూడా కెసిఆర్ రాక కోసం చూస్తున్నారు**

**రీజిలన్ రింగ్ రోడ్డులో అలైన్ మార్పు కుంభకోణం**

**బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్**

జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక కోసం ఏడు సర్వేలు చేయించాం. ఆ సర్వేలన్నింటిల్లోనూ భారత రాష్ట్ర సమితి గెలుస్తుందని తేలింది. కాంగ్రెస్ చేపట్టిన మూడు సర్వేల్లోనూ మేమే గెలుస్తామని వచ్చింది. ట్రిపుల్ ఆర్ విషయంలో భారీ కుంభకోణం జరుగుతోంది. సీఎం బంధువుల కోసం దక్షిణ భాగం అలైన్‌మెంట్ మారుస్తున్నారు.



# ఉత్తరాఖండ్ వర్షాలకు 15మంది మృత్యువాత

**900మందిని కాపాడిన సహాయక సిబ్బంది**



# నిరుద్యోగులకు అండగా ఉంటా

**వారి సమస్యలను సిఎం దృష్టికి తీసుకెళ్తా**

**ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి వెల్లడి**

## సరైన సమయంలో కెసిఆర్ జనంలోకి వస్తారు



హైదరాబాద్: జనంలోకి ఎప్పుడు రావాలో కేసీఆర్‌కు తెలుసని, సరైన సమయంలో ప్రజల్లోకి వస్తారని భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు, మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. ప్రజలు కూడా కెసిఆర్ రాకకోసం ఎదురు చూస్తున్నారని అన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక కోసం ఏడు సర్వేలు చేయించాం. ఆ సర్వేలన్నింటిల్లోనూ భారత రాష్ట్ర సమితి గెలుస్తుందని తేలింది. కాంగ్రెస్ చేపట్టిన మూడు సర్వేల్లోనూ మేమే గెలుస్తామని వచ్చింది. ట్రిపుల్ ఆర్ విషయంలో భారీ కుంభకోణం జరుగుతోంది. సీఎం బంధువుల కోసం దక్షిణ భాగం అలైన్‌మెంట్ మారుస్తున్నారు. ఈ కుంభకోణంపై త్వరలో అన్ని వివరాలు బయటపెడతా అని కేటీఆర్ తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి నియంతలా వ్యవహరిస్తున్నారని కేటీఆర్ విమర్శించారు. గ్రూప్ 1 అభ్యర్థులు సమావేశం కూడా పెట్టుకోలేని పరిస్థితి రాష్ట్రంలో నెలకొందని మండిపడ్డారు. నాపై కోపంతో సిరిసిల్ల నేతన్నల పొట్ట కొట్టారు. చేనేత పరిశ్రమను అతలకుతలం చేశారు. పార్టీ మారిన ఎమ్మెల్యేల పరిస్థితి కుడితిలో పడిన ఎలుకల్లా ఉంది. పాలన అద్భుతంగా ఉందనుకుంటే వెంటనే ఉప ఎన్నికలు పెట్టండి. ఉప ఎన్నికలు పెడితే పాలన ఎలా ఉందో తేలిపోతుంది. గ్రూప్ 1 నియామక ప్రక్రియపై హైకోర్టు అడిగిన ప్రశ్నలకు జవాబు చెప్పాలి. ఉద్యోగాల కోసం మంత్రి డబ్బులడిగారని అభ్యర్థులే చెబుతున్నారు. సమాధానం చెప్పాల్సింది పోయి మాపై ఉసిగొల్పితే ఎలా? అన్నారు. మంత్రులకు తెలియకుండా కాళేశ్వరం కేసును సీఎం సీబీఐకి ఇచ్చారు. కాంగ్రెస్, భాజపా మధ్య ఎంత మంచి అవగాహన ఉందో తెలుస్తోంది. రాష్ట్ర ప్రభుత్వంలో బంధుప్రీతి లేదని అంటున్నారు.. సుజన్ రెడ్డి, అమిత్ రెడ్డికి వందల కోట్ల కాంట్రాక్టులు ఎలా వచ్చాయని అన్నారు. కోర్టు తుది తీర్పువచ్చేదాక అజారుద్దీన్ ఎమ్మెల్సీ కాలేరు. అజారుద్దీన్ క్రికెట్‌లో బాగా కట్‌లు కొట్టేవారు. ఇప్పుడు అజారుద్దీన్‌కే పెద్ద కట్ కొట్టారు. ప్రస్తుతం ఆయన త్రిశంకు స్వర్గంలో మిగిలిపోయారు.

# నెల్లూరు జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం



నెల్లూరు: జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. సంగం మండలం పెరమన వద్ద జాతీయ రహదారిపై కారును టిప్పర్ ఢీకొట్టింది. ఈ ఘటనలో చిన్నారి సహా ఏడుగురు మృతిచెందారు. రాంగ్ రూట్‌లో టిప్పర్ వేగంగా వచ్చి కారును ఢీకొట్టి కొద్దిదూరం లాక్కెళ్లింది. టిప్పర్ కిందకు కారు వెళ్లడంతో అందులోని మృతదేహాలు నుజ్జునుజ్జయ్యాయి. కారు నెల్లూరు నుంచి కడప వైపు వెళుతుండగా ఈ ప్రమాదం జరిగింది. పోలీసులు, స్థానికులు ఘటనాస్థలికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. మృతుల వివరాలను పోలీసులు సేకరిస్తున్నారు. నెల్లూరు ప్రమాదంపై ముఖ్యమంత్రి చంద్రబాబు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. బాధిత కుటుంబాలకు అండగా ఉండాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. మంత్రులు ఆనం రామనారాయణరెడ్డి, మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి మృతుల కుటుంబాలకు సానుభూతి తెలిపారు. సంగం మండలం పెరమన వద్ద ముంబై జాతీయ రహదారిపై ఈఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. వేగంగా దూసుకొచ్చిన ఇసుక టిప్పర్ రాంగ్ రూట్‌లో వెళ్లి కారును బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న ఏడుగురు అక్కడికక్కడే మృత్యువాతపడ్డారు. కారును ఢీకొట్టి ఆపై కొంత దూరం వరకు టిప్పర్ లాక్కెళ్లింది. దీంతో కారు పూర్తిగా నుజ్జునుజ్జు అయ్యింది. మృతుల్లో నలుగురు పురుషులు, ఇద్దరు మహిళలు, ఒక పాప ఉన్నట్లు- తెలుస్తోంది.సమాచారం అందిన వెంటనే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. కారు తాళ్లూరు రాధా పేరుపై రిజిస్ట్రేషన్ అయినట్లు- పోలీసులు గుర్తించారు. మృతులు నెల్లూరు జిల్లా కేంద్రంలోని ముత్తుకూరు గేటు- సమీపంలో గుర్రంవారివీధికి చెందినవారిగా తెలుస్తోంది. మృతుల్లో శేషం శేర(42), శేషం బాలవెంగ(40), తాళ్లూరి రాధా(38), తాళ్లూరి శ్రీనివాసులు (42), తెల్లగుండ్ల లక్ష్మి(40), తెల్లగుండ్ల శ్రీనివాసులు ఉన్నారు. కాగా.. డ్రైవర్ పేరు తెలియాల్సి ఉంది. ఆత్మకూరులో ఒకరిని పరామర్శించేందుకు ప్రభుత్వ వైద్యశాల వద్దకు వెళుతూ ఉండగా ఈ ప్రమాదం జరిగినట్టు- సమాచారం. ఈ ప్రమాదంపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.రోడ్డు ప్రమాదంపై రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఆరా తీశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సంతాపం తెలిపారు. క్షతగాత్రులకు అత్యవసర వైద్యం అందించాలంటూ మంత్రి ఆదేశాలు జారీ చేశారు. భద్రత చర్యలు చేపట్టాలని రవాణా అధికారులకు మంత్రి సూచనలు చేశారు. నిర్లక్ష్యంగా ఉంటే సహించమని హెచ్చరిస్తూ.. సహాయక చర్యలు తీసుకోవాలని ఫోన్లో అధికారులకు మంత్రి రాంప్రసాద్ ఆదేశించారు. జాతీయ రహదారిపై టిప్పర్ లారీ ఢీకొని పలువురు మరణించిన వార్త తీవ్రంగా కలచివేసిందని మంత్రి మండిపల్లి ఆవేదన వ్యక్తం చేశారు. నెల్లూరు రోడ్డు ప్రమాద ఘటనపై రాష్ట్ర రోడ్లు- భవనాలు, పెట్టు-బడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. టిప్పర్ - కారు ఢీకొని పలువురు ప్రాణాలు కోల్పోవడం అత్యంత దురదృష్టకరమన్నారు. మృతుల కుటు-ంబాలకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు.

బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటు-ందని మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి భరోసా ఇచ్చారు.


## ఉత్తరాఖండ్ వర్షాలకు 15మంది మృత్యువాత



### 900మందిని కాపాడిన సహాయక సిబ్బంది

డెహ్రాడూన్: ఉత్తరాఖండ్‌లో సోమవారం రాత్రి కురిసిన క్లౌడ్ బరస్ట్ భారీ వర్షాలకు 15 మంది మృతి చెందారు. డెహ్రాడూన్‌లో 13 మంది, పిథోరాఘర్, నైనిటాల్‌లో ఒక్కొక్కరు చొప్పున మొత్తం 15 మంది చనిపోయారని రాష్ట్ర అత్యవసర ఆపరేషన్ విభాగం బుధవారం తెలిపింది. ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షాలకు కొండచరియలు విరిగిపడ్డాయి. వరదల వల్ల రోడ్లు, ఇళ్లు ధ్వంసమయ్యాయి. ఈ వరదల్లో 16 మంది గల్లంతయ్యారని అధికారులు వెల్లడించారు. రెస్క్యూ ఆపరేషన్స్‌లో 900 మందిని కాపాడారు. ముగ్గురికి తీవ్ర గాయాలైతే వారిని చికిత్స కోసం ఆసుపత్రికి తరలించారు. నదులు ప్రవాహంతో డెహ్రాడూన్‌లో ఇళ్లకి నీరు చేరి నివాసితులు ఎన్నో ఇబ్బందులుపడ్డారు. కాగా, మంగళవాం ప్రేమ్‌నగర్ పోలీస్ స్టేషన్ ప్రాంతంలో కార్మికులను తీసుకెళుతున్న ట్రాక్టర్ ట్రాలీ టన్స్ నది మధ్యలో చిక్కుకుంది. నీటి ప్రవాహంతో కొందరు కార్మికులు గల్లంతయ్యారు. ఎనిమిది మంది మృతి చెందారు. వారిలో నలుగురు మహిళలున్నారు. ఆ ఎనిమిది మంది మృతదేహాలను పోలీసులు వెలికితీశారు.

# దేశ చరిత్రలో ఆపరేషన్ పోలో అతి ప్రధాన ఘట్టం



**నిజాం మెడలు వంచిన సర్దార్ పటేల్**

**భారత్ స్వయం సమృద్ధిని సాధిస్తోంది**

**ఆపరేషన్ సిందూర్‌తో పాక్‌కు బుద్ధి చెప్పాం**

**తెలంగాణ విమోచన దినోత్సవంలో**

**కేంద్రమంత్రి రాజ్‌నాథ్ సింగ్**

హైదరాబాద్:నిజాం పాలనలో రజాకార్లు అనేక దారుణాలు చేశారని రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో నిర్వహించిన తెలంగాణ విమోచన దినోత్సవంలో ఆయన జాతీయ జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. నిజాం పాలనలో రజాకార్లు అనేక దారుణాలు చేశారు. వారి ఆగడాలు తట్టుకోలేక ప్రజలు తిరగబడ్డారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ సమర్థత వల్ల హైదరాబాద్ సంస్థానం భారత్‌లో కలిసింది. ఆపరేషన్ పోలో దేశ చరిత్రలో గొప్ప ఘట్టం. పటేల్ ముందు నిజాం తన ఓటమిని ఒప్పుకొన్నారు. ఎన్ని ఆటంకాలు ఎదురైనా ధర్మ మార్గంలోనే నడుస్తాం. జాతీయ సమగ్రతను దెబ్బతీసే కుట్రలను తిప్పికొట్టాలని అన్నారు. పటేల్ కలలుగన్న దేశాన్ని నిర్మించేందుకు ప్రధాని మోదీ కృషి చేస్తున్నారు. దేశాన్ని అగ్రస్థానంలో నిలిపేందుకు చర్యలు తీసుకుంటు-న్నారు. ఆర్టికల్ 370ని తొలగించి జమ్మూకశ్మీర్‌ను అభివృద్ధి చేస్తున్నాం. మనలో ఎన్ని విభేదాలున్నా దేశం విషయంలో అందరిదీ ఒకటే మాట. దేశ రక్షణ, భద్రత విషయంలో ప్రజలమంతా ఏకతాటిపైకి వస్తాం. ఇవాళ భారత్ అంటే సాదాసీదా దేశం కాదు. ప్రపంచాన్ని శాసించే స్థాయికి చేరుకుంటున్నాం అని అన్నారు. ఆపరేషన్ సిందూర్‌లో మన సైనికులు సత్తా చాటారు. ఉగ్రవాది మసూద్ అజార్ కుటుంబ సభ్యులను హతమార్చాం. పహల్గాంలో మతం పేరు అడిగి మరీ చంపిన వారికి బుద్ధి చెప్పాం. ఆపరేషన్ సిందూర్‌లో భారత శక్తిసామర్థ్యాలు, సైనిక సత్తాను ప్రపంచం చూసింది. ఉగ్రవాదుల స్థావరాల్లోకి వెళ్లి మరీ వారిని హతమార్చాం. ఆపరేషన్ సింధూర్ ముగియలేదు. ఇప్పుడు చిన్న పాజ్ మాత్రమే. ఆపరేషన్ సింధూర్ కొనసాగుతుందని రాజ్‌నాథ్ అన్నారు. తెలంగాణ విమోచన దినోత్సవంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ విగ్రహానికి రాజ్ నాథ్ సింగ్ నివాళులర్పించారు. పటేల్ కలలు కన్న దేశాన్ని నిర్మించేందుకు భారత్ ప్రధాని మోడీ కృషి చేస్తున్నారని, ఆర్టికల్ 370 తొలగించి జమ్ముకశ్మీర్ ను అభివృద్ధి చేస్తున్నామని తెలియజేశారు. మనలో ఎన్ని భేదాలున్నా దేశం విషయంలో అందరిదీ ఒకటే మాటని, దేశ రక్షణ, భద్రత విషయంలో ప్రజలంతా ఒక్కతాటికిపైకి వస్తామని పేర్కొన్నారు. ఆపరేషన్ సిందూర్ తో భారత్ శక్తిసామర్థ్యాలు, సైనిక సత్తాను ప్రపంచం చూసిందని ప్రశంసించారు. ఉగ్రవాదుల స్థావరాల్లోకి వెళ్లి మరీ వారిని హతమార్చామని గర్వాన్ని వ్యక్తం చేశారు. మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఉన్నామని తెలుసుకోవాలని, ఇవాళ భారత్ అంటే సాదాసీదా దేశం కాదని, ప్రపంచాన్ని శాసించే స్థాయికి చేరుకుంటున్నాం అని రాజ్ నాథ్ సింగ్ స్పష్టం చేశారు. ఖాసిం రజ్వీ నేతృత్వంలోని రజాకార్లు పల్లెలపై పడి దోచుకున్నారని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. గ్రామాలపై పడి హత్యలు, అత్యాచారాలు చేశారన్నారు. కర్ణాటక, మహారాష్ట్రలో ముక్తి దివస్ చేసుకుంటే.. ఇక్కడెందుకు నిర్వహించడం లేదని ప్రశ్నించారు. పేర్లు మార్చి కాంగ్రెస్, భారత రాష్ట్ర సమితి పార్టీలు వేడుకలు నిర్వహిస్తున్నాయని తెలిపారు. మజ్లిస్‌కు భయపడి చరిత్రను కనుమరుగు చేస్తున్నారని ఆరోపించారు. ప్రధాని మోదీ ఆదేశాలతో విమోచన దినోత్సవాన్ని కేంద్రం అధికారికంగా నిర్వహిస్తోందని కేంద్ర మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ అన్నారు. తెలంగాణ విముక్తి కోసం పోరాడిన వారిని కేంద్రం గుర్తించి గౌరవిస్తుందని చెప్పారు. నిజాం నిరంకుశ పాలనకు చరమగీతం పాడేందుకు ఎంతో మంది ప్రాణాలు అర్పించారన్నారు. ఆపరేషన్ పోలోతో సర్దార్ వల్లభాయ్ పటేల్ హైదరాబాద్‌కు విముక్తి కల్పించారని వివరించారు. నిజాం నిరంకుశ పాలన తలచుకుంటే ప్రజల రక్తం మరుగుతుందని కేంద్రమంత్రి బండి సంజయ్ అన్నారు. ఉర్దూను ప్రజలపై రుద్దేందుకు నిజాం ప్రయత్నించారన్నారు. బలవంతపు మతమార్పిడులు చేశారని.. మతం మారని వారికి ఎక్కువ పన్నులు వేసి ఇబ్బంది పెట్టారని ఆరోపించారు. ఓటు- బ్యాంకు రాజకీయాలతో రాష్ట్ర పాలకులు విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించడం లేదని విమర్శించారు. తెలంగాణ ఏర్పాటు-లో రాజ్‌నాథ్ సింగ్ ప్రముఖ పాత్ర పోషించారని చెప్పారు.

అంతకుముందు అసెంబ్లీ ముందున్న పటేల్ విగ్రహానికి కేంద్రమంత్రులు నివాళి అర్పించారు.

# నిరుద్యోగులకు అండగా ఉంటా



హైదరాబాద్: నిరుద్యోగ యువత కష్టాల్లో ఉన్నారని కాంగ్రెస్ ఎమ్మెల్యే కోమటి రెడ్డి రాజగోపాల్ రెడ్డి తెలిపారు. మేనిఫెస్టో ప్రకారం ఉద్యోగ అవకాశాలు భర్తీ చేయాలని అన్నారు. ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా గన్ పార్క్ వద్ద ఉన్న అమరవీరుల స్తూపానికి రాజగోపాల్ రెడ్డి నివాళులర్పించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. మాజీ సిఎం కెసిఆర్ గద్దె దించడంలో యువత పాత్ర కీలకమన్నారు. నిరుద్యోగులకు అండగా ఉంటామని అమరవీరుల సాక్షిగా చెప్తున్నానని, సిటీ- సెంట్రల్ లైబ్రరీ, అశోక్ నగర్ వస్తానని తమ నిరసనలకు మద్దతిస్తానని తెలియజేశారు. నిరుద్యోగుల సమస్యలను సిఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తానని, తెలంగాణకు అన్యాయం జరగవద్దనే కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు సోనియా గాంధీ తెలంగాణ ఇచ్చారని కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పేర్కొన్నారు.

## పంట వ్యర్థాలను తగులబెడుతూ పర్యావరణ విధ్వంసమా



న్యూఢిల్లీ: పంట వ్యర్థాల దహనంపై దాఖలైన పిటిషన్లపై తాజాగా విచారణ జరిపిన సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. ఇందుకు పాల్పడుతున్న కొంతమందినైనా జైలుకు పంపితేనే మిగితా వారికి గట్టి సందేశం ఇచ్చినట్టవుతుందని వ్యాఖ్యానించింది. రైతులు మనకు అన్నం పెడుతున్నారని, అయితే దాని అర్థం పర్యావరణాన్ని పాడు చేస్తుంటే సైలెంట్‌గా చూస్తూ ఉండమని కాదని సీజేఐ బీఆర్ గవాయ్ అన్నారు. పంట వ్యర్థాలను తగులబెట్టకుండా రైతులకు సబ్సిడీలు, వివిధ పరికరాలు అందిస్తున్నట్టు కోర్టుకు అమికస్ క్యూరీ అపరాజిత సింగ్ తెలిపారు. అయితే ఉపగ్రహాలు ఆయా ప్రాంతాల్లో వెళ్తున్నప్పుడు కాకుండా మిగిలిన సమయాల్లో పంట వ్యర్థాలను కాల్చుకోవచ్చని అధికారులు తమకు చెప్పినట్టు- రైతులు పదేపదే చెబుతున్నారని, దీనిపై ఎన్నిసార్లు ఉత్తర్వులు ఇచ్చినా ప్రయోజనం ఉండటం లేదని విన్నవించారు. దీంతో ధర్మాసనం అసహనం వ్యక్తం చేసింది. కొందరినైనా జైలుకు పంపితేనే తక్కినవారికి సరైన సందేశం వెళుతుందన్నారు. రైతులపై జరిమానా విధించే ఆలోచన ఎందుకు చేయడం లేదని ప్రశ్నించారు. పర్యావరణాన్ని పరరక్షించాలనే నిజమైన ఉద్దేశమే ఉంటే మీరెందుకు ఇలాంటి చర్యలకు దూరంగా ఉండాలని నిలదీశారు. వ్యర్థ పదార్థాలను తగులబెట్టేందుకు బయోఫ్యూయెల్స్ వాడుతున్నట్టు- కూడా వార్తలు వస్తున్నాయని సీజేఐ అన్నారు. రైతులు ప్రత్యేకమైన వారే, వాళ్ల వల్లే మనకు అన్నం దొరుకుతుంది. అలాగని పర్యావరణాన్ని పాడుచేస్తుంటే చూస్తూ ఊరుకోలేం కదా? అని ప్రశ్నించారు. కొన్ని రాష్ట్రాల్లోని పొల్యూషన్ కంట్రోల్ బోర్డుల్లో ఖాళీలు ఉండటంపైనా సుప్రీంకోర్టు అసహనం వ్యక్తం చేసింది. మూడు నెలల్లోగా అన్ని ఖాళీలను భర్తీ చేయాలని సెంట్రల్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు, కమిషన్ ఫర్ ఎయిర్ క్వాలిటీ- మేనేజిమెంట్‌కు అత్యున్నత న్యాయస్థానం ఆదేశించింది. ప్రతి ఏడాది శీతాకాలంలో ఢిల్లీ-ఎన్‌సీఆర్‌లో వాతావరణ కాలుష్యం తీవ్రస్థాయికి చేరుకుంటోంది. పొల్యూషన్‌కు పంట వ్యర్థాలను తగులబెట్టడం ప్రధాన కారణంగా గుర్తించారు.

# తెలంగాణ అంటేనే త్యాగాల అడ్డా.. పోరాటాల గడ్డ

**అదే పోరాట స్ఫూర్తితో కాంగ్రెస్ నియంతృత్వంపై పోరు**

**తెలంగాణ భవన్‌లో జాతీయ జెండా ఎగరేసిన కెటిఆర్**

హైదరాబాద్:తెలంగాణ అంటేనే త్యాగాల అడ్డా.. పోరాటాల గడ్డ అని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ నియంతృత్వ పోకడలను ఆనాటి తెలంగాణ సాయుధ పోరాట స్ఫూర్తితో ఎదురిద్దాం అన్నారు. మళ్లీ కేసీఆర్ నాయకత్వంలో తిరిగి తెలంగాణను సంక్షేమ బాటలో తీసుకెళ్దామని కేటీఆర్ పిలుపునిచ్చారు. సెప్టెంబర్ 17 జాతీయ సమైక్యతా దినోత్సవం సందర్భంగా తెలంగాణ భవన్‌లో కేటీఆర్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. కొందరు విమోచనం అని, మరికొంత మంది విలీనం అని, ఇంకొంత మంది విద్రోహమని రకరకాలుగా అనవచ్చు గాక, కానీ తెలంగాణ సాయుధ పోరాటంలో ఆనాడు లక్షలాది మంది పాల్గొని వేలాది మంది అసువులు భాసారు. ఆనాటి రాచరిక వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాడి మనకు స్వేచ్ఛా వాయువులు వచ్చాయంటే ఆనాటి అమరవీరుల త్యాగాలు మనందరికి ఆదర్శం. వారందరికి బీఆర్‌ఎస్ తరపున, కేసీఆర్, ప్రతి గులాబీ సైనికుడి తరపున వారి అమరత్వానికి శిరసు వంచి వినమ్రంగా నివాళులర్పిస్తున్నాం అని కేటీఆర్ పేర్కొన్నారు. సాయుధ పోరాటం నుంచి మొదలుపెడితే తొలి దశ తెలంగాణ ఉద్యమమైనా, ఆ తర్వాత కేసీఆర్ నాయకత్వంలో జరిగిన మలిదశ పోరాటమైనా, ఇవాళ్టికి కూడా ఈ నియంతృత్వ కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా జరుగుతున్న పోరాటమైనా.. వీటన్నింటికి బీజం పడ్డది తెలంగాణ సాయుధ పోరాటంతోనే. ఒక షేక్ బందగీ, దొడ్డి కొమురయ్య, ఆరుట్ల కమలమ్మ, ఆరుట్ల రామచంద్రారెడ్డి, రావి నారాయణరెడ్డి లాంటి ఎంతో మంది పెద్దలు ఆనాడు పోరాట స్ఫూర్తితో బండెనక బండికట్టి అని అద్భుతమైన కవితలు రాశారు. ఆ పెద్దల స్ఫూర్తితో, మరి భవిష్యత్‌లో కూడా ప్రజాస్వామిక ఉద్యమాలు నిర్మిస్తూ తెలంగాణలో తిరిగి సంక్షేమ రాజ్యం రావాలని, రైతు రాజ్యం రావాలని, తెలంగాణ ప్రజలు స్వేచ్ఛగా ఊపిరి పీల్చుకునే, నియంతృత్వ పోకడలు లేని ప్రజాస్వామ్య వాతావరణం రావాలని ఆశయంతో కేసీఆర్ నాయకత్వంలో పోరాటం చేస్తూనే ఉంటామని కేటీఆర్ స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ నియంతృత్వ పోకడలకు వ్యతిరేకంగా మా విద్యార్థి తమ్ముళ్లు, చెల్లెళ్లు పోరాడుతున్నారు. ఈ

కాంగ్రెస్ ప్రభుత్వం గ్రూప్-1 పోస్టుల భర్తీలో విఫలమైంది. ఈ క్రమంలో దిక్కుతోచక రౌండ్ టేబుల్ సమావేశం పెట్టు-కుంటే నియంతృత్వ పోకడలతో విద్యార్థులతో అరెస్టు చేస్తున్న దుర్మార్గమైన వ్యవస్థ మన కళ్ల ముందున్నది. రైతులు ఇవాళ అల్లాడిపోతుంటే వారిని పట్టించుకోకుండా ఒలింపిక్స్ గురించి మాట్లాడుకుంటున్న ఒక నీతిమాలిన ప్రభుత్వం మన రాష్ట్రంలో ఉన్నది. ఇలాంటి నియంతృత్వ పోకడలను ఆనాటి తెలంగాణ సాయుధ పోరాట స్ఫూర్తితో ఎదురిద్దాం. కేసీఆర్ నాయకత్వంలో తిరిగి తెలంగాణను సంక్షేమ బాటలో తీసుకెళ్దాం అని కేటీఆర్ పిలుపునిచ్చారు. ఒకరు విమోచనం, ఒకరు విలీనం, ఒకరు విద్రోహం అనొచ్చు.. కానీ రాచరిక వ్యవస్థలో నుంచి ప్రజాస్వామిక వ్యవస్థలోకి సమైక్యమైన రోజు కాబట్టి జాతీయ సమైక్యతా దినోత్సవంగా పాటిస్తున్నాం. గతంలో ప్రభుత్వంలో కూడా ఈ విధంగానే పిలిచాం. ఆ రోజు జెండా ఎగురవేశాం.. ఇవాళ కూడా జెండా ఎగురవేశాం. ఆనాటి పోరాట యోధుల త్యాగాల సాక్షిగా తెలంగాణ బిడ్డలు మరోసారి పోరాటం చేయవలసిన అవసరం ఉన్నది అని కేటీఆర్ గుర్తు చేశారు. కార్యక్రమంలో బిఆర్‌ఎస్ నేతలు కెఇఆర్ సురేశ్ రెడ్డి, మధుసూధనాచారి, గంగుల కమలాకర్, సత్యవతి రాథోడ్ తదితర పలువురు నేతలు పాల్గొన్నారు.

## ప్రజలే రాసుకున్న పోరాట చరిత్ర మనది

హైదరాబాద్: ప్రజలే రాసుకున్న పోరాట చరిత్ర మనదని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ప్రపంచ ఉద్యమాల్లో సువర్ణాక్షరాలతో లిఖించదగిన పోరాటం మనది. సాయుధ పోరాటస్ఫూర్తితో నిన్నటి నియంత పాలనను పక్కనపెట్టాం అని అన్నారు. పబ్లిక్ గార్డెన్‌లో నిర్వహించిన తెలంగాణ ప్రజాపాలన దినోత్సవంలో జాతీయ జెండాను ఆవిష్కరించిన అనంతరం ఆయన ప్రసంగించారు. బంధుప్రీతి, ఆశ్రిత పక్షపాతానికి మా పాలనలో తావులేదు. స్వేచ్ఛ, సమాన అవకాశాలు, సామాజిక న్యాయంలో రోల్‌మోడల్‌గా ఉన్నాం. ఉన్నత చదువుల ద్వారా మన యువత సత్తా చాటాలి. భవిష్యత్తులో పాఠశాలల రూపురేఖలు మారబోతున్నాయి. విద్యతో పాటు- క్రీడలకు ప్రాధాన్యత ఇస్తున్నాం. త్వరలో రాష్ట్ర విద్యా విధానం తెస్తున్నాం అని అన్నారు. సాయుధ పోరాటంలో మహిళల పాత్ర ఎనలేనిది. చాకలి ఐలమ్మ, మల్లు స్వరాజ్యం, ఆరుట్ల కమలాదేవి సత్తాచాటారు. డ్వాక్రా ఉత్పత్తుల విక్రయానికి మరిన్ని మహిళా మార్టులు ఏర్పాటు చేస్తాం. రైతుల కోసం తెచ్చే పథకాలు సరికొత్త ఒరవడిని సృష్టిస్తున్నాయని అన్నారు. ఏ రాష్ట్రం చేయని విధంగా వారికి మేలు చేస్తున్నాం. ఆర్థిక ఇబ్బందులున్నా రైతుల సంక్షేమం విషయంలో రాజీ పడలేదు. సాగు మోటార్లకు 24 గంటల ఉచిత విద్యుత్ అందిస్తున్నాం. పారదర్శకంగా పోటీ పరీక్షలు నిర్వహించి వేగంగా ఫలితాలు వెల్లడించాం. సివిల్స్ పరీక్షలు రాసేవారికి ఆర్థిక సాయం అందిస్తున్నాం. గత ప్రభుత్వం తెచ్చిన 'ధరణి' వల్ల రెవెన్యూ వ్యవస్థ అస్తవ్యస్తమైంది. మా ప్రభుత్వం వచ్చాక భూభారతి చట్టం తెచ్చి సమర్థంగా అమలు చేస్తున్నాం. పేదల ఆత్మగౌరవాన్ని పెంచేందుకు కృషి చేస్తున్నాం. పేదలకు సన్నబియ్యం ఇస్తున్న ఏకైక రాష్ట్రం మనదే. కృష్ణా, గోదావరి నదీజలాలపై రాజీ పడేది లేదు. దీనిపై న్యాయ పోరాటానికి సిద్ధమవుతున్నాం. 904 టీఎంసీల సాధనకుట్రైబ్యునల్ ఎదుట బలమైన వాదనలు వినిపిస్తాం. కృష్ణా జలాల హక్కుల కోసం పక్కా ప్రణాళికతో ముందుకెళ్తాం. ఎస్-ఎల్‌బీసీ టన్నెల్ పూర్తి చేసి ఫ్లోరైడ్ సమస్య పరిష్కరిస్తాం. ఎవరెన్ని అడ్డంకులు కల్పించినా వెనకడుగు వేసేది లేదన్నారు. హైదరాబాద్ అంటేనే ఒక బ్రాండ్. ఈ నగరాన్ని గేట్‌వే ఆఫ్ వరల్డ్‌గా తీర్చిదిద్దుతాం. 2047 నాటికి మన రాష్ట్రం 3 ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా ఎదగాలి. హైదరాబాద్‌కు గోదావరి జలాలు తీసుకొస్తున్నాం. కాలుష్యం లేని నగరంగా మారుస్తున్నాం. మూసీ నది పక్కన జీవించే పేదలకు మంచి జీవన ప్రమాణాలు కల్పిస్తాం. ఈ

పరిధిలో ఉన్నవారికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తాం. పర్యాటకులను ఆకర్షించేలా మూసీ నదిని మారుస్తాం. ఈ ఏడాది డిసెంబర్ 9 లోగా అనేక అభివృద్ధి పనులు ప్రారంభిస్తాం అని అన్నారు. త్వరలోనే మెట్రో విస్తరణ పనులు ప్రారంభిస్తాం. తెలంగాణ అంటేనే పోరాటాలు, త్యాగాలకు వేదిక. యువత పాలిట శాపంగా మారిన డ్రగ్స్

ఉత్తేజిత దినపత్రిక



# కందనాతి గ్రామంలో పొలంపిలుస్తోంది

కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి ఎమ్మిగనూరు సెప్టెంబర్ 17 బుధవారం





కందనాతి గ్రామము లో పొలం పిలుస్తోంది కార్యక్రమం ఈ కార్యక్రమంలో ఎమ్మిగనూరు డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు శ్రీ ఎస్ మహ్మద్ ఖాద్రి గారు పాల్గొన్నారు, రైతులకు సలహాలు సూచన అందజేయడంతో పాటు ఉల్లి పంట వేసిన రైతులు దాదాపుగా 100 నుంచి 110 రోజులకు మాత్రమే కోతకు వస్తుంది. అలా కాకుండా ముందస్తుగా కోత కోయకూడదు ఉల్లిగడ్డ సైజు లో మరియు నాణ్యత ఉండి రైతులు ఆరబెట్టుకొని ఎమ్మిగనూరు మార్కెట్ యార్డుకు రేపు అనగా 18-9-25 నుండి 19-9-25 తీసుకెళ్తే ప్రభుత్వ మద్దతు ధర వస్తుంది మరియు పంట నమోదు విధిగా చేయించుకోవాలి. ఈ కార్యక్రమంలో ఏఈఓ లు రసూల్ మరియు వినోద్
విఏఏ కావ్య,షరీఫ్ పాల్గొన్నారు.మండల వ్యవసాయ అధికారి. ఎమ్మిగనూరు.

# "చలో మెడికల్ కళాశాల" నిరసన కార్యక్రమాలు

**వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత, రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి గారి పిలుపు మేరకు, రాష్ట్ర యువజన, విద్యార్థి విభాగాల ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా "చలో మెడికల్ కళాశాల" నిరసన కార్యక్రమాలు జరుగుతున్నాయి. ఈ నిరసనలో భాగంగా కర్నూలు జిల్లా ఆదోని ప్రభుత్వ మెడికల్ కళాశాలలో సెప్టెంబర్ 19న "చలో ఆదోని మెడికల్ కళాశాల" కార్యక్రమం నిర్వహించబడనున్నది.**

కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి ఎమ్మిగనూరు సెప్టెంబర్ 17 బుధవారం



నియోజకవర్గ ఇన్‌చార్జ్ శ్రీమతి బుట్టా రేణుక , రాష్ట్ర యువజన విభాగ ఉపాధ్యక్షులు శ్రీ బుట్టా ప్రతుల్ గారి ఆదేశాల మేరకు ఎమ్మిగనూరు నియోజకవర్గ యువజన విభాగ అధ్యక్షులు డి. నజీర్ అహమ్మద్, విద్యార్థి విభాగ జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రకాష్ రెడ్డి విలేకరుల సమావేశం నిర్వహించారు. విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ, దశాబ్దాలుగా ఆదోని ప్రజల కలగా ఉన్న మెడికల్ కళాశాలని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం నిజం చేసిందని గుర్తుచేశారు. 475 కోట్ల రూపాయల భారీ వ్యయంతో, 58.44 ఎకరాల విస్తీర్ణంలో, దాదాపుగా 500 పడకల ఆధునిక ఆసుపత్రితో కలిపి నిర్మాణం ప్రారంభమైన ఆదోని మెడికల్ కళాశాల ఈ ప్రాంత చరిత్రలో మైలురాయిగా నిలుస్తుందని వారు పేర్కొన్నారు. ఇప్పటికే 60 శాతం కంటే ఎక్కువ నిర్మాణ పనులు పూర్తయ్యాయని, స్థానిక ప్రజలు ఈ కళాశాల ఆవిష్కరణ కోసం ఎంతో ఆతృతగా ఎదురుచూస్తున్నారని వివరించారు. అయితే, 2024 ఎన్నికల తరువాత అధికారంలోకి వచ్చిన టీడీపీ కూటమి ప్రభుత్వం, ప్రజల కలను ఛిద్రము చేస్తూ పబ్లిక్ ప్రైవేట్ పార్ట్‌నర్‌షిప్ (%ఇఇఇ%) పేరిట ప్రభుత్వ డబ్బుతో నిర్మించబడిన ఈ కళాశాలను ప్రైవేట్ సంస్థల చేతుల్లోకి అప్పగించేందుకు ప్రయత్నిస్తోందని విమర్శించారు. దీనివల్ల పేద మరియు మధ్యతరగతి కుటుంబాలకు లభించాల్సిన 150 ఉచిత %వీదీదీ% సీట్లు కోల్పోతాయని, దాదాపుగా 500 పడకలతో నిర్మించబడుతున్న ప్రభుత్వ ఆసుపత్రి ఉచిత వైద్య సేవల కేంద్రం కాకుండా వ్యాపార ఆసుపత్రిగా మారుతుందని హెచ్చరించారు. ప్రజల పన్నుల డబ్బుతో నిర్మించిన ఆస్తిని ప్రైవేటు చేతుల్లోకి బదిలీ చేయడం ప్రజలపై పెద్దద్రోహమని వైఎస్సార్ కాంగ్రెస్ నాయకులు ఘాటుగా విమర్శించారు. నాయకులు మాట్లాడుతూ, విద్య, వైద్యం ప్రజల మౌలిక హక్కులు అని, వాటిని అమ్మకానికి పెట్టే కుట్రను ప్రజలు ఏ మూల్యాన్నీ సహించరని స్పష్టం చేశారు. ప్రజల భవిష్యత్తు కోసం, పేదల పిల్లల వైద్య విద్యా హక్కు కోసం, సామాన్యుల ఆరోగ్య భరోసా కోసం ఈ ఉద్యమాన్ని చారిత్రాత్మకంగా మార్చాలని పిలుపునిచ్చారు. "ప్రజల హక్కులు అమ్మకానికి కావు %-% ప్రజల కలను ప్రైవేట్ చేతుల్లోకి పోనివ్వం" అని నినదిస్తూ సెప్టెంబర్ 19న జరిగే చలో ఆదోని మెడికల్ కళాశాల నిరసనలో ప్రతి ఒక్కరూ పాలుపంచుకోవాలని యువజన, విద్యార్థి నేతలు విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా, ఎమ్మిగనూరు, మంత్రాలయం, ఆదోని, ఆలూరు, పత్తికొండ తదితర నియోజకవర్గాలను కలిపి ఆదోని మెడికల్ కళాశాల ఈ ప్రాంతానికి వైద్య విద్య, ఆరోగ్య సేవలు, అభివృద్ధి రంగాల్లో కొత్త దశను తెరుస్తుందని, ఉత్తర కర్నూలు ప్రాంత ప్రజల భవిష్యత్తు కోసం ఈ కళాశాల అత్యంత ప్రాధాన్యత కలిగిన ప్రాజెక్టు అని నాయకులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మిగనూరు మండల యువజన విభాగ అధ్యక్షులు బి. బసిరెడ్డి, పట్టణ యువజన విభాగ అధ్యక్షులు బోయ రాజు, నందవరం మండల యువజన విభాగ అధ్యక్షులు సూర్యప్రకాష్ రెడ్డి, గోనెగండ్ల మండల యువజన విభాగ అధ్యక్షులు జహంగీర్, నందవరం మండల విద్యార్థి విభాగ అధ్యక్షులు వెంకటేష్,జిల్లా విద్యార్థి విభాగ నాయకులు సోమేశ్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# మోడీ జన్మదిన వేడుకలు ఆత్మకూరులో

ఉత్తేజిత (శ్రీశైలం ప్రతినిధి)



సెప్టెంబర్ 17వ తేదీన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలు ఆత్మకూరులో బిజెపి మైనార్టీ మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యురాలు మోమిన్ షబానా ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. నంద్యాల జిల్లా ఆత్మకూరు పట్టణంలోని బిజెపి కార్యాలయంలో బిజెపి మైనార్టీ మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యురాలు మోమిన్ షబానా ఆధ్వర్యంలో బిజెపి నాయకులు కేక్ కట్ చేసి నరేంద్ర మోడీకి 75వ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. పలువురు యువకులు స్వచ్ఛందంగా పాల్గొని రక్త దానం చేశారు. ఈ సందర్భంగా మైనార్టీ మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యురాలు మోమిన్ షబానా మాట్లాడుతూ నరేంద్ర మోడీ దేశానికి అందిస్తున్న సేవలను మోమిన్ షబానా బిజెపి మైనార్టీ మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యురాలు

# 90 వేల ఆస్తి నష్టం కరివేనలో

ఉత్తేజిత (శ్రీశైలం ప్రతినిధి )



సెప్టెంబర్ 17వ తేదీన నంద్యాల జిల్లా ఆత్మకూరు మండలం కరివేనా గ్రామంలో రంగనాయకులు ఇరికినేని అనే వ్యక్తికి పూర్వీకులు నుంచి మొత్తం 3 ఎకరాల 50 సెంట్లు వుండింది.. కొంత అమ్మగా.. మిగిలిన కొంత భాగము 93 సెంట్లు గల పొలం ఆయన సాగులో ఉన్నాడు.. ఆయన %ఎఱ% కలెక్టర్ ఆర్డర్ కూడా వుంది.. ఉన్న తర్వాత కూడా ఆపోజిట్ ప్రత్యర్థులు వచ్చేసి హైకోర్టుకు వస్తే.. అక్కడ కూడా సాగులో ఉన్నాడు కాబట్టి హైకోర్టు ఆయనకు స్టేటస్ కో ఆర్డర్ ఇచ్చింది.. ఆపోజిట్ ఉన్న వ్యక్తులు స్థంబాలు కంచ పగలకొట్టడం జరిగింది 90000 అస్థి నష్టం జరిగింది అయినా పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసాము, న్యాయం చేయాలని నేను అభ్యర్థిస్తున్నాను.

# ముఖ్యమంత్రి సహాయనిధి నిరుపేదలకు ఒక వరం : ఎమ్మెల్యే గిత్త జయసూర్య

ఉత్తేజిత ప్రతినిధి నందికొట్కూరు సెప్టెంబర్ 17 :



నందికొట్కూరు నియోజకవర్గం జూపాడుబంగ్లా మండలం వివిధ గ్రామాల జబ్బుల బారిన పడి ప్రయివేట్ ఆసుపత్రులలో చికిత్స పొందిన నిరుపేద బాధితులకు ముఖ్యమంత్రి సహాయనిది అండగా ఉంటుందని, ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా, ఆనందంగా ఉండాల్లన్నదే నా ఆశయమని ఎమ్మెల్యే గిత్త జయ సూర్య అన్నారు. ముఖ్యమంత్రి సహాయనిది చెక్కులను 7మందికి,తరిగోపుల గ్రామం, పసుల రత్నమ్మ కి 41,047/- రూపాయల చెక్కును మరియుతర్తుర్ గ్రామం నరహరి అరుణకుమారి కి 42,595/- రూపాయల చెక్కును మరియు,మాండ్లెం గ్రామం తెలుగు నాగేంద్ర కి 20,000/- రూపాయల చెక్కును మరియు
పోతులపాడు గ్రామం పెరకల సుంకమ్మ 37,142/- రూపాయల చెక్కును మరియు తాటిపాడు గ్రామం రుమన్ సిద్ధిక్ కి 53,016/- రూపాయలుమరియు (6) హుస్సేనయ్య గౌడ్ కి 19,883/- రూపాయల చెక్కును మరియు,జూపాడు బంగ్లా గ్రామం, ఇప్పి రమణ కి 1,75,087/- రూపాయల చెక్కులను నందికొట్కూరు నియోజవర్గ ఎమ్మెల్యే గిత్త జయసూర్య,స్థానిక నాయకులతో కలసి ఇంటి దగ్గరికి వెళ్లి లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరైన చెక్కులను ఎమ్మెల్యే గిత్త జయసూర్య చేతుల మీదుగా బాధితులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు కార్యకర్తలు ప్రభుత్వ అధికారులు పాల్గొనడం జరిగింది.

# 8గంటలలో 20ఎకరాలు పొగాకు పాపనం.

**రికార్డు సృష్టించిన తిమ్మారెడ్డి ఎద్దులు.**

ఉత్తేజిత ప్రతినిధి. నందికొట్కూరు : సెప్టెంబర్ 17.



నందికొట్కూరు పట్టణంలోని బుక్కాపురం తిమ్మారెడ్డి వృషబాలు రికార్డు సృష్టించాయి. 8 గంటలలో 20 ఎకరాలు పొగాకు పొలంలో 2 గుంటిక లతో బుధవారం పాపనం పాయడం జరిగింది.
నందికొట్కూరుకు చెందిన రైతు చింతలపల్లి సత్యనారాయణ సమ్మర్ స్టోరేజ్ నీటి ట్యాంక్ సమీపంలో వడ్డెమాన్ రాస్తాలో 20 ఎకరాలు కౌలుకు తీసుకోని పొగాకు పంట సాగుచేశాడు. ఏడు విత్తనాలు కలిగిన ఎద్దులతో తిమ్మారెడ్డి కుమారులు భాను ప్రకాష్ రెడ్డి, శివారెడ్డి లు కమల్ సాహెబ్ తో కలిసి పాపనం పాశారు. ఉదయం ఆరు గంటలకు మొదలు పెట్టి మధ్యాహ్నం 2గంటలకు పూర్తి చేశారు. రికార్డు సృష్టించిన వృషభాలను తిలకించేందుకు రైతులు పొలం వద్దకు తరలివచ్చారు. పలువురు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమం లో అయ్యపు రెడ్డి, నాగిరెడ్డి, వెంకటేశ్వర రెడ్డి, పెద్ద శివారెడ్డి, సుధాకర్ రెడ్డి, శంకర్ రెడ్డి, పెద్ద రాజు, వెంకట రామిరెడ్డి, చంటి, రఫీ, వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

# దొంగతనాల నివారణకు ప్రజలు పోలీసులకు సహకరించాలి- సీఐ

బేతంచర్ల :ఉత్తేజిత ప్రతినిధి



:దొంగతనాల నివారణకు ప్రజలు పోలీసులకు సహకరించాలని సీఐ వెంకటేశ్వరరావు,సూచించారు. దొంగతనాలు నివారణలోభాగంగా అవసరమైన మేరకే ఇంట్లోవస్తువులు పెట్టుకోవాలీ లేదా విలువైన వస్తువులు నగదును బ్యాంకు
లాకర్లలోభద్రపరచుకోవాలి బీరువాకు తాళం వేసి తాళం చెవి బీరువా పైన కానీ గుళ్ళో గాని గోడలకి గాని పెట్టరాదు. బయటకు వెళ్లేటప్పుడు ఇంట్లోబయట లైట్ వేసి ఉంచాలని అలాగే ఏదైనా ఊర్లకు వెళ్ళేటప్పుడు నమ్మకమైన ఇంటి పక్కల వారికి లేదా పోలీసు వారికి తెలియజేస్తే నైట్ బీట్ వారితో గస్తి నిర్వహించేలా చర్యలు తీసుకుంటామన్నారు. అలాగే ఆడవాళ్లు ఇంటి ముందు ముగ్గులు వేసేటప్పుడు గాని వాకింగ్ కి వెళ్లేటప్పుడు గాని వారి బంగారు ఆభరణాలను కనపడకుండా చీర కొంగుతో కప్పుకోవాలి మీ కాలనీలోగ్రామాలలో వాసులు కమిటీలుగా ఏర్పడి సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి అలాగే ప్రయాణాలు చేసేటప్పుడు అపరిచిత వ్యక్తులు తిను బండరాలు ఇస్తే తీసుకోవద్దు అలాగే మీ విలువైన వస్తువులను మీ దగ్గర జాగ్రత్తగా ఉంచుకోవాలి మీరు ఎక్కడికైనా బయటికి వెళ్లేటప్పుడు ఫోటోలు సోషల్ మీడియాలో పోస్టు చేయవద్దు అలాగే ఎవరి ఇంటి ముందు వారు నాలుగు మూలల సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి కాలనీలో కానీ గ్రామాలలో కానీ అనుమానాస్పద స్థితిలో వ్యక్తులు తిరిగే సమాచారాన్ని పోలీసులకు తెలియజేయాలన్నారు.

# ఏపీ ఎడ్యుకేషల్ అండ్ వెల్ఫేర్ ఇన్ఫ్రాష్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్

**జి.నాగమునికి ఘనంగా సన్మానం , ప్రముఖుల అభినందనలు**

ఉత్తేజిత ప్రతినిధి నందికొట్కూర్ సెప్టెంబర్ 17:



కర్నూలు జిల్లా తెలుగుదేశం పార్టీ లీగల్ సెల్ ఆధ్వర్యంలో ఏపీ ఎడ్యుకేషనల్ అండ్ వెల్ఫేర్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్- జి.నాగముని కి జిల్లా తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి ఆకేపోగు. ప్రభాకర్, లీగల్ సెల్ జిల్లా అధ్యక్షులు- కేఈ.జగదీష్ కుమార్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు దాశెట్టి శ్రీనివాసులు, జనరల్ సెక్రటరీ ఎల్వీ.ప్రసాద్, చంద్రశేఖర్ బట్, భాస్కర్ రెడ్డి, గోవింద్, మరి కొంతమంది నాయకులు పార్టీ లీడర్లు అదే విధంగా మిడుతూరు మండలంలోని, చౌట్కూరు గ్రామ టిడిపి నాయకులు గోకారి, పాస్టర్, మరియు పోలకల్ గోకారి, బెన్నియ మీన్, సుందరం, వి రాజేష్, కే.మనోజ్ కుమార్, ఎండి. ఇర్ఫాన్, కే.ప్రసాద్, ఎమ్మిగనూరు మాల మహానాడు అధ్యక్షుడు లక్ష్మన్న, కర్నూలు రాజేష్, కమలాపురం మనోజ్ కుమార్ లు శుభాకాంక్షలు, అభినందనలు తెలియజేసి శాలువాలు కప్పి, పూలమాలలు మెడలో వేసి ఘనంగా సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కర్నూలు జిల్లా లీగల్ సెల్ నాయకులు,తెలుగుదేశం పార్టీ నాయకులు, ప్రజాసంఘాల నాయకులు, అభిమానులు, పోలకల్ గ్రామ ప్రజలు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

# ఉపాధి హామీలు అక్రమాలను అరికట్టేందుకు...!

సి. బెళగల్ ఉత్తేజిత న్యూస్ సెప్టెంబర్ 17




ఉపాధి హామీ పథకంలో అక్రమాలను అరికట్టేందుకు ఉపాధి హామీ వేతనదారుల ఈ కేవైసీ నమోదు కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఏపీఓ రామన్న తెలిపారు. సి. బెలగల్ మండల వ్యాప్తంగా ప్రస్తుతం 12158 యాక్టివ్ జాబ్ కార్డులు ఉండగా, 22713 మంది వేతనదారులు పనిచేస్తున్నారని, వీరందరికీ జిల్లా అధికారుల ఆదేశాల మేరకు ఈ కేవైసీ నమోదు
కార్యక్రమం చేయడం వలన నిజమైన వేతన దారులు మాత్రమే నమోదు అవుతారని తెలిపారు. దీనివలన ఒకరి బదులు ఒకరు పనికి రావడానికి వీలు ఉండదని, పని దగ్గర వేతన దారులకు లింక్ అయిన ఫోటో ఉంటుందని, తద్వారా ఫోటో లింక్ అయినా వేతన దారుడు మాత్రమే పనికి రావాలని, వేరే వాళ్ళు పేర్లకు ఫోటో హాజరు తీసుకోదని తెలిపారు. కావున మండలంలోని ఉపాధి హామీ వేతనదారులందరూ కూడా ఈ కేవైసీ చేయించుకోవాలని, ఈకేవైసీ నమోదు చేయించుకున్న వాళ్ళు మాత్రమే పనికి రావడానికి అవకాశం ఉంటుందని, వీరికి మాత్రమే హాజరు పేమెంట్ వస్తుందని తెలిపారు. కావున మీ గ్రామంలోని ఫీల్డ్ అసిస్టెంట్ దగ్గర, మీ జాబ్ కార్డు, మీ ఆధార్ కార్డు చూపించి ప్రతి ఒక్కరు ఈ కేవైసీ నమోదు చేయించుకోవాలని ఏపీఓ తెలిపారు.

# గవర్నర్ వ్యవస్థ రద్దు చేయడం మేలు !

ఇటీవల సుప్రీంకోర్టు పలు సందర్భాల్లో గవర్నర్ల తీరుపై అసహనం వ్యక్తం చేసింది. వారు రాజ్యాంగేతర శక్తులుగా వ్యవహరిస్తున్నారని పలు రాష్ట్రాల సిఎంలు కూడా అభ్యంతరాలు తెలిపారు. అలాంటి ఉదాహరణలు మన కళ్లముందు అనేకం ఉన్నాయి. ఇవన్నీకూడా కాంగ్రెస్ హయాంలోనే ఎక్కువగా జరిగాయి. కేరళలో నంబూద్రిపాద్ ప్రభుత్వం రద్దుతో మొదలైన రగడ వివిధ రూపాల్లో సాగుతోంది. మొన్నటికి మొన్న తమిళనాడు గవర్నర్ రవి వ్యవహారంతో పరాకాష్టకు చేరి సుప్రీం మందలించే వరకు వెళ్లింది. ఈ క్రమంలో దేశానికి భారంగా మారిన ఈ వ్యవస్థనురద్దు చేసుకోవడం మంచిదే. మారుతున్న కాలం, అవసరాలకు అనుగుణంగా రాజ్యాంగ సవరణలు చేసుకుంటున్న మనం ఇప్పుడు గవర్నర్ వ్యవస్థను రద్దు చేసుకోవడం ఉత్తమం. దీంతో ఖజానాలపై భారం కూడా తగ్గుతుంది. అనేక రాష్ట్రాల్లో గవర్నర్లు కేంద్రంలోని అధికార పార్టీకి అనుకూలంగా రాజకీయాలు చేస్తున్న తీరు వ్యవస్థను నిర్వీర్య పరిచేలా ఉన్నాయి. బెంగాల్లో తీవ్ర వివాదానికి గురైన ధన్‌కడ్ ఉపరాష్ట్రపతి అయ్యారు. ఇప్పుడాయన రాజీనామా కూడా చేశారు. గతంలో తెలంగాణ గవర్నర్ తమిళ సై కూడా రాజకీయాలతో కాలక్షేపం చేస్తున్నారు. కేరళ గవర్నర్‌గా అరీఫ్ మహ్మద్ పరిస్థితి కూడా ఇంచుమించుగా ఇలాగే ఉండేది. కేరళలో నంబూద్రిపాద్ సిఎంగా ఉన్న సమయం నుంచి అనేక రాష్ట్రాల్లో గవర్నర్ల వ్యవస్థను కాంగ్రెస్ భ్రష్టుపట్టించింది. యూపిలో గతంలో జగదాంబికాపాల్‌ను సీట్లో కూర్చుండబెట్టింది కాంగ్రెస్ ప్రభుత్వమే. ఉమ్మడి ఎపిలో గవర్నర్ రామ్‌లాల్ ఆనాటి సిఎం ఎన్టీఆర్ ప్రభుత్వాన్ని గద్దె దించి ఛీత్కారానికి గురయ్యారు. ఉమ్మడి ఎపిలో నాదెండ్ల భాస్కర్ రావును సిఎం చేయడం కోసం గవర్నర్ రామ్‌లాల్ ఎలా వ్యవహరించారో చెప్పాలి. అన్యాయంగా ఎన్టీఆర్‌ను పదవీచ్యుతుడిని చేస్తే వందిమాగధుల్లా కమ్యూనిస్టులు వ్యవహరించారు. బాబును భుజాని కెత్తుకున్నారు. ఆనాటి గవర్నర్ కృష్ణకాంత్ తీరును ఎందుకు తప్పుపట్టలేక పోయారో చెప్పలేదు. కనీసం పశ్చాత్తాపం కూడా ప్రకటించలేదు. ఎందుకు ఎన్టీఆర్‌ను ఆనాడు పదవీచ్యుతిడిని చేశారో చెప్పాలి. అలాగే ఎన్టీఆర్‌ను బర్తరఫ్ చేసి చంద్రబాబును ఎందుకు సిఎం చేశారో, అందుకు కమ్యూనిస్టులు ఎందుకు వత్తాసు పలికారో చెప్పాలి.

# పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవడం అందరి బాధ్యత

ఉత్తేజిత ప్రతినిధి నందికొట్కూరు సెప్టెంబర్ 17 :




రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన కార్యక్రమం స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివాస్ వల్ల పట్టణ ప్రజల ఆరోగ్యం క్షేమంగా ఉంటుందని నందికొట్కూరు మున్సిపల్ కమిషనర్ ఎస్ బేబీ అన్నారు. బుధవారం నందికొట్కూరు మున్సిపాలిటీలో స్వచ్ఛ ఆంధ్ర, స్వచ్ఛ దివస్‌లో కార్యక్రమం మున్సిపల్ కార్యాలయం నుండి పట్టణంలోని ప్రధాన రహదారుల వెంట అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ ఎస్ బేబీ మాట్లాడుతూ
మన మున్సిపాలిటీ - స్వచ్ఛ మున్సిపాలిటీ' పేరుతో ప్రతి నెలా మూడో శనివారం నందికొట్కూరు లో చెత్తను తొలగించి పరిశుభ్రతను మెరుగుపరచాలని సూచించారు. ప్లాస్టిక్ వ్యర్థాలు అనేక రోగాలు సంభవించే అవకాశం ఉంది అని అన్నారు. ప్లాస్టిక్ క్యారీ బ్యాగులు, ఖాళీ వాటర్ బాటిల్స్ డ్రెయిన్లలో వేయడం వల్ల మురుగునీటి పారుదల నిలిచిపోయి దుర్గంధంతోపాటు దోమలు ఉత్పత్తి పెరిగి ప్రజలు రోగాలపాలవుతారని ఆందోళన వ్యక్తంచేశారు. అధికారులు ఆయా వార్డుల్లో తొలగించిన చెత్తను డంపింగ్ యార్డ్‌లకు తరలించేలా చర్యలు తీసుకోవాలన్నారు. అందుకు అవసరమైన వాహనాలను సహకారంతో సమకూర్చుకోవాలని సూచించారు. స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయ ప్రాంగణాల్లో నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, పారిశుద్ధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

ఉత్తేజిత దినపత్రిక

## భరతమాత ముద్దుబిడ్డ 125 కోట్ల దేశ ప్రజల ఆశాజ్యోతి దేశ రాజకీయాల్లో ఓటమెరుగని ధీరుడు బాబాసాహెబ్ అంబేద్కర్ గారి ఆలోచన విధానంతో

**, కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి**



ఎమ్మిగనూరు సెప్టెంబర్ 17 బుధవారం స్వతంత్ర సమరయోధుల ఆశయ సాధనలు గొప్ప దేశ భక్తుడు నేటి రాజకీయాలలో రావాలనుకునే యువతకు స్ఫూర్తి ప్రదాత భారత ప్రధాన మంత్రివర్యులు శ్రీ నరేంద్ర మోడీ గారి75వ. జన్మదిన సందర్భంగా ఎమ్మిగనూరు నియోజకవర్గంలో బిజెపి పార్టీ ఏర్పాటు చేసిన మహా రక్తదాన శిబిరం కార్యక్రమంలో కూటమి ప్రభుత్వం భాగంగా మెగా రక్తదాన కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు జట్టప్ప, దయా సాగర్, సీనియర్ నాయకులు బిఎల్ నారాయణ తెలుగుదేశం పార్టీ నాయకులు పందికోన ఈరన్న, సీనియర్ నాయకుల గిడ్డయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల గుండెల్లోఉదయించే సూరీడుసురవరం సుధాకరరెడ్డి

**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి**



నమ్మిన సిద్ధాంతం కోసం
అలుపెరగని పోరాటం
ప్రజా సమస్యల పరిష్కారమే
ఊపిరిగా ఉద్యమాలు
నిబద్ధతగల నేత ఆశయాలకు
పునరంకితమవుదాం
సంస్కరణ సభలో వక్తలు పిలుపు

ఎమ్మిగనూరు సెప్టెంబర్ 17 బుధవారం పట్టణంలో సిపిఐ నియోజకవర్గ సమితి ఆధ్వర్యంలో సిపిఐ మాజీ జాతీయ కార్యదర్శి, మాజీ పార్లమెంట్ సభ్యులు కామ్రేడ్ సురావరం సుధాకర్ రెడ్డి గారి సంస్కరణ సభను కేర్ బజార్ లోని మంజునాథ మినీ ఫంక్షన్ హాల్ నందు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సంస్మరణ సభకు సిపిఐ పట్టణ కార్యదర్శి జి.రంగన్న అధ్యక్షత వహించారు.

సురవరం సుధాకర్ రెడ్డి నమ్మిన సిద్ధాంతం కోసం చివరి ఊపిరి వరకు ఎర్రజెండ చేతబట్టి ప్రజల పక్షాన నిలబడి పోరాటాలు కొనసాగించి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలవడం జరిగిందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పి రామచంద్రయ

## శ్రీవారి బ్రహ్మోత్సవాలకు రండి

**రాష్ట్ర ముఖ్యమంత్రికి టిటిడి ఛైర్మన్, ఈవో ఆహ్వానం**

**తిరుమల, ఉత్తేజిత ప్రతినిధి, సెప్టెంబర్ 17**



ఈ నెల 24వ తేదీ నుండి ప్రారంభం కానున్న తిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామివారి బ్రహ్మోత్సవాలకు హాజరు కావాలని టిటిడి చైర్మన్ శ్రీ బీఆర్ నాయుడు, ఈవో శ్రీ అనిల్‌కుమార్ సింఘాల్, బోర్డు సభ్యురాలు శ్రీమతి జానకి దేవి, అదనపు ఈవో శ్రీ సిహెచ్ వెంకయ్య చౌదరి ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడును ఆహ్వానించారు. బుధవారం ఉదయం వెలగపూడిలోని క్యాంప్ కార్యాలయంలో వారు ముఖ్యమంత్రిని కలసి బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రికను అందజేశారు ఈ సందర్భంగా టిటిడి ఛైర్మన్, ఈవో, అదనపు ఈవో ముఖ్యమంత్రికి తీర్థ ప్రసాదాలను అందించారు. తరువాత వేద పండితులు వేద ఆశీర్వచనం చేశారు. అనంతరం బ్రహ్మోత్సవాల సందర్భంగా చేపట్టిన ఏర్పాట్లను చైర్మన్, ఈవో గౌరవ ముఖ్యమంత్రికి వివరించారు.

## బడుగు బలహీన వర్గాల ఆశా జ్యోతి, కర్నూల్ జిల్లా జాయింట్ కలెక్టర్ నవ్య మేడం తో,

**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి**



సెప్టెంబర్ 17 బుధవారం ఆంధ్రప్రదేశ్ మాదిగ కార్పొరేషన్ చైర్మన్, జాతీయ ఎస్సీ ఎస్టీ ఐక్య సమితి అధ్యక్షులు, రెడ్డి పోగు రాజ్ కుమార్, స్టేట్ గెస్ట్ హౌస్ నందు, జిల్లాలో రాష్ట్రంలో, దళితులకు ప్రభుత్వ మిగులు భూములు పంపిణీ జరిగేలా, రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లాలని, ఎమ్మార్వోలకి కూడా, అసన్ ల్యాండ్స్, కమిటీ ద్వారా ప్రభుత్వానికి నివేదికలు పంపేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు

## పత్తి వేరుశెనగ ఉల్లి పంటలను ప్రభుత్వం కొనుగోలు చేయాలి. AIKS

**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి ఎమ్మిగనూరు సెప్టెంబర్ 17 బుధవారం**



ఏఐకేఎస్ ఆధ్వర్యంలో పత్తి వేరుశనగ ఉల్లి ప్రభుత్వమే కొనుగోలు చేయాలని ఎమ్మిగనూరు వ్యవసాయ మార్కెట్ కార్యదర్శి గారికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది.

ఏఐకేఎస్ జిల్లా అధ్యక్షులు వెంకటేశ్వర్లు జిల్లా నాయకులు హనుమంతు వారి సందర్భంగా మాట్లాడుతూ ఎమ్మిగనూరు ఆదోని మంత్రులయం పత్తికొండ కోడుమూరు ప్రాంతాలలో పత్తి వేరుశనగ ఉల్లి పంటలు ఎక్కువగా సాగు చేశారు పండిన పంటను గిట్టుబాటు ధర ప్రభుత్వం కల్పించే ప్రభుత్వమే కొనుగోలు చేయాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు లేకపోతే రైతులు నష్టపోయి ఆత్మహత్యలు చేసుకుంటారు. కాబట్టే రైతులు ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది అన్నారు. రైతుల సమస్యలు పరిష్కరించకపోతే రైతులతో కలిసి పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. ఏఐకేఎస్ పట్టణ అధ్యక్షులు అబ్దుల్లా, రాఘవ రెడ్డి, బడిషావలి, పాల్గొన్నారు.

## మహిళల ఆరోగ్య పరిరక్షణ కోసం స్వస్థ్ నారీ కార్యక్రమం

**సి.బెళగల్ ఉత్తేజిత న్యూస్ సెప్టెంబర్ 17**



మహిళలకు మెరుగైన వైద్యసేవలు, ఆరోగ్య పరిరక్షణే లక్ష్యంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కొత్తగా స్వస్థ్ నారీ-సశక్త్ పరివార్ అభియాన్ (ఆరోగ్యవంతమైన మహిళ-శక్తిమంతమైన కుటుంబం) కార్యక్రమం ఈనెల 17 నుంచి వచ్చే నెల 2 వరకూ సమగ్ర ఆరోగ్య ప్రచార, సేవా కార్యక్రమాలను నిర్వహిస్తోందని పోలకల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ హనీష్ అన్నారు. బుధవారం సి.బెళగల్ మండల పోలకల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య సిబ్బంది, ఆరోగ్య కార్యకర్తలు , అంగన్వాడి కార్యకర్తలు, గర్భిణీ స్త్రీలకు స్వస్థ్ నారీ స్వశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు.

**మహిళలకు మెరుగైన వైద్యసేవలు:**

మహిళలకు ఆరోగ్యంపై అవగాహన పెంచడం, పోషకాహార ఆవశ్యకత గురించి తెలిపారు. కుటుంబాలను స్వశక్తిగా బలపేతం చేయడం కోసం, తల్లీబిడ్డల ఆరోగ్యం ప్రధాన లక్ష్యంగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నారని, వైద్య నిపుణులు, పారామెడికల్ సిబ్బంది అందుబాటులో ఉంటారని అన్నారు. మహిళల్లో ముఖ్యంగా గుండెజబ్బులు, మధుమేహం, నోటి క్యాన్సర్, గర్భాశయ క్యాన్సర్‌లను గుర్తించి తగిన పరీక్షలను నిర్వహిస్తారని,మహిళలు, కిశోరబాలికల్లో రక్తహీనతను గుర్తించాలని తెలిపారు. క్షయవ్యాధి స్క్రీనింగ్, మానసిక వైద్యసేవలు, వయోవృద్ధులకు ఆరోగ్య పరీక్షలను సైతం నిర్వహిస్తారని ఆయన తెలిపారు.గర్భిణులకు మదర్ అండ్ ఛైల్డ్ ప్రొటెక్షన్ (ఎంసీపీ) కార్డులను అందజేశారు. పోషకాహారంపై తగిన అవగాహన, కౌన్సెలింగ్ చేస్తారు. పిల్లల్లో సికిల్‌సెల్ ఎనీమియా ఉన్నట్లయితే దాన్ని గుర్తిస్తారని,చిన్నారులు, గర్భిణులకు వ్యాధి నిరోధక టీకాలు వేస్తారు. యుక్తవయసు బాలికలకు శుభ్రత గురించి తెలిపారు. అనంతరం గర్భిణీ స్త్రీలకు అయుష్మాన్ భారత్ ఆరోగ్య కార్డులను అందజేశారు. ఆయుష్మాన్ భారత్ ప్రధానమంత్రి జన ఆరోగ్య యోజన కార్డులు, 70ఏళ్లు దాటిన వారికి వయో వందన కార్డుల జారీకి వివరాలను ఇందులో నమోదు చేసుకుంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ హనీష్, హెూమియోపతి వైద్యులు హుస్సేన్ బి, సిహెచ్ఓ అన్నపూర్ణ, వైద్య సిబ్బంది రాజ్మియ్యా, సత్యనారాయణ, అంగన్వాడి కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు, గర్భిణీ స్త్రీలు తదితరులు పాల్గొన్నారు.

## అప్పలాయగుంట శ్రీ ప్రసన్న వేంకటేశ్వరస్వామి ఆలయంలో శాస్త్రోక్తంగా పవిత్ర ప్రతిష్ట

**తిరుపతి, ఉత్తేజిత ప్రతినిధి,**



సెప్టెంబర్ 17. అప్పలాయగుంట శ్రీ ప్రసన్న వేంకటేశ్వరస్వామి వారి ఆలయంలో పవిత్రోత్సవాలలో భాగంగా బుధవారం శాస్త్రోక్తంగా పవిత్ర ప్రతిష్టను నిర్వహించారు. ఉదయం యాగశాలలో అకల్మష ప్రాయశ్చిత్తం, పంచగవ్య ప్రాసన చేపట్టారు. అనంతరం యాగశాలలో వైదిక కార్యక్రమాల అనంతరం స్నపన తిరుమంజనం చేపట్టారు.సాయంత్రం శ్రీవారిని తిరుచ్చి పైకి వేంచేపు చేసి సమర్పణ చేపట్టారు. అనంతరం తిరువీధి ఉత్సవం నిర్వహించారు. రాత్రి యాగశాలలో పలు వైదిక కార్యక్రమాల అనంతరం పవిత్ర ప్రతిష్ట నిర్వహించారు. 18వ తేదీ గురువారం స్వామి వారికి పవిత్ర సమర్పణ చేపడుతారు. సాయంత్రం తిరువీధి ఉత్సవం చేపడుతారు. అనంతరం యాగశాలలో వైదిక కార్యక్రమాలు జరుగనున్నాయి. 19వ తేదీ గురువారం ఉదయం ఏకాంతంగా శ్రీవారికి, శ్రీ పద్మావతీ అమ్మవారికి, శ్రీ ఆండాళ్ అమ్మవారికి అభిషేకం చేస్తారు. అనంతరం యాగశాలలో వైదిక కార్యక్రమాల తర్వాత స్నపన తిరుమంజనం నిర్వహిస్తారు. సాయంత్రం శ్రీవారి తిరువీధి ఉత్సవం, రాత్రికి పలు వైదిక కార్యక్రమాల అనంతరం పూర్ణాహుతి, కుంభబింభం వేంచేపు, కళవాహన విశేష నివేదన, అర్చక బహుమానంతో పవిత్రోత్సవాలు ముగియనున్నాయి. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఈవో శ్రీ హరీంద్రనాథ్, సూపరింటెండెంట్ లు, ఆలయ ఇన్స్పెక్టర్లు , అర్చకుల, భక్తులు పాల్గొన్నారు.

# సీఐ. ప్రసాదరావు మద్యం పట్టివేత శ్రీశైలం

**ఉత్తేజిత శ్రీశైలం ప్రతినిధి సెప్టెంబర్**




17వ తేదీన.నంద్యాల జిల్లా ఎస్పీ శ్రీ సునీల్ షెరోన్ ఐపీఎస్ ఆదేశాలు మేరకు ఆత్మకూర్ డి.ఎస్.పి రామాంజినాయక్ గారి సూచనలు మేరకు శ్రీశైలం సిఐ జి. ప్రసాదరావు సిబ్బంది రాజేంద్రకుమార్, రఘునాదుడు, నాగవేణి, బాలకృష్ణ, నాను నాయక్, రంగన్న సహేతంగా ఖచ్చితమైన సమాచారం మేరకు ఈ దినము అనగా 16.09.2025 కె ఎస్ ఆర్ టి సి బస్సు ఎక్కి శ్రీశైలం ఆర్టీసీ బస్టాండ్ లోలో దిగి బుజ్జి బాయి, ఇంటికి వెళుతూ ఉండగా రెండు సంచుల లో తెలంగాణా రాష్ట్రానికి చెందిన 200 డీకే డబుల్ సూపర్ విస్కీ బాటిల్స్(180% ఎత్రీ%) ఉండినవి. మొత్తం బాటిల్ ల ధర 22,000/ రూపాయలు. అంతట సదరు ఇద్దరు మహిళలు చట్ట విరుద్ధంగా తెలంగాణా రాష్ట్రం కు చెందిన మద్యం మద్యం కలిగి ఉండడం, అమ్మడం నిషిద్ధమని మరియు నేరమని తెలిపి సదరు ఇద్దరు మహిళలను అరెస్టు చేసి రేమండ్ నిమిత్తం ఆత్మకూర్ కోర్ట్ నందు ప్రవేశ పెట్టడమైనది. వీరిద్దరి పైన ఇదివరకు కూడా కేసు నమోదు నమోదు అయి జైలుకు వెళ్ళినారు

**ముద్దాయిలు:**

1.రాత్లావత్ బుజ్జి బాయి, వయస్సు 39 సం.లు, భర్త: రామ్జీ నాయక్, నివాసం: ఇంటి నెంబర్.4-8-334, ST కాలనీ శ్రీశైలం గ్రామం మరియు మండలం, నంద్యాల జిల్లా

2.కేతావత్ శాంతి, వయస్సు 38 సం.లు, భర్త: కేతవత్ సుక్య, నివాసం. ఇంటి నెంబర్ 3-40/1, కొర్ర తాండ, ఐనోల్ మండలం, మహబూబ్ నగర్ జిల్లా నివాసిని.

## స్వస్త్ నారి సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలి

**తిరుపతి, ఉత్తేజిత ప్రతినిధి,సెప్టెంబర్ 17 :**



"ఆరోగ్యవంతులైన మహిళలతోనే బలమైన కుటుంబం" అనే నినాదంతో స్వస్త్ నారి సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమాన్ని కేంద్ర ప్రభుత్వం ఈ నెల 17 నుండి అక్టోబర్ 02 పదిహేను రోజుల పాటు నిర్వహిస్తున్నదని జిల్లా జాయింట్ కలెక్టర్ తెలిపారు. తిరుపతి అర్బన్ నరసింహ తీర్థం, అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ నందు స్వస్త్ నారి సశక్త్ పరివార్ అభియాన్(మహిళల ఆరోగ్యం కోసం ప్రత్యేక వైద్య శిబిరాలు) కార్యక్రమం తిరుపతి శాసనసభ్యులు ఆరణి శ్రీనివాసులు, గ్రీనింగ్ అండ్ బ్యూటిఫికేషన్ చైర్మన్ సుగుణమ్మ, టి టి డి బోర్డు మెంబర్ భాను ప్రకాష్ రెడ్డి, శాప్ చైర్మన్ రవి నాయుడు, యాదవ కార్పోరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్, లతో కలిసి జిల్లా జాయింట్ శుభం బన్సల్ పాల్గొన్నారు.జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ... ఆరోగ్యవంతులైన మహిళలతోనే బలమైన కుటుంబం" అనే నినాదంతో స్వస్త్ నారి సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమాన్ని కేంద్ర ప్రభుత్వం ఈ నెల 17 నుండి అక్టోబర్ 02 పదిహేను రోజుల పాటు నిర్వహిస్తున్నదని జిల్లా జాయింట్ కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లాలో 536 క్యాంపులు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. వీటి ద్వారా మహిళల లో గుండె జబ్బులు, మధు మేహం, నోటి కాన్సర్ మరియు గర్భాశయ కాన్సర్ లను పరీక్షల ద్వారా తగిన వైద్య చికిత్స లను మరియు రెఫరల్ సేవలను అందించడం జరుగుతుందని తెలిపారు. మహిళలు మరియు కిషోర బాలికలలో రక్త హీనతను గుర్తించి తగిన చికిత్సలను అందించడం, గర్భవతులను పరిక్షించి వారికి సరైన పోషకాహారం ఆవశ్యకతను తీసుకోవల్సిన జాగ్రత్తల ను గురించి కౌన్సిలింగ్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. పిల్లలకు మరియు గర్భిణి స్త్రీలకు వ్యాధి నిరోధక టీకాలు వేయడం జరుగుతుందని తెలిపారు. యుక్త వయస్సు బాలికలు మరియు మహిళల కు బహిస్టు పరిశుభ్రత గురించి అవగాహన కల్పించడం, రక్తదాన శిబిరాలు నిర్వహించడం, ఆయుష్మాన్ ఆరోగ్య కార్డులు అందించడం జరుగుతుందని ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. శాసనసభ్యులు మాట్లాడుతూ..ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గారి పుట్టిన రోజున స్వస్థ్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ అవగాహన సదస్సులు ప్రారంభించుకోవడం సంతోషంగా ఉందని తెలిపారు. ఆరోగ్యవంతులైన మహిళలతోనే బలమైన కుటుంబం అనే నినాదంతో ఈ కార్యక్రమాన్ని కేంద్రప్రభుత్వం పదిహేను రోజుల పాటు నిర్వహిస్తున్నదని తెలిపారు. నగరంలోని 12 అర్బన్ హెల్త్ సెంటర్లలో మహిళలు, బాలికలకు బిపి, షుగర్, క్యాన్సర్ పరీక్షలు నిర్వహించడమే కాకుండా పోషణ అభియాన్, తల్లీబిడ్డల సేవలు, వృద్ధులకు పరీక్షలు, కిశోర బాలికల ఆరోగ్య పరీక్షలతో పాటు క్షయ వ్యాధి స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహిస్తారని అన్నారు. ఈ అవకాశాన్ని మహిళలు, బాలికలు వినియోగించుకోవాలని తెలిపారు. కుటుంబ సౌభాగ్యం, సమాజ అభివృద్ధి మహిళల ఆరోగ్యం మీద ఆధారపడి ఉందని , ప్రస్తుత కాలంలో మహిళలు ఇంటిని చూసుకోవడమే కాకుండా, విద్య, ఉద్యోగం, వ్యాపారం వంటి అన్ని రంగాలలో ముందంజలో ఉన్నందున వారి ఆరోగ్యాన్ని కాపాడటం చాలా ముఖ్యమని తెలిపారు. ముందస్తు నిర్ధారణతో క్యాన్సర్ వంటి రోగాలను అధిగమించవచ్చని తెలిపారు. ప్రభుత్వ నిర్వహిస్తున్న స్క్రీనింగ్ టెస్టలను, వైద్యాన్ని ప్రజలు వినియోగించుకోవాలని ఈ సందర్భంగా కోరారు.గ్రీనింగ్ అండ్ బ్యుటిఫికేషన్ చైర్మన్ సుగుణమ్మ, టిటిడి బోర్డ్ మెంబెర్ భాను ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ.. దేశ వ్యాప్తంగా ఆరోగ్య కర మైన కంటుం బాలు సాధికారత కలిగిన సంఘాలను నిర్మించడం ఈ కార్యక్రమాల లక్ష్యం అని ఇండియా ఫస్ట్ మన ప్రేరణ గా వికసిత్ భారత్ కోసం మన సమిష్టి ప్రయత్నాలను బలోపేతం చేయాలనీ తెలిపారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి మాట్లాడుతూ.. జిల్లాలోని అన్ని గ్రామీణ మరియు పట్టణ ఆరోగ్య కేంద్రాలు, ఆరోగ్య ఉప కేంద్రాలు, ఏరియా హాస్పిటల్స్, సామాజిక ఆరోగ్య కేంద్రాలలో సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వ తేదీ వరకు రెండు వారాల పాటు స్వస్త్ నారి సశక్త్ అభియాన్ ( ఆరోగ్య వంత మైన మహిళ- శక్తి వంత మైన కుటుంబం) అను సమగ్ర ఆరోగ్య ప్రచార్ మరియు సేవా కార్యక్రమము నిర్వహించ వలసినదిగా ఆదేశాలు ఇవ్వడం జరిగిందని, ఈ కార్యక్రమం ద్వారా మహిళల ఆరోగ్యాన్ని కాపాడి కుటుంబం బలపరిచే లక్ష్యం తో ప్రణాళికలు సిద్ధం చేయడం జరిగిందని అందుకు అనుగుణంగా వైద్య శాఖ పనిచేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐ.సి.డి.ఎస్. పి.డి. వసంతబాయి, బి.జే.పి. నాయకులు సుచరిత, అజయ్, కార్పొరేటర్లు సి.కే. రేవతి, కల్పన యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# సాగుచేసుకుంటున్న రైతులకే పట్టాలు

హైదరాబాద్: పేద ప్రజలు దశాబ్దాల కాలంగా సాగు చేసుకుంటున్న భూములపై వారికి హక్కులు కల్పించే విషయంలో మానవీయ కోణంలో ఆలోచన చేయాలని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులకు సూచించారు. డాక్టర్ బి. ఆర్, అంబేద్కర్ సచివాలయంలో మంగళవారంనాడు నల్గొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజకవర్గంలో భూ సమస్యలపై అటవీ శాఖ మంత్రి వర్యులు శ్రీమతి కొండా సురేఖతో కలిసి మంత్రి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మాజీ మంత్రి కె. జానా రెడ్డి, నాగార్జున సాగర్ శాసన సభ్యులు కె. జయవీర్ రెడ్డి, దేవరకొండ శాసనసభ్యులు బాలూ నాయిక్, రెవెన్యూ శాఖ సెక్రటరీ డి ఎస్.లోకేష్ కుమార్, పిసిసిఎఫ్ డాక్టర్ సి. సువర్ణ, నల్గొండ కలెక్టర్ ఇలా త్రిపాఠి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్బంగా మంత్రి మాట్లాడుతూ చిన్నచిన్న సమస్యలను సాకుగా చూపించి సమస్యలను జఠిలం చేయవద్దని అటవీశాఖ అధికారులకు సూచించారు. నాగార్జున సాగర్ నియోజకవర్గంలో 40-50 సంవత్సరాల నుంచి సాగు చేసుకుంటున్న భూములపై గిరిజనులకు హక్కులు కల్పించడానికి తమ ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని అయితే వివిధ నిబంధనలు చూపుతూ ఆ భూములు అటవీశాఖకు చెందినవని అటవీ అధికారులు కొర్రీ వేస్తున్నారని అన్నారు. ఈ అంశంపై రెవెన్యూ , ఫారెస్ట్ విభాగాలు సమన్వయంతో పనిచేసి వీలైనంత త్వరగా పరిష్కారం చూపేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. భూభారతి పైలట్ ప్రాజెక్ట్ లో భాగంగా నాగార్జున సాగర్ అసెంబ్లీ నియోజకవర్గంలోని తిరుమలగిరి మండలాన్ని ఎంపిక చేసి ప్రయోగాత్మకంగా సర్వే నిర్వహించడం జరిగిందని ఈ పైలట్ ప్రాజెక్ట్ కోసం 235 సర్వే నెంబర్లను ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు. మొత్తం 23వేల ఎకరాలో సర్వే నిర్వహించగా అందులో 12వేల ఎకరాలు ప్రభుత్వ భూమిగా గుర్తించడం జరిగిందని తెలిపారు. ఇందులో 8వేల ఎకరాలు సాగుకు అనుకూలంగా ఉన్నాయని తెలిపారు. వీటిలో 4 వేల ఎకరాలు పాసుపుస్తకాలతో సాగులో ఉన్నాయని వివరించారు. మిగిలిన 4037 ఎకరాలకు సంబంధించి కొత్త పాసు పుస్తకాలు ఇవ్వవలసి ఉందన్నారు. అంతేగాక ఈ సర్వేలో 2936 ఎకరాలకు సంబంధించి 3069 మంది వద్ద బోగస్ పాసు పుస్తకాలు ఉన్నట్లు- గుర్తించి వారి పాసు పుస్తకాలను రద్దుచేశామని తెలిపారు. వీరికి రైతు భరోసా, రైతు భీమా తదితరాలను రద్దు చేశామన్నారు. సర్వేలో భాగంగా 7వేల ఎకరాలు అటవీ భూమిని గుర్తించామని, ఈ భూములకు సంబంధించిన వివాదాలను వీలైనంత త్వరితగతిన పరిష్కరించాలని అధికారులకు సూచించారు.

## రైతు పథకాలను ఒకే గొడుకు కిందకు తేవాలి

న్యూఢిల్లీ: రైతులందరికీ ఉపయోగపడే విధంగా పథకాలన్నిటిని ఒకే గొడుగు కిందకు తీసుకు రావాలని కేంద్ర ప్రభుత్వానికి రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సూచించారు. దేశ రైతాంగానికి ఉపయోగపడే పాలసీలను రూపొందించే కార్యక్రమం ఏర్పాటు- చేసినందుకు కేంద్రమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌ని ఈ సందర్భంగా అభినందిస్తున్నానని పేర్కొన్నారు.మంగళవారం నేషనల్ కాన్ఫరెన్స్ ఆన్ అగ్రికల్చర్ రబీ క్యాంపెయిన్ - 2025ను కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ఆధ్వర్యంలో పలు రాష్ట్రాల వ్యవసాయ శాఖ మంత్రులు, కార్యదర్శులు, వ్యవసాయ శాఖ నిపుణులతో నిర్వహించారు. ఈ సమావేశంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పాల్గొన్నారు. రైతును ఏ రకంగా కాపాడాలి, రైతు ఆదాయాన్ని ఏ రకంగా పెంచాలి, భవిష్యత్తులో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఈ సమావేశంలో చర్చించారు. ఈ సమావేశంలో కొన్ని అంశాలపై ప్రస్తావించడం జరిగిందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. 1960లో చేసిన విత్తన చట్టం ఇప్పటికీ కొనసాగుతోందని చెప్పుకొచ్చారు. ఇప్పటివరకు ఈ అంశాన్ని ఎందుకు పున: పరిశీలించలేదని ప్రశ్నించారు. దానివల్ల విత్తన కంపెనీలు దగా, మోసం చేసిన రైతులు నష్టపోయిన ఏ మాత్రం వెసులుబాటు- లేదని తెలిపారు. రానున్న పార్లమెంట్ సమావేశాల్లో నూతన విత్తన చట్టాన్ని, భారత రైతాంగానికి శ్రేయస్సు చేకూర్చే విధంగా అంగీకరించాలని సూచించారు. భారతదేశంలోనే ఎక్కువ ఎకరాల్లో పామాయిల్ సాగుచేసే రాష్ట్రంగా తెలంగాణ ముందంజలో ఉందని ఉద్ఘాటించారు. పామాయిల్‌పై విధించిన ఇంపోర్ట్ ట్యాక్స్‌ను పెంచి భారత రైతులకు ఆయిల్ ఫామ్ వ్యవసాయానికి ఉపయోగపడే విధంగా చేయాలని ఆకాంక్షించారు. వ్యవసాయానికి సంబంధించి కేంద్రంలో అనేక స్కీంలు అమల్లో ఉన్నాయని పేర్కొన్నారు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు. తెలంగాణలో చేపట్టిన రైతు భరోసా, రైతు బీమా, రుణమాఫీ, 24 గంటల విద్యుత్ ఏ రాష్ట్రంలో జరుగని విధంగా రైతు సంక్షేమ కార్యక్రమాలు మన రాష్ట్రంలో జరుగుతున్నాయని వివరించారు. వీటిని దేశవ్యాప్తంగా అమలు చేయాలని సూచించారు. ఫెర్టిలైజర్స్‌ను రేషనలైజ్ చేయకపోవడంతో భూసారం పడిపోతుందని తెలిపారు. ఫలితంగా యూరియాను సరిగా సరఫరా చేయలేకపోతున్నారని అన్నారు. ఇందువల్ల రైతన్నకి యూరియా కొరత వచ్చిందని చెప్పుకొచ్చారు. విదేశాల నుంచి యూరియా దిగుమతులపై కేంద్రప్రభుత్వం ఆధారపడిందని వెల్లడించారు. ఇక్కడ ఉన్న ఫ్యాక్టరీలు సైతం పనిచేయలేకపోయాయని అన్నారు. సరైన సమయంలో యూరియా సరఫరా చేయకపోవడంతో దిగుబడి తగ్గుతుందనే అపోహతో అన్నదాతలు ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. ఫెర్టిలైజర్స్‌ను రేషనలైజ్ చేసి రేట్లు- తగ్గించాలని సూచించారు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు. అలాగే, యూరియా కొరతపై కేంద్ర సహాయ మంత్రి అనుప్రియ పటేల్‌ను మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మంగళవారం కలిశారు. యూరియా కొరత అంశంలో సహాయం అందిస్తామని అనుప్రియ పటేల్ చెప్పారని అన్నారు. ఈ వారంలో 80,000 మెట్రిక్ టన్నుల యూరియా తెలంగాణకు ఇచ్చారని, మరో 40,000 వేల మెట్రిక్ టన్నులు ఇవ్వాలని కోరానని చెప్పారు. ఇంకా రెండు లక్షల మెట్రిక్ టన్నుల యూరియా ఈ ఖరీఫ్‌లో అవసరం ఉందని తెలిపారు. యూరియా ఇస్తే రబీకి కూడా తాము ఎ÷-లాన్ చేసుకోగలుగుతామని అన్నారు. రబీలో ఇచ్చిన ఎ÷-లాన్ సైతం అమలు అయ్యేలా చూడాలని కోరారు. ఈ వారంలో మరో 40 వేల మెట్రిక్ టన్నులు ఇస్తామని అనుప్రియ పటేల్ హామీ ఇచ్చారని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు.

# బయ్యారం ఉక్కుపై నిర్ణయం తీసుకోండి

న్యూఢిల్లీ: బయ్యారం ఉక్కును వినియోగించి తెలంగాణకు న్యాయం చేయాలని కేంద్ర ఉక్కు శాఖమంత్రి కుమారస్వామిని మంత్రి తుమ్మల నాగేశ్వర రావు కోరారు. ఢిల్లీలో తెలంగాణ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పర్యటిస్తున్నారు. ఈ క్రమంలో కేంద్ర ఉక్కు శాఖమంత్రి కుమారస్వామితో తుమ్మల మంగళవారం సమావేశం అయ్యారు. ఈ భేటీలో పలు కీలక అంశాలపై చర్చించారు. ప్రధానంగా బయ్యారం స్టీల్ ప్లాంట్ గురించి ఈ సమావేశంలో మాట్లాడారు. బయ్యారం స్టీల్ ప్లాంట్ ఎన్నో ఏళ్ల నుంచి ఉన్న సమస్య అని పేర్కొన్నారు. అక్కడ ఉన్న మినరల్‌ను ఏ విధంగా ఉపయోగించుకుంటారో కేందప్రభుత్వం పరిశీలించి తెలంగాణకు న్యాయం చేయాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కోరారు. అలాగే, కేంద్రపౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడును కూడా మంత్రి తుమ్మల కలిశారు . కొత్తగూడెంలో గ్రీన్ ఫీల్డ్ విమానాశ్రయం ఏర్పాటు- చేయాలని కోరారు. భద్రాద్రి కొత్తగూడెంలో కొత్త విమానాశ్రయం ఏర్పాటు- చేసేందుకు కేంద్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని కేంద్రమంత్రి రామ్మోహన్ తెలిపారని అన్నారు. ఆదిలాబాద్, వరంగల్ విమానాశ్రయాలకు భూ సేకరణ పూర్తయిందని పేర్కొన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో దక్షిణ అయోధ్య గా ప్రసిద్ధి చెందిన భద్రాచలం రామాలయం దేశ వ్యాప్తంగానే కాదు ప్రపంచ వ్యాప్తంగా ఎంతో ప్రసిద్ధి చెందిందని తెలిపారు. జాతికి వెలుగులు అందించే సింగరేణి గనులు.. హెవీ వాటర్ ప్లాంట్..ఐటీ-సీ ,బీ. పీ.ఎల్ సంస్థలతో పారిశ్రామికంగా ఎంతో అభివృద్ధి చెందిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో అరుదైన ఖనిజ నిక్షేపాలతో అటవీ ప్రాంతంతో ఎకో టూరిజం కు కేరాఫ్ గా నిలిచింది.దేశంలోనే తొలి ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీ-

కొత్తగూడెం లో ఏర్పాటు- చేశాం.గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్ట్ నిర్మాణం వల్ల పారిశ్రామికంగా విద్యా పరంగా టూరిజం పరంగా జిల్లా ఎంతో పురోగతి చెందే అవకాశం ఉందని, దేశ విదేశాల నుంచి భద్రాద్రి రామాలయం దర్శనానికి వచ్చే భక్తులకు ఎంతో సౌకర్యంగా ఉంటు-ందని గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్ట్ నిర్మాణం లో చొరవ తీసుకోవాలని రాంమోహన్ నాయుడు కు మంత్రి తుమ్మల సవివరంగా తెలిపారు. గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్ట్ నిర్మాణంలో చేపట్టాల్సిన పనులపై రేవంత్ రెడ్డి ప్రభుత్వం తరపున పూర్తి సహకారం అందిస్తామని మంత్రి తుమ్మల తెలిపారు.

# మిస్టరీ మరణాలు గుట్టు తేలేనా అంతు చిక్కని ఆ నలుగురి మరణాలు

తిరుపతి: తిరుపతి జిలలా పాకాల అడవిలో బయటపడిన మృతదేహాలు స్థానికంగా కలకలం రేపిన విషయం తెలిసిందే. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు. పాకాల మండలం గాదంకి టోల్‌ప్లాజా సమీపంలోని అడవిలో 2 మృతదేహాలు లభ్యమైనట్లు- తెలిపారు. అయితే.. మృతదేహాల పక్కనే 2 గోతులు తీసి పూడ్చిన ఆనవాళ్లు ఉన్నట్లు- పేర్కొన్నారు. ఆ రెండు గోతుల్లో చిన్నారుల మృతదేహాలు ఉన్నట్లు- అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. చిన్నారులను పాతిపెట్టిన చోట మంగళవారం తవ్వకాలు జరపనున్నట్లు- పోలీసులు వెల్లడించారు. తిరుపతి సమీపంలోని పాకాల అడవిలో ఈనెల 14న మృతదేహాలను పోలీసులు గుర్తించారు.

అందులో ఓ మృతదేహం పాండిచ్చేరికి చెందిన కలై సెల్వన్‌దే అని తేలింది. అదే ప్రదేశంలో లభించిన మృతదేహాలను అతడి వదిన జయమాలిని, ఆమె ఇద్దరు కుమార్తెలవని గుర్తించారు. నలుగురి మరణాలను హత్యలుగా పోలీసులు భావిస్తున్నారు. కాగా, మృతురాలు తన భార్య అంటూ.. వెంకటేశన్ అనే వ్యక్తి పోలీసులను ఆశ్రయించాడు. హత్యలకు వివాహేతర సంబంధమే కారణంగా పోలీసులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. పాకాల అడవిలో బాగా కుళ్లిన స్థితిలో మృతదేహాలు బయటపడ్డాయి. పశువుల కాపర్లు మృతదేహాలను చూసి, పోలీసులకు సమాచారం అందించారు. వారు ఘటనా స్థలాన్ని పరిశీలించారు. అక్కడ ఓ వ్యక్తి మృతదేహం చెట్టుకు వేలాడుతుండగా, పక్కనే వస్త్రం కప్పి ఉన్న మహిళ శవం ఉంది. ఆ పక్కనే మరో రెండు గోతులు తీసి పూడ్చిపెట్టిన ఆనవాళ్లూ కనిపించాయి. అందులో చిన్నారుల మృతదేహాలు ఉండొొచ్చని అనుమానిస్తున్నారు. గుంతలు తవ్వేందుకు ఉపయోగించిన పార సమీప చెట్లపొదల్లో లభ్యం అయ్యాయి. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. అయితే వారి మరణాలకు గల కారణాలు ఇంకా తెలియరాలేదు.

# పిల్లల భవిష్యత్తుతో రాజకీయాలు వద్దు



హైదరాబాద్: పిల్లల భవిష్యత్తుతో రాజకీయాలు వద్దని గ్రూప్-1 ర్యాంకర్ల తల్లిదండ్రులు కోరారు. తమ పిల్లలు కష్టపడి చదివి ర్యాంకులు సాధిస్తే కోట్లు పెట్టి కొన్నారని అభాండాలు వేస్తున్నారని వాపోయారు. రూ.3 కోట్లు- ఇచ్చి ఉద్యోగాలు కొనుక్కున్నారని కొందరు ఆరోపిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అంత డబ్బే ఉంటే తమ పిల్లఉ ఉద్యోగాలు కొనుక్కోవాల్సిన ఖర్మ లేదన్నారు.

ఇటీవలి హైకోర్టు తీర్పు, వస్తున్న ఆరోపణల నేపథ్యంలో గ్రూప్-1 ర్యాంకర్లు, వారి తల్లిదండ్రులు కొందరు సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో మీడియా సమావేశం నిర్వహించారు. ఈనెల 9న గ్రూప్-1 మెయిన్స్ ఫలితాలను రద్దు చేస్తూ హైకోర్టు తీర్పు ఇచ్చిన విషయం తెలిసిందే. గ్రూప్-1 పరీక్షల నిర్వహణ, మూల్యాంకనంలో అవకతవకలు జరిగాయని వాటిని రద్దు చేయాలని కోరుతూ కొందరు, వాటిని రద్దు చేయరాదంటూ మరికొందరు దాఖలు చేసిన 12 పిటిషన్‌లపై విచారించిన హైకోర్టు.. 222 పేజీల తీర్పును వెలువరించింది. ఈ నేపథ్యంలో తల్లిదండ్రులు మీడియా సమావేశం నిర్వహించారు.అసత్య ఆరోపణలతో మనోవేదనకు గురిచేస్తున్నారని పలువురు తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తూ కన్నీళ్లు పెట్టుకున్నారు.గ్రూప్-1 పరీక్షల వివాదాన్ని రాజకీయం చేయొద్దని,. కొందరు నేతలు అసత్య ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. ఆరోపణలు చేసేవారు వాటిని నిరూపించాలన్నారు. అప్పులు చేసి, ఓ పూట తిని.. మరో పూట తినక రెక్కలు ముక్కలయ్యేలా మా పిల్లలను కష్టపడి చదివించాం. ఎన్నో త్యాగాలు చేసి చదివిస్తే రూ.3 కోట్లు- ఇచ్చి ఉద్యోగాలు కొనుక్కున్నట్లు నిందలు వేస్తున్నారు. మాకు అంత స్థోమత లేదు. మీ రాజకీయాల కోసం మా పిల్లల భవిష్యత్తును నాశనం చేయొద్దని వేడుకున్నారు. అంతటి స్థోమతే ఉంటే ఈ ఉద్యోగాల కోసం వెంపర్లాడమని అన్నారు. పోస్టులు కొన్నామన్న ప్రచారంతో మా పిల్లలు ఇబ్బంది పడుతున్నారు. అవమానాలకు గురవుతున్నారని,పోస్టులు కొనుక్కున్నామన్న ఆరోపణలపై ఎలాంటి విచారణకైనా మేం సిద్ధం అన్నారు. నిందలు వేసి మమ్మల్ని మనోవేదనకు గురిచేయొద్దు. అన్ని పార్టీల నేతలు సహకరించి మా బాధలు అర్థం చేసుకోవాలి. లేనిపోని దుష్ప్రచారాలు వ్యాప్తి చేయకుండా వాస్తవాలను తెలియ పరచాలని కోరారు. మా పిల్లలు ఎంతో కష్టపడి గ్రూప్-1 ర్యాంక్ సాధించారు. హైకోర్టు మాకు న్యాయం చేయాలని తల్లిదండ్రులు కోరారు. భర్త చనిపోతే ఓ పాఠశాలలో రూ.10వేల జీతానికి పనిచేస్తున్నా. రూ.30వేలు ఎప్పుడూ కళ్లతో చూడలేదు. రూ.3 కోట్లకు ఉద్యోగం కొన్నట్లు- నిరూపిస్తే నా మరణ శాసనం నేనే రాసుకుంటా. మా అబ్బాయికి అలాంటి ఉద్యోగం కూడా వద్దని 366వ ర్యాంకర్ తల్లి కన్నీటి పర్యంతమవుతూ చెప్పింది. ఎంతో కృషి పట్టుదలతో ర్యాంక్ సాధిస్తే.. కొంతమంది స్వార్థపరులు గ్రూప్-1ను రాజకీయం చేస్తున్నారు. ఓపిక, సహనంతో ఉన్నాం..


ఇప్పుడు చాలా బాధగా ఉంది. రూ.3కోట్లు- కాదు.. రూ.30లక్షల బ్యాంక్ బ్యాలెన్స్ కూడా చూడలేదు. రాత్రీపగలుతేడా లేకుండా కూలి పనులు చేసుకుని చదివించాం. ఆధారాలతో ఆరోపణలు

చేయండని 67వ ర్యాంకర్ తల్లి లలిత ఆవేదన చెందారు. రాజకీయ నాయకులు అసత్య ఆరోపణలు చేస్తున్నారు. ఎన్నో త్యాగాలు చేసి చదివిస్తే రూ.3 కోట్లకు ఉద్యోగాలు కొన్నామని నిందలు వేస్తున్నారు. ఫలితాలు వచ్చాక కొత్తగా ఈ రాజకీయం చేస్తున్నారు. నిందలు వేసి మమ్మల్ని మనోవేదనకు గురిచేయొద్దని, 46వ ర్యాంకర్ తండ్రి ఆవేదన చెదారు. ఉద్యోగం అమ్మింది ఎవరు? కొన్నది ఎవరో ఆధారాలు చూపించాలి.

# 15శాతం వృద్ధిరేటును రాబట్టేలా చర్యలు

**గతేడాది 12.02శాతం వృద్ధి సాధించాం**

**కలెక్టర్ల సదస్సు ముగింపులో సీఎం చంద్రబాబు**



అమరావతి: కొన్ని జిల్లాల్లో వృద్ధి చాలా బాగుంది.. కొన్ని జిల్లాల్లో వృద్ధి లేదని సిఎం చంద్రబాబునాయుడు అన్నారు. ఈ వృద్ధిపై అందరూ దృష్టి పెట్టాలని స్పష్టమైన ఆదేశాలు ఇచ్చామన్నారు. సీఐజీఆర్ 13.49శాతం వృద్ధి సాధించామని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. కలెక్టర్ల సదస్సు ముగింపు సందర్భంగా సీఎం మాట్లాడారు. రాష్ట్రానికి ఏటా కావాల్సిన ఆదాయం రూ.76వేల కోట్లు-. గతేడాది 12.02శాతం వృద్ధి సాధించాం. దీర్ఘకాలం ప్రయోజనాల దృష్ట్యా పది సూత్రాలు తీసుకువచ్చాం. ఉపాధి కల్పనకు భవిష్యత్తులో చాలా ప్రాధాన్యం ఉంటు-ంది. రాష్ట్ర వృద్ధిరేటు- 15 శాతం సాధించాలి. శాంతిభద్రతలు బాగుంటేనే పెట్టుబడులు వస్తాయన్నారు. ఒక కుటుంబం.. ఒక వ్యాపారవేత్త నినాదం తీసుకున్నాం. నైపుణ్యం పోర్టల్ ద్వారా నైపుణ్య శిక్షణ కార్యక్రమాలు ఇస్తున్నాం. ఉపాధి కల్పనతో ఆదాయం సృష్టి జరుగుతుంది. మానవ వనరులను సమర్థంగా

ఉపయోగించు కోవాలి. ఈ ఏడాది 35శాతం క్రైమ్ రేటు తగ్గాలి. జిల్లాల్లో పరిస్థితుల మేరకు కార్యాచరణ ప్రణాళిక చేపట్టాలి. అన్ని కార్యాలయాల్లో గ్రీన్ ఎనర్జీకి ప్రాధాన్యం ఇవ్వాలి. రాయలసీమకు సోలార్, విండ్, పంప్డ్ ఎనర్జీ వచ్చే అవకాశం ఉంది. అన్ని వాహనాలు ఎలక్ట్రిక్‌కు మారాల్సిన అవసరం ఉంది. సోలార్ రూఫ్ టాప్ ఏర్పాటు- చేసుకుంటే విద్యుత్ భారం తగ్గుతుంది. సర్క్యులర్ ఎకానమీలో పోలీసు వ్యవస్థ భాగస్వామ్యం కావాలని సీఎం వివరించారు. డిప్యూటీ- సీఎం పవన్ కల్యాణ్, మంత్రులు



# రైతుల పట్ల జగన్ మొసలి కన్నీరు

**మంత్రి అచ్చెన్నాయుడు విమర్శలు**

అమరావతి: రైతుల పట్ల జగన్ మొసలి కన్నీరు కారుస్తున్నారని వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై మంత్రి అచ్చెన్నాయుడు సంచలన వ్యాఖ్యలు చేశారు. రైతులంటే ఏమాత్రం ప్రేమలేదని ధ్వజమెత్తారు. రైతాంగం అభివృద్ధిపై చిత్తశుద్ధిలేని జగన్ అబద్ధపు సానుభూతి నటన కనపరుస్తున్నారని మండిపడ్డారు. మంగళవారం అమరావతి వేదికగా మీడియాతో మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడారు. జగన్ పాలనలో రైతులు కంటతడి పెట్టారని విమర్శించారు. జగన్‌కు పంట మద్దతు ధర విధానం తెలుసా అని ప్రశ్నించారు. రైతులకు అండగా నిలబడటం అంటే డ్రామాలు కాదని, క్షేత్రస్థాయిలో ఫలితాలు చూపించాలని సవాల్ విసిరారు.

# విమోచనంటేనే పాలకుల్లో వణుకు !

తెలంగాణ విమోచనోత్సవాల నిర్వహణలో ఏకాభిప్రాయం కుదరడం లేదు. ఎవరికివారు ఇష్టం వచ్చినట్లుగా జరుపుకుంటున్నారు. విమోచనోత్సవంతో లబ్ది పొందాలన్న భావనలో అన్ని రాజకీయ పార్టీలు ఉన్నాయి. ఒక్క కమ్యూనిస్టులు మాత్రమే దీనిపై బలంగా నిలబడ్డారు. అధికారికంగా విమోచనోత్సవం జరపాలని కోరుతున్నారు. అయినా అధికార పార్టీ కాంగ్రెస్ ఇందుకు సుముఖంగా లేదు. కేవలం ప్రజాపాలనతో విమోచన దినోత్సవాన్ని గట్టెక్కించాలని చూస్తోంది. కెసిఆర్ అధికారంలో ఉన్న పదేళ్లు కేవలం సమైక్యతా దినోత్సవం పేరిట ముగించారు. ఇప్పుడు ప్రజాపాలనతో సాగిస్తున్నారు. నిజానికి కాంగ్రెస్, బిజెపి, బిఆర్‌ఎస్, బిజెపిలు రకరకాలుగా దీనిని నిర్వహిస్తున్నారు. కేవలం ముస్లిం ఓటు బ్యాంక్ కోసం బిజెపి, కమ్యూనిస్టులు మినహా మిగతా పార్టీలు నానా గడ్డీ కరుస్తున్నాయనడానికి విమోచన దినోత్సవాన్ని ఉదాహరణగా తీసుకోవాలి. ఇకపోతే ఏదో రకంగా అటు కేంద్రం ఇటు రాష్ట్రం వేర్వేరుగా... వేర్వేరు పేర్లతో ఉత్సవాలను నిర్వహించడం ఆహ్వానించదగ్గ పరిణామంగా చెప్పుకోవాలి. నిజానికి ఇందులో సిగ్గు పడాల్సిన, భయపడాల్సిన పనిలేదు. నిజాం రాజరికం కనుమరుగు చేస్తూ భారత్‌లో విలీనమైన సెప్టెంబర్ 17న ఉత్సవాలు జరుపుకోవడం నేటివరకు అధికారికం గా జరగలేదు. కేవలం మహారాష్ట్ర, కర్నాటకలో మాత్రమే ఈ ఉత్సవాలు జరిపేవారు. అనూహ్యంగా కేంద్రం విమోచనోత్సవాలు జరపాలని మూడేళ్ల క్రితం నిర్ణయిం తీసుకోవడంతో నాటి తెలంగాణలోని కెసిఆర్ ప్రభుత్వం కూడా దిగిరాక తప్పలేదు. ఈ యేడు యధావిధిగానే బిజెపి తనవంతుగా కార్యక్రమం చేపట్టింది. రాజ్‌నాథ్ సింగ్ ఈయేడు అతిథిగా వస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలనా దినోత్సవం పేరిట జండావందనం నిర్వహిస్తోంది. కానీ విమోచనోత్సవాలు అని నిర్వహించడం లేదు. కేంద్రం మాత్రం సాంస్కృతికశాఖ ఆధ్వర్యంలో విమోచనోత్సవాలకు శ్రీకారం చుట్టింది. దీంతో హైదరాబాద్ లో జరిగే ఉత్సవాల్లో కేంద్ర రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ జెండా ఎగురేస్తారని అన్నారు. రాంజీ గోండు త్యాగానికి ప్రతిఫలం, తెలంగాణ విమోచన దినోత్సవంగా బిజెపి గుర్తు చేస్తోంది. ఒకే చెట్టుకు అత్యంత కిరాతకంగా వెయ్యి మంది తెలంగాణ ప్రజలను ఒకేసారి ఉరితీసిన నిర్మల్ వెయ్యి ఉరుల మర్రి ఘాతుకంలో అమరవీరులైన మన పూర్వీకులకు నివాళులు అర్పించనుంది. ఆదివాసుల



ఉనికిని ప్రశ్నార్థకంగా మారుస్తున్న నిజాం - రజాకార్లపై, బ్రిటిష్ సైన్యం పై గెరిల్లా యుద్ధం చేసిన మన రాంజీగోండు పోరాట స్ఫూర్తిని స్మరించుకుందాం అంటూ పిలుపునిస్తోంది. తెలంగాణ విమోచన దినోత్సవ ఉత్సవాల్లో పాల్గొందాం, తెలంగాణ చరిత్రను తరువాతి తరానికి అందిద్దాం. అన్న నినాదంతో బిజెపి ఏటా ఉత్సవాలను నిర్వహిస్తోంది. ఈయేడు కూడా పరేడ్ గ్రౌండ్‌లో విమోచనో త్సవాలను రాజ్‌నాథ్ సింగ్ ప్రారంభిస్తారు. నిజానికి తెలంగాణ విముక్తి కోసం ఎందరో పోరాడారు. ఎందరో మహిళలు తమ మాన,ప్రాణాలను

పోగట్టుకున్నారు. రజాకార్ల దాష్టీకానికి ఎందరో బలయ్యారు. సర్వస్వాన్ని త్యాగం చేసిన కొమురం భీం, రాంజీ గోండు, తుర్రేబాజ్ ఖాన్, షోయబుల్లాఖాన్, వందేమాతరం రామచంద్రరావు, నారాయ ణరావ్ పవార్, దొడ్డి కొమురయ్య, చాకలి ఐలమ్మ, దాశరథి సోదరులు, కాళోజీ నారాయణరావు, పీవీ నరసింహారావు వంటి ఎందరో మహానుభావులను స్మరించుకునేందుకు ఇదొక సరైన సమయం. అలాగే ఎందరో పోరాట యోధులను గురించి గుర్తుచేసుకోవాల్సిన అవసరం ఉంది. త్యాగాలను తర్వాతి తరాలకు అందజేసేలా చరిత్రను అందుబాటులోకి తీసుకుని రావాలి. పాఠ్యాంశాలుగా ముద్రించాలి.

# పలువురు ఐఎఎస్‌ల బదిలీలు

**ప్రభుత్వ సలహదారుగా ఎన్వీఎస్ రెడ్డి నియామకం**

హైదరాబాద్: తెలంగాణలో నలుగురు ఐఏఎస్‌లను బదిలీ చేస్తూ సీఎస్ ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుగా ఎన్వీఎస్ రెడ్డి నియమితులయ్యారు. ప్రభుత్వ పట్టణ రవాణా సలహాదారుగా ఆయన రెండేళ్ల పాటు- పదవిలో కొనసాగనున్నారు. ఎన్వీఎస్ రెడ్డిని హెచ్‌ఎంఆర్‌ఎండీ బాధ్యతల నుంచి రిలీవ్ చేసిన ప్రభుత్వం.. మెట్రో రైలు ఎండీగా సర్ఫరాజ్ అహ్మద్‌కు అదనపు బాధ్యతలు అప్పగించింది. మహిళా, శిశు సంక్షేమశాఖ డైరెక్టర్‌గా శృతి ఓజా, ఎస్సీ గురుకులాల కార్యదర్శిగా కృష్ణ ఆదిత్య, హెచ్‌ఎండీఏ కార్యదర్శిగా కోట శ్రీవాత్సవకు అదనపు బాధ్యతలు అప్పగించారు. హైదరాబాద్ చీఫ్ రేషనింగ్ అధికారిగా ఎం.రాజారెడ్డి, ఆదిలాబాద్ జిల్లా అదనపు కలెక్టర్‌గా రాజేశ్వర్ నియమితులయ్యారు.

# తేమతో కూడిన గాలులతో క్లౌడ్ బరస్ట్

**హిమాచల్,ఉత్తరాఖండ్‌లపై వాతావరణ శాఖ అంచనా**

న్యూఢిల్లీ:హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్‌లలో తాజాగా కురిసిన భారీ వర్షాలు బీభత్సం సృష్టించాయి. అయితే, ఈ అనూహ్య వర్షాలకు గాలుల విధ్వంసమే కారణమని వాతావరణశాఖ అధికారులు అంచనా వేశారు. పొడి పశ్చిమ గాలులు, తేమతో కూడిన తూర్పు గాలుల పరస్పర చర్య వల్లే భారీ వర్షాలు కురిశాయన్నారు. వీటి ప్రభావం మరో 24గంటలు ఉండవచ్చని అంచనా వేశారు.డెహ్రాడూన్ లో సోమవారం రాత్రి కురిసిన భారీ వర్షాలకు పలువురు గల్లంతు కావడంతోపాటు- దాదాపు 500 మంది చిక్కుకుపోయారు. హిమాచల్‌లోని మండీలో కొండచరియలు విరిగిపడి, వరదల్లో ఓ బస్సు కూడా కొట్టు-కుపోయింది. ఈ ఘటనలో ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు ప్రాణాలు కోల్పోయారు. అనేకమంది గల్లంతయ్యారు. పశ్చిమ తేమ గాలులు, తూర్పు తడి గాలుల పరస్పర చర్య వల్లే భారీ వర్షాలు కురిశాయని డెహ్రాదూన్‌లోని ప్రాంతీయ వాతావరణశాఖ అధిపతి సీఎస్ తోమర్ వెల్లడించారు. ఈ ప్రాంతంలో ప్రస్తుతం ఎటు-వంటి వాతావరణ వ్యవస్థ లేదని ప్రైవేటు- వాతావరణ సంస్థ స్కైమెట్ వైస్ ప్రెసిడెంట్ మహేశ్ పలావత్ పేర్కొన్నారు. వెచ్చని-పొడి గాలుల భీకర చర్య వల్లే ఈ వర్షాలు వచ్చాయన్నారు. రాజస్థాన్ సమీపంలో తుపాను వ్యతిరేక, తేమతో కూడిన తూర్పు గాలుల కారణంగా ఇది సంభవించిందని చెప్పారు.ఉత్తరాది రాష్ట్రాల్లో భారీ వర్షపాతం నమోదైంది. ఉత్తరాఖండ్ 1343 మి.మీ (సాధారణం కంటే 22శాతం ఎక్కు), హిమాచల్‌లో 1010 మి.మీ (46శాతం ఎక్కు) వర్షపాతం రికార్డు అయినట్లు- అధికారులు వెల్లడించారు. హిమాచల్‌లో ఈ సీజన్‌లో 46 క్లౌడ్ బరస్ట్‌లు, 97 ఆకస్మిక వరదలు, 140 కొండచరియలు విరిగిపడిన ఘటనలు సంభవించాయని తెలిపారు.

# అంచనాలకుమించి రాణించిన ఇన్ఫోసిస్

దేశీయ ఐటీ దిగ్గజాల్లో ఒకటైన ఇన్ఫోసిస్ విశ్లేషకుల అంచనాలకుమించి రాణించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మూడో త్రైమాసిక లాభంలో 11.46 శాతం వృద్ధి నమోదైందని పేర్కొంది. దేశీయ ఐటీ దిగ్గజాల్లో ఒకటైన ఇన్ఫోసిస్ విశ్లేషకుల అంచనాలకు మించి రాణించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మూడో త్రైమాసిక లాభంలో 11.46 శాతం వృద్ధి నమోదైందని పేర్కొంది. ఐటీ సేవలకు డిమాండ్ ఊపందుకోవడం, వార్షిక విక్రయాల అంచనా మూడోసారి పెంచడం సంస్థకు కలిసొచ్చింది.

అక్టోబర్-డిసెంబర్ త్రైమాసికానికిగాను సంస్థ రూ.6806 కోట్ల నికర లాభాన్ని గడించింది. ఏడాది క్రితం ఇదే త్రైమాసికంలో ఆర్జించిన రూ.6,106 కోట్ల లాభంతో పోలిస్తే రెండంకెల వృద్ధిని సాధించింది. అలాగే ఆదాయం ఏడాది ప్రాతిపదికన 7.6 శాతం అధికమై రూ.41,764 కోట్లుగా నమోదైంది.

ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మొత్తానికి ఆదాయంలో 4.5-5 శాతం వరకు పెరుగుదలవుండవచ్చునని



గైడెన్స్‌లో పేర్కొంది. ఈ సందర్భంగా కంపెనీ చీఫ్ ఎగ్జిక్యూటివ్ సలీల్ పరేఖ్ మాట్లాడుతూ..ఆర్థిక సేవలతోపాటు రిటైల్, కన్స్యూమర్ ప్రొడక్ట్స్ రంగంలో మార్పులు అధికంగా చోటు చేసుకుంటున్నాయని, దీంతో ఈ ఏడాది ఆదాయ వృద్ధిలో అంచనాను సవరించినట్లు చెప్పారు.

కంపెనీ మొత్తం ఆదాయంలో బీఎఫ్ఎస్ఐ నుంచి మూడోవంతు సమకూరుతున్నదని, అత్యధికంగా సమకూరుతున్న అమెరికాలో 6.1 శాతం వృద్ధిని కనబరిచినట్లు చెప్పారు.

## పరుగుపెడుతున్న బంగారం ధరలు

బంగారం ధరలు మళ్లీ పరుగుపెడుతున్నాయి. ఆభరణాల వర్తకులు కొనుగోళ్లకు మొగ్గుచూపడం, రూపాయి పతనం చెందడంతో పుత్తడి ధరలు రివ్వున ఎగిశాయి. బంగారం ధరలు మళ్లీ పరుగుపెడుతు న్నాయి. ఆభరణాల వర్తకులు కొనుగోళ్లకు మొగ్గుచూపడం, రూపాయి పతనం చెందడంతో పుత్తడి ధరలు రివ్వున ఎగిశాయి. దేశ రాజధాని న్యూఢిల్లీ మార్కెట్లో తులం పుత్తడి ధర రూ.500 ఎగబాకి రూ.81,300కి చేరుకున్నది.

దీంతో ఈ ధరలు రెండు నెలల గరిష్ఠ స్థాయిని తాకయని ఆల్ ఇండియా సరాఫా అసోసియేషన్ వర్గాలు వెల్లడించాయి. బంగారంతోపాటు వెండి పరుగులు పెట్టింది. పారిశ్రామిక వర్గాలు, నాణేల తయారీదారుల నుంచి కొనుగోళ్లు ఊపందుకోవడంతో కిలో వెండి ఏకంగా రూ.2,300 ఎగబాకి రూ.94 వేలు పలికింది.

మరోవైపు, దేశీయ స్టాక్ మార్కెట్లు వరుసగా మూడోరోజు లాభాల్లో ముగిశాయి. బీఎస్ఈ సెన్సెక్స్ 318.74 పాయింట్లు ఎగబాకి 77 వేలు అధిగమించి 77,042.82 వద్ద నిలువగా, నిఫ్టీ 98.50 పాయింట్లు అందుకొని 23,311.80 వద్ద నిలిచింది.

## హిండెన్‌బర్గ్ రిసెర్చ్ మూతబడింది..

ఆసియాలోనే అత్యంత ధనవంతుడిగా ముకేశ్ అంబానీని వెనక్కినెట్టి.. అగ్రస్థానంలో నిలబడ్డ గౌతమ్ అదానీ ఒక్కసారిగా కూలబడ్డారు. దేశీయ స్టాక్ మార్కెట్లలో ఆయనకు చెందిన సంస్థల షేర్లన్నీ భీకర నష్టాల్లోకి జారుకున్నాయి. గంటల వ్యవధిలో అదానీ గ్రూప్ మార్కెట్ విలువ హరించుకుపోయింది. లక్షల కోట్ల రూపాయల నష్టాలతో అదానీ వ్యక్తిగత సంపద కూడా కనుమరుగైపోయింది. భారతీయ స్టాక్ మార్కెట్లలో అదానీ గ్రూప్ సంస్థలు అక్రమాలకు పాల్పడుతున్నాయంటూ రెండేండ్ల క్రితం విడుదలైన ఓ సంచలన నివేదికే ఇందుకు కారణం. స్టాక్ మార్కెట్లలో నమోదైన 10 అదానీ గ్రూప్ సంస్థల మార్కెట్ విలువ కేవలం నెల రోజుల్లోనే రూ.19.19 లక్షల కోట్ల నుంచి రూ.7 లక్షల కోట్లకు దిగజారింది. ఇందులో వ్యక్తిగతంగా గౌతమ్ అదానీకే దాదాపు రూ.9 లక్షల కోట్ల నష్టం వాటిల్లింది. దీంతో ఈ రిపోర్టునిచ్చిన హిండెన్‌బర్గ్ పేరు దేశ, విదేశాల్లో మార్మోగిపోయింది. కాగా, హిండెన్‌బర్గ్ మూసివేత.. అదానీ, మోదీ సర్కారుకు క్లీన్‌చిట్‌గా భావించరాదని ప్రధాన ప్రతిపక్షం కాంగ్రెస్ అంటున్నది. మరోవైపు ఎందరో వచ్చారు.. ఎందరో పోయారు అంటూ అదానీ వ్యాఖ్యానించింది. అయితే స్టాక్ మార్కెట్లలో అదానీ గ్రూప్ షేర్లు భారీ లాభాలను అందుకోవడం గమనార్హం. హిండెన్‌బర్గ్ రిసెర్చ్‌ను 2017లో నాథన్ అండర్సన్ ప్రారంభించారు. కనెక్టికట్ యూనివర్సిటీలో అంతర్జాతీయ వ్యాపార నిర్వహణ విద్యనభ్యసించిన ఆయన అమెరికాకు రాకముందు జెరూసలేంలో ఉండేవారు. ఓ ఫైనాన్షియల్ సాఫ్ట్‌వేర్ కంపెనీలో కన్సల్టింగ్ జాబ్‌ను చేసిన అండర్సన్.. కేవలం 11 మంది ఉద్యోగులతో ఇన్నాళ్లూ హిండెన్‌బర్గ్ రిసెర్చ్ కార్యకలాపాలను నడిపించడం గమనార్హం. కాగా, అమెరికాలోని లార్డ్స్‌టౌన్ మోటర్స్ కార్ప్, క్లోవర్ హెల్త్, చైనాకు చెందిన కాండీ, కొలంబియా సంస్థ టెక్నోగ్లాస్‌లపై గతంలో హిండెన్‌బర్గ్ రిపోర్టులు పేలాయి. 2023లో ఇకాన్ ఎంటర్‌ప్రైజెస్, బ్లాక్ కంపెనీలనూ షార్ట్ చేసింది. ఇక అదానీ గ్రూప్‌పై విధ్వంసం తెలిసిందే. అయితే అంతకుముందే భారత్‌కు చెందిన ఎరోస్ ఇంటర్నేషనల్ సంస్థపై హిండెన్‌బర్గ్ దాడులు జరిగాయి. టార్గెట్ కంపెనీల అక్రమాలు, అంతర్గత వ్యవహారాలు, లుకలుకల్ని కనిపెట్టి రిపోర్టులను సిద్ధం చేయడమే హిండెన్‌బర్గ్ పని. ఆ తర్వాత తమ భాగస్వాములతో కలిసి అదే సంస్థల్లో షార్ట్ పొజీషన్లు తీసుకుంటుంది. ఆపై సదరు రిపోర్టులను విడుదల చేస్తుంది. దీంతో స్టాక్ మార్కెట్లలో ఆయా కంపెనీల షేర్లు పడిపోగానే లాభాల్ని చేజిక్కించుకుంటుంది. అమెరికా ట్రేడెడ్ బాండ్లు, నాన్ ఇండియన్ ట్రేడెడ్ డెరివేటివ్ సాధనాల ద్వారా అదానీ గ్రూప్ సంస్థల్లో హిండెన్‌బర్గ్‌కు షార్ట్ పొజీషన్లున్నాయి. అదానీపై రిపోర్టుతో షార్ట్ సెల్లింగ్‌కు దిగి హిండెన్‌బర్గ్ బాగానే సంపాదించింది. కాగా, అదానీ గ్రూప్‌లోని వివిధ స్టాక్ మార్కెట్ నమోదిత కంపెనీల రుణం పెద్ద ఎత్తున ఉన్నదని, ఇది మొత్తం గ్రూప్ ఆర్థిక పరిపుష్టినే దెబ్బతీయగలదని హిండెన్‌బర్గ్ తమ రిపోర్టులో పేర్కొన్నది. ఈ క్రమంలో హిండెన్‌బర్గ్‌కు సెబీ నోటీసులు ఇవ్వగా, అదానీ అక్రమాల్లో సెబీ చీఫ్ మాధవీపురి బచ్ దంపతుల పాత్ర కూడా ఉందంటూ ఆ సంస్థ సంచలన ఆరోపణలు చేసింది. మరోవైపు అమెరికాలో అదానీపై కేసులు నమోదయ్యాయి. త్వరలో డొనాల్డ్ ట్రంప్ అధ్యక్ష బాధ్యతలు చేపట్టనుండటంతో దీనిపై గట్టిగానే విచారణలు జరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో హిండెన్‌బర్గ్ షట్‌డౌన్ ఇప్పుడు మిక్కిలి ప్రాధాన్యాన్ని సంతరించుకుంటున్నది. విచారణల భయంతోనే మూసేశారా? అన్న సందేహాలూ తలెత్తుతున్నాయి. మా దర్యాప్తు ప్రాజెక్టులన్నీ పూర్తయ్యాయి. చివరి కేసును ముగించిన రోజే సంస్థనూ మూసేద్దామని గతంలోనే నిర్ణయించుకున్నాం.

## ఈసారి జీడీపీ 6.4 శాతమే..

భారత్ వృద్ధికి ఫిక్కీ కోతలు ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2024-25) భారత జీడీపీ వృద్ధిరేటు 6.4 శాతంగానే ఉండొచ్చని గురువారం దేశీయ వ్యాపార, పారిశ్రామిక సంఘం ఫిక్కీ ఎకనామిక్ ఔట్‌లుక్ సర్వే అంచనా వేసింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2024-25) భారత జీడీపీ వృద్ధిరేటు 6.4 శాతంగానే ఉండొచ్చని గురువారం దేశీయ వ్యాపార, పారిశ్రామిక సంఘం ఫిక్కీ ఎకనామిక్ ఔట్‌లుక్ సర్వే అంచనా వేసింది. అంతకుముందు ఇది 7 శాతంగా ఉంటుందని పేర్కొనగా.. ఇప్పుడు అర శాతానికిపైగా కుదించడం గమనార్హం. ఇక 2023-24 దేశ జీడీపీ వృద్ధిరేటు 8.2 శాతంగా ఉన్నది. ఈ క్రమంలో తాజా అంచనా మరింతగా వృద్ధిపై అనుమానాల్ని రేకెత్తిస్తున్నది. గత నెల డిసెంబర్‌లో ప్రముఖ ఆర్థికవేత్తలు, బ్యాంకింగ్, ఆర్థిక సేవల రంగ నిపుణుల నుంచి సేకరించిన స్పందనలు, అభిప్రాయాల ఆధారంగా ఈ సర్వేను ఫిక్కీ చేపట్టింది.

అమెరికా కొత్త అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధానాల ప్రభావం దేశ ఆర్థిక వ్యవస్థపై ఎలా ఉంటుందన్న దానిపై నిపుణులు స్పందిస్తూ.. స్వల్ప కాలంలో ఎగుమతులు,





విదేశీ పెట్టుబడులు మందగించవచ్చన్నారు. ఇక అధిక సుంకాలు, వీసా నిబంధనలు కూడా కొంత ఇబ్బందికరమేనన్నారు. రూపాయి మారకం విలువ స్థిరత్వాన్ని కోల్పోవచ్చని చెప్తున్నారు. ఇదిలావుంటే వ్యవసాయోత్పత్తి పెంపు, మెరుగైన గ్రామీణ మౌలిక సదుపాయాల కల్పన, గిడ్డంగుల వ్యవస్థ బలోపేతం వంటివి ద్రవ్యోల్బణ ఒత్తిళ్లను తగ్గించగలవని సూచించారు.

## రిలయన్స్ లాభం 18,540 కోట్లు.. క్యూ3లో 7.4 శాతం పెరిగిన ప్రాఫిట్

దేశీయ కుబేరుడు ముకేశ్ అంబానీకి చెందిన రిలయన్స్ ఆశాజనక పనితీరు కనబరిచింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మూడో త్రైమాసికపు నికర లాభంలో 7.4 శాతం వృద్ధి నమోదైనట్లు సంస్థ బీఎస్ఈకి సమాచారం అందించింది. దేశీయ కుబేరుడు ముకేశ్ అంబానీకి చెందిన రిలయన్స్ ఆశాజనక పనితీరు కనబరిచింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మూడో త్రైమాసికపు నికర లాభంలో 7.4 శాతం వృద్ధి నమోదైనట్లు సంస్థ బీఎస్ఈకి సమాచారం అందించింది. రిటైల్ వ్యాపారంతోపాటు టెలికం విభాగం అంచనాలకుమించి రాణించడం వల్లనే లాభాల్లో ఈ మాత్రమైన వృద్ధిని సాధించింది. అక్టోబర్-డిసెంబర్ త్రైమాసికానికిగాను సంస్థ రూ.18,540 కోట్లు లేదా ప్రతిషేరుకు రూ.13.70 చొప్పున ఆదాయాన్ని ఆర్జించింది. క్రితం ఏడాది ఇదే త్రైమాసికంలో ఆర్జించిన రూ.17,265 కోట్ల లాభం లేదా ప్రతిషేరుకు రూ.12.76తో పోలిస్తే సింగిల్ డిజిట్ వృద్ధిని నమోదు చేసుకున్నది. సమీక్షకాలంలో కంపెనీ ఆదాయం రూ.2.27 లక్షల కోట్ల నుంచి రూ.2.43 లక్షల కోట్లకు ఎగబాకింది. రూ.3.5 లక్షల కోట్లకు చేరుకున్న రుణాలకోసం సంస్థ అధికంగా చెల్లింపులు జరపడం వల్లనే లాభాలు భారీగా పుంజుకోలేకపోయాయని కంపెనీ పేర్కొంది. సెప్టెంబర్ త్రైమాసికం నాటికి కంపెనీకి రుణాలు రూ.3.36 లక్షల కోట్లు, ఏడాది క్రితం ఇదే త్రైమాసికం నాటికి రూ.3.11 లక్షల కోట్లుగా ఉన్నాయి.

### జియో లాభంలో 24 శాతం వృద్ధి

దేశీయ టెలికం దిగ్గజం రిలయన్స్ జియో మరోసారి భారీ లాభాలను ఆర్జించింది. గత త్రైమాసికపు లాభంలో 24 శాతం వృద్ధిని సాధించింది. 2023-24 ఆర్థిక సంవత్సరం మూడో త్రైమాసికంలో రూ.6,231 కోట్లుగా ఉన్న స్టాండలోన్ నికర లాభం గత త్రైమాసికానికిగాను 24.24 శాతం ఎగబాకి రూ.6,477 కోట్లకు చేరుకున్నది. కంపెనీ ఆదాయం రూ.25,368 కోట్ల నుంచి రూ.29,307 కోట్లకు ఎగబాకింది. డాటా వినిమయం ఊపందుకోవడం, సరాసరిగా డాటాపై వచ్చే ఆదాయం పెరగడం వల్లనే ఇది సాధ్యమైందని పేర్కొంది. ప్రస్తుతం సంస్థకు 48.21 కోట్ల మంది వినియోగదారులు ఉన్నారు. సరాసరి ఒక్కో కస్టమర్‌పై రూ.200 ఆదాయం సమకూరింది. రిలయన్స్ రిటైల్ వెంచర్ లిమిటెడ్ నికర



లాభం 10 శాతం వృద్ధితో రూ.3,458 కోట్లు ఆర్జించింది.

గత త్రైమాసికంలో కొత్తగా 779 స్టోర్లను ప్రారంభించింది. దీంతో మొత్తం రిటైల్ స్టోర్ల సంఖ్య 19,102కి చేరుకున్నాయి. గత త్రైమాసికంలో రికార్డు స్థాయి ఎబిటా మార్జిన్లు ఆర్జించినట్లు, నికర లాభంలో కన్సాలిడేటెడ్ స్థాయికి చేరుకున్నది. డిజిటల్ సర్వీసులు, టెలికం సేవలకు కస్టమర్ల నుంచి విశేష స్పందన లావడం కలిసొచ్చింది.

## పాకిస్థాన్ మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్‌కు 14 ఏళ్లు, ఆయన సతీమణికి 7 ఏళ్ల జైలు శిక్ష..



అల్ ఖాదిర్ ట్రస్టు భూమి అవినీతి కేసులో పాకిస్థాన్ మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్‌కు 14 ఏళ్ల జైలుశిక్ష పడింది. అలాగే ఆయన భార్య బుష్రా బీబీకి 7 ఏళ్లపాటు జైలు శిక్ష విధించింది అక్కడి న్యాయస్థానం. అంతేకాకుండా వీరిద్దరికి వరుసగా పది లక్షలు, ఐదు లక్షల జరిమానాను కూడా విధించింది. ఈ జరిమానాలు చెల్లించకపోతే మరో ఆరు నెలల పాటు అదనంగా జైలుశిక్ష అనుభవించాల్సి ఉంటుందని చెప్పింది. ఆ పూర్తి వివరాలు ఏంటో మనం ఇప్పుడు తెలుసుకుందాం.

అల్ ఖాదిర్ ట్రస్టు భూ అక్రమాస్తుల కేసులో పాకిస్థాన్ మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్‌తో పాటు ఆయన భార్య బుష్రా బీబీని దోషులుగా తేల్చింది పాక్ ట్రిబ్యునల్ కోర్టు. ఈక్రమంలోనే ఇమ్రాన్ ఖాన్‌కు 14 ఏళ్ల జైలు శిక్ష విధించింది. ఆయన సతీమణికి ఏడు సంవత్సరాల శిక్ష వేసింది. అంతేకాకుండా ఇమ్రాన్ ఖాన్‌కు 10 లక్షల రూపాయల జరిమానాను కూడా విధించింది. బుష్రా బీబీకి 5 లక్షల జరిమానా చెల్లించాలని ఆదేశాలు జారీ చేసింది. ఒకవేళ ఈ జరిమానాలను చెల్లించకపోతే ఇద్దరూ అదనంగా మరో ఆరు నెలల పాటు జైలు శిక్ష అనుభవించాల్సి ఉంటుందని పేర్కొంది. ప్రస్తుతం బీబీ బుష్రాను అదుపులోకి కూడా తీసుకున్నారు. ఆ పూర్తి వివరాలు మీకోసం.

లండన్‌లో ఉంటున్న పాక్ స్థిరాస్తి వ్యాపారి మాలిక్ రియాజ్ హుసేన్ నుంచి వసూలు చేసిన 19 కోట్ల పౌండ్లను బ్రిటన్‌కు పంపగా.. ఆ సొమ్మును ఇమ్రాన్ ఖాన్ దంపతులు గోల్‌మాల్ చేశారని ఆరోపణ వచ్చింది. దీన్నే అల్ ఖాదిర్ ట్రస్టు కేసుగా చెబుతుండగా.. నేషనల్ అకౌంటబులిటీ బ్యూరో 2023లో ఈ కేసు నమోదు చేసింది. అయితే ఇమ్రాన్ ఖాన్ పాకిస్థాన్ ప్రధాన మంత్రిగా ఉన్న సమయంలో.. ఈ 19 కోట్ల పౌండ్లను జాతీయ ఖజానాలో జమ చేయకుండా, సుప్రీంకోర్టు గతంలో రియాజ్ హుసేన్‌కు విధించిన జరిమానాలో కొంత మొత్తాన్ని అందులోంచి కట్టేందుకు అనుమతించారని అభియోగాలు వచ్చాయి.

అయితే ఇందుకు బదులుగా ఇమ్రాన్ ఖాన్, ఆయన భార్య బుష్రా బీబీలు నెలకొల్పాలని చూసిన అల్ ఖాదిర్ విశ్వవిద్యాలయానికి హుసేన్ 57 ఎకరాల భూమి బహుమానంగా ఇచ్చినట్లు కూడా ఆరోపణలు వచ్చాయి. ఈ కేసులో గతేడాది డిసెంబర్ 23వ తేదీనే ఇస్లామాబాద్ అకౌంటబులిటీ కోర్టు తీర్పు ఇవ్వాల్సి ఉంది. కానీ పలుకారణాలు వల్ల వాయిదా పడుతూ వచ్చింది.

అయితే ఈరోజు అడియాలా జైల్లో ఏర్పాటు చేసిన కోర్టు గదిలో జడ్జి నాసిర్ జావెద్ రాణా ఈ తీర్పునిచ్చారు. ఇమ్రాన్ ఖాన్‌తో పాటు ఆయన భార్య బుష్రా బీబీలకు.. వరుసగా 14, 7 ఏళ్ల జైలు శిక్షను విధించారు. అంతేకాకుండా వరుసగా 10, 5 లక్షల రూపాయల జరిమానా వేశారు. వీరిద్దరూ ఈ జరిమానాలు చెల్లించకపోతే అదనంగా మరో ఆరు నెలల పాటు జైలుశిక్ష అనుభవించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు.

ఇదిలా ఉండగా.. రెండేళ్లుగా జైల్లోనే ఉంటున్న ఇమ్రాన్ ఖాన్‌పై అనేక లీగల్ కేసులు నమోదు కాగా.. అవన్నీ రాజకీయ కక్షలతోనే నమోదు చేసినట్లు ఇమ్రాన్ ఖాన్ ఆరోపించారు. ఈక్రమంలోనే తోషాకానా, ఇద్దత్ కేసుల్లో గతేడాది నిర్దోషిగా తేలిన ఈయనపై తాజాగా తోషాకా2 కేసు నమోదు అయింది. అలాగే 2024 జనవరి నెలలో ప్రభుత్వ రహస్యాలను బహిర్గతం చేసిన కేసులో పాకిస్థాన్ కోర్టు 10 ఏళ్ల జైలుశిక్ష విధించింది. ప్రస్తుతం 14 ఏళ్ల జైలు శిక్ష పడింది. అయితే పాకిస్థాన్ చట్టం ప్రకారం ఏక కాలంలో అనేక శిక్షలను అనుభవించవచ్చు. అంటే 14 ఏళ్లలోనే ఆయన అన్ని శిక్షలను పూర్తి చేయవచ్చన్నమాట.

## తెలుగు సంతతి యువకుడికి 8 ఏళ్లు జైలు

ఓ యువకుడు అమెరికా అధ్యక్ష భవనంపై భారీ ట్రక్కుతో దాడి చేసిన ఘటన యావత్తు ప్రపంచాన్ని విస్మయానికి గురిచేసింది. ప్రపంచంలోనే అత్యంత భద్రత కలిగిన వైట్‌హౌస్ వద్ద ఈ ఘటన జరగడంతో షాకయ్యారు. ఈ ఘటనలో భారత సంతతి మూలాలున్న తెలుగు యువకుడి అరెస్టయ్యాయడు. 20 ఏళ్ల కందుల సాయి వర్షిత్‌ను యూఎస్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. కేసు విచారణలో భాగంగా సాయి వర్షిత్ పోలీసులకు అతడు సంచలన విషయాలను వెల్లడించాడు. రెండేళ్ల కిందట అమెరికా అధ్యక్ష భవనం శ్వేతసౌధం వద్ద భారత సంతతికి చెందిన యువకుడు.. ట్రక్కుతో దాడికి యత్నించిన ఘటన ప్రపంచవ్యాప్తంగా కలకలం రేపింది. ఈ ఘటనలో ప్రధాన నిందితుడు, తెలుగు సంతతికి వ్యక్తి కందుల సాయి వర్షిత్ ను అక్కడి పోలీసులు అరెస్టు చేసిన విషయం తెలిసిందే. తాజాగా, ఈ కేసులో అమెరికా న్యాయస్థానం తీర్పును వెలువరించింది. నిందితుడు సాయి వర్షిత్‌ను దోషిగా నిర్ధారించి.. అతడికి 8 ఏళ్ల జైలు శిక్ష ఖరారు చేసింది. నాజీ భావజాలంతో విద్వేషాన్ని పెంచుకున్న యువకుడు.. డెమొక్రటిక్ ప్రభుత్వాన్ని కూల్చేందుకు యత్నించాడని న్యాయమూర్తి డాబ్నీ ఫ్రెడ్రిచ్ వెల్లడించారు. పేర్కొన్నారు.

"ప్రజాస్వామ్యబద్ధంగా ఏర్పడిన ప్రభుత్వాన్ని నాజీ భావజాలంతో కూలదూయాలనే దురుద్దేశంతో సాయివర్షిత్ ఈ దాడికి ప్రయత్నించాడు.. అవసరమైతే అధ్యక్షుడి ప్రాణాలు కూడా తీయాలని నిర్ణయించుకున్నట్లు ఒప్పుకున్నాడు. దీంతో అతడికి ఎనిమిదేళ్లు శిక్ష విధించాలని నిర్ణయించాం... అతడి చర్యల కారణంగా ధ్వంసమైన నిర్మాణాల తొలగింపు, పునర్నిర్మాణం ఖర్చులు సహా నేషనల్ పార్క్ సర్వీస్‌కు 4,322 అమెరికా డాలర్ల (సుమారు రూ.3,74,000) నష్టం వాటిల్లింది" అని న్యాయస్థానం అభిప్రాయపడింది.

న్యాయస్థానం వెలువరించిన పత్రాల ప్రకారం.. నిందితుడు సాయి వర్షిత్ 2023 మే 22న మిస్సోరిలోని సెయింట్ లూయిస్ నుంచి బయలుదేరి.. అదే రోజు సాయంత్రం 5.20 గంటలకు వాషింగ్టన్ డీసీకి చేరుకున్నాడు.. అనంతరం అక్కడ ఓ ట్రక్కును అద్దెకు తీసుకొని రాత్రి 9.35 గంటల సమయంలో శ్వేతసౌధం వద్ద ఫుట్‌పాత్‌పైకి వాహనంతో దూసుకొచ్చాడు. దీంతో భయాందోళనకు గురైన పాదచారులు పరుగులు తీశారు.. ఆ తర్వాత వైట్‌హౌస్ ఉత్తరభాగంలో భద్రత కోసం ఏర్పాటుచేసిన బారికేడ్లను ఢీకొట్టాడు. మళ్లీ ట్రక్కును రివర్స్ చేసి ఢీకొట్టిన అనంతరం వాహనం నుంచి దిగి నాజీ జెండాను పట్టుకొని నినాదాలు చేశాడు. ఈ సమయంలో అప్రమత్తమైన భద్రతా సిబ్బంది వెంటనే అతడిని అదుపులోకి తీసుకున్నారు.

ఉద్దేశపూర్వకంగానే దాడిచేశాడని, అధ్యక్షుడు జో బైడెన్‌ను హత్య చేయాలనే లక్ష్యంతో వచ్చాడని అధికారులు పేర్కొన్నారు. ఇందుకోసం అతడు ఆరు నెలలుగా ప్రణాళిక వేసి ఈ ఘటనకు పాల్పడినట్లు తేలింది. మే 4, 2023లో భారీ వాణిజ్య ట్రక్కుల అద్దె కోసం ఎంక్వైరీ చేశాడని చెప్పారు. విచారణలో నిందితుడు సాయి వర్షిత్ దీనిని అంగీకరించినట్లు సీక్రెట్ సర్వీస్ ఏజెంట్ వర్గాలు మీడియాకు వెల్లడించాయి. దీంతో అతడ్ని అరెస్ట్ చేసి జైలుకు తరలించారు.

## నా కొడుకును ఓపెన్ ఏఐ హత్య చేసింది..

### సుచీర్ బాలాజీ తల్లి పూర్ణిమ సంచలన ఆరోపణలు

గతేడాది నవంబరు 26న శాన్‌ఫ్రాన్సిస్కోలోని తన అపార్ట్‌మెంట్‌లో భారత సంతతికి చెందిన టెకీ సుచీర్ బాలాజీ మృతి చెందిన విషయం తెలిసిందే. అయితే, ఈ విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. అయితే, ప్రాథమిక విచారణ అనంతరం దీన్ని ఆత్మహత్యగా అధికారులు పేర్కొన్నారు. మరోవైపు, కుమారుడి మృతిపై అతడి అమ్మ పూర్ణిమరావు న్యాయపోరాటానికి దిగారు.



ఇటీవల అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన భారతీయ అమెరికన్ సుచీర్ బాలాజీ అంశం ప్రపంచవ్యాప్తంగా తీవ్ర చర్చనీయాంశంగా మారింది. తాజాగా, బాలాజీ తల్లి పూర్ణిమ రావు సంచలన ఆరోపణలు చేశారు. తన కుమారుడ్ని ఓపెన్‌ఏఐ సంస్థ హత్యచేసిందని ఆరోపించారు. ఓపెన్‌ఏఐకి వ్యతిరేకంగా తన కొడుకు వద్ద ఆధారాలు ఉన్నాయని చెప్పారు. వారు ఏమి చేస్తున్నారనేది మొత్తం సమాచారం బాలాజీకి తెలుసని పేర్కొన్నారు. తమ సంస్థ రహస్యాలు బయటపడకుండా ఉండాలనే కారణంతోనే తన కొడుకును చంపేశారని వ్యాఖ్యానించారు. టక్కర్ కార్లసన్‌తో జరిగిన ఇంటర్వ్యూలో పూర్ణిమరావు మాట్లాడుతూ.... ఆమె తన కుమారుడి మరణం, కృత్రిమ మేధకు సంబంధించి పలు అంశాలను వెల్లడించారు. 'నా కొడుకు చనిపోవడానికి ఒక రోజు ముందు పుట్టిన రోజు వేడుకలు చేసుకున్నాడు.. ఒకవేళ అతడు ఆత్మహత్య చేసుకోవాలనుకుంటే జన్మదిన వేడుకలు చేసుకునేవాడా? ఆ ఉద్దేశమే ఉంటే తండ్రి పంపిన పుట్టినరోజు జన్మదిన కానుకలను బాలాజీ చనిపోయే రోజు ఎలా అందుకుంటాడు' అని అనుమానాలు వ్యక్తం చేశారు. "ఓపెన్‌ఏఐకి వ్యతిరేకంగా బాలాజీ వద్ద ఆధారాలు ఉన్నాయి. అందుకే చంపేశారు.. అతడి అపార్టుమెంట్‌లో కొన్ని డాక్యుమెంట్లు కనిపించడం లేదు. చాట్‌జీపీటీ రూపకర్తలు విచారణను ప్రభావితం చేశారు... ఈ విషయం గురించి తెలిసిన వ్యక్తులను తమ అధీనంలో ఉంచుకున్నారు.. అందుకే నిజం చెప్పడానికి ఎవరూ ముందుకు రావడం లేదు.. లాయర్లు సైతం ఆత్మహత్యగా చెబుతున్నారు.. కేవలం 14 నిమిషాల వ్యవధిలోపే సుచీర్ బాలాజీ మృతిని ఆత్మహత్యగా అధికారులు తేల్చారు" అని పూర్ణిమ వాపోయారు.

ఇదే సమయంలో అధికారులపై కూడా ఆరోపణలు చేశారు. పూర్తి సమాచారం చెప్పడం లేదని, వాళ్లు పారదర్శకంగా వ్యవహరించడం లేదని పేర్కొన్నారు. మరోవైపు, ఈ ఇంటర్వ్యూ వీడియోను ఎక్స్‌లో పోస్టుచేసిన ఎలాన్ మస్క్.. ఇది తీవ్రమైన ఆందోళన కలిగించేదిగా ఉందని అన్నారు. కాగా, బాలాజీ ఆత్మహత్యపై మస్క్ ముందు నుంచి అనుమానాలు వ్యక్తం చేస్తూనే ఉన్నారు.

## హెచ్1బీ వీసాలపై చర్చలు..

భారతదేశానికి చెందిన అనేక మంది అగ్రరాజ్యం అమెరికాకు వెళ్లేందుకు పెద్ద ఎత్తున ఆసక్తి కనబరుస్తారు. అక్కడైతే ఎక్కువ డబ్బులు సంపాదించవచ్చని.. ఇంటి ఆర్థిక పరిస్థితి ఎలా ఉన్నా ఎక్కువ మొత్తంలో బ్యాంకు రుణాలు తీసుకుంటూ స్టూడెంట్ వీసాలపై యూఎస్ వెళ్తుంటారు. అలా వెళ్లిన వారంతా ప్రస్తుతం అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా మరో మూడు రోజుల్లో.. ఇటీవలే అమెరికా అధ్యక్షుడిగా ఎన్నికైన డొనాల్డ్ ట్రంప్ పదవీ బాధ్యతలు స్వీకరించబోతుండగా.. యూఎస్‌లో ఆశ్రయం పొందేందుకు దరఖాస్తులు చేసుకోవడానికి సిద్ధం అవుతున్నారు.

ఇటీవలే అమెరికా అధ్యక్షుడిగా ఎన్నికైన డొనాల్డ్ ట్రంప్.. మరో మూడు రోజుల్లో పదవీ బాధ్యతలు స్వీకరించబోతుండగా.. అమెరికాలో ఆశ్రయం కోసం దరఖాస్తులు చేసుకునేందుకు భారతీయ విద్యార్థులు ఎక్కువ మొగ్గు చూపుతున్నట్లు తెలుస్తోంది. ముఖ్యంగా యూఎస్‌లో ఉండే ఇమ్మిగ్రేషన్ లాయర్లు, ఏజెంట్లే ఈ విషయాన్ని వెల్లడించారు. గత ఆరు వారాల్లోనే 50కి పైగా మంది భారతీయ విద్యార్థులు యూఎస్‌లో ఆశ్రయం పొందేందుకు ఎలా దరఖాస్తు చేసుకోవాలని ప్రశ్నించినట్లు చెప్పారు. స్టూడెంట్ వీసాలపై అమెరికాకు వెళ్లిన అనేక మంది భారతీయ విద్యార్థులు.. మరికొన్ని రోజుల్లోనే కోర్సులు పూర్తి చేయబోతున్నట్లు తెలుస్తోంది. అలాగే తమకు హెచ్1బీ వీసాలు సలువుగా వచ్చేందుకు పెట్టే ఆప్షనల్ ట్రైనింగ్ ప్రోగ్రామ్ ను తీసేస్తే.. వీసాలు రాక తిరిగి ఇంటికి వెళ్లిపోవాల్సి వస్తుందని ఆందోళన చెందుతున్నారు. ఇదే జరిగితే యూఎస్‌లో ఆశ్రయం కోసం దరఖాస్తులు చేసుకోవాలని వారు భావిస్తున్నట్లు సమాచారం. ఈక్రమంలోనే ఆశ్రయం కోసం ఎలా దరఖాస్తు చేసుకోవాలంటూ విద్యార్థులు లాయర్లు, ఏజెంట్ల వద్దకు వెళ్తున్నారట. విద్యార్థులు రుణాలు పొంది అమెరికాకు రావడంతో.. మరింత ఒత్తిడికి గురవుతున్నట్లు తెలుస్తోంది. కానీ అమెరికాలో ఆశ్రయం పొందేందుకు విద్యార్థులు అనేక సవాళ్లను ఎదుర్కోవాల్సి వస్తుందని ఇమ్మిగ్రేషన్ లాయర్లు చెబుతున్నారు.ఆశ్రయం కోసం దరఖాస్తును పూర్తి చేయాల్సి ఉంటుంద‌ని.. ఇదంతా చాలా కష్టమైన పని అంటూ వివరించారు. గుజరాత్ నుంచి అమెరికాకు వెళ్లి చదువుకుంటున్న ఓ 24 విద్యార్థి దీనిపై స్పందిస్తూ.. ట్రంప్ బాధ్యతలు స్వీకరించడం, స్టెమ్ గ్రాడ్యుయేట్‌ల కోసం పొడగించే అవకాశం ఉందని.. దీని వల్ల వీసా వ్యవధి తగ్గే అవకాశాలు కనిపిస్తున్నట్లు చెప్పుకొచ్చారు.

ఉత్తేజిత దినపత్రిక









# ఒక్క ఆసనం.. 5 లాభాలు..



యోగా, ప్రాణాయామం రెండు కూడా శరీరం, మనస్సుని బాగు చేస్తాయి. ఒత్తిడిని తగ్గించడమే కాకుండా అలసటని దూరం చేస్తాయి. అంతేకాదు, రెగ్యులర్‌గా చేస్తే చాలా సమస్యలు దూరమవుతాయి. అందులో మకరాసనం ఒకటి. మరి మకరాసనం వల్ల కలిగే లాభాల గురించి ఇప్పుడు తెలుసుకుందాం.

మకరాసనం.. మకరాసనం.. దీనినే క్రొకడైల్ పోజ్ అంటారు. ఇది చేయడం కూడా చాలా ఈజీ. దీనిని చేయడం వల్ల శరీరంలో ఒత్తిడి తగ్గుతుంది. శరీర పనితీరు మెరుగ్గా ఉంటుంది. దీనిని చేయడం వల్ల పిరుదులు, వీపు, కాళ్ళు, చేతుల కండరాలని సాగదీయడానికి బలంగా చేయడానికి సాయపడుతుంది. ఆస్తమాకి మందుగా.. మకరాసనం చేయడం వల్ల శ్వాస సమస్యలు దూరమవుతాయి. తేలిగ్గా ఊపిరితిత్తుల ద్వారా గాలి పీల్చుకోవచ్చు. దీని వల్ల ఆస్తమా వంటి సమస్యలు దూరమైపోతాయి. హాయిగా గాలిపీల్చిన ఫీలింగ్ వస్తుంది. ఈ. మకరాసనం చేస్తే శరీరం బలంగా మారుతుంద. రక్తప్రసరణ మెరుగవుతుంది. ముఖ్యంగా, వేళ్ళు, కాళ్ళకి రక్తసరఫరా మెరుగ్గా ఉంటుంది. దీంతో బాడీ హెల్దీగా మారుతుంది. మకరాసనం చేయడం వల్ల జీర్ణక్రియ మెరుగ్గా అవుతుంది. మకరాసనం చేసినప్పుడు కడుపు, లోయర్ బ్యాక్‌పై ఒత్తిడి ఏర్పడి జీర్ణక్రియ మెరుగ్గా మారతుంది. ఈ ఆసనం రెగ్యులర్‌గా చేస్తే ఒత్తిడి తగ్గుతుంది. మనస్సు తేలిగ్గా మారుతుంది. రిలాక్స్ అయి ప్రశాంతంగా ఉంటుంది. దీంతో నిద్రలేమి సమస్యలు కూడా దూరమవుతాయి. వెన్నెముకకి..ఈ మకరాసనం సయాటిక, వీపు భాగంలోని డిస్క్‌లు జారిపోవడం, నడుము నొప్పి నుండి రిలాక్స్ అవ్వడానికి హెల్ప్ అవుతుంది. ఈ ఆసనాన్ని రెగ్యులర్‌గా చేస్తే వెన్నెముకపై ఒత్తిడి తగ్గుతుంది. ఈ మకరాసనం వెన్నెముక నరాలని హెల్దీగా చేస్తుంది. ముందుగా నేలపై బోర్లా పడుకోండి. ఇప్పుడు చేతులు చాచి గడ్డంకిందకి తీసుకురండి. పాదాలను కొద్దిగా వెడల్పుగా పెట్టండి. కుడి అరచేతితో ఎడమ భుజాన్ని, ఎడమ అరచేతితో కుడి భుజాన్ని పట్టుకోండి. నెమ్మదిగా తలపైకి లేపి ఉండండి. తలకిందకి పెట్టి కాసేపు రిలాక్స్ అవ్వండి. గర్భిణీలు ఈ ఆసనం చేయకూడదు. మెడ, వెన్నెముక సమస్యలు ఉన్నవారు ముందుగా డాక్టర్‌ని సంప్రదించి ఈ ఆసనం చేయాలి. వెన్నెముక, ఎముకలకి సంబంధించి ఏదైనా సర్జరీ జరిగినవారు ఈ ఆసనం చేయకపోవడమే మంచిది. ఆరోగ్య నిపుణులు, అధ్యయనాల ప్రకారం ఈ వివరాలను అందించాం.

# బాస్మతి బియ్యం ఆరోగ్యానికి మంచిదేనా..



బాస్మతి బియ్యం.. చాలా మంది వీటితో బిర్యానీ, పలావ్ చేస్తుంటారు. ఈ బియ్యం తినడం మంచిదేనా తెలుసుకోండి.

ఏదైనా స్పెషల్‌గా తినాలంటే చాలా మంది బిర్యానీ, పలావ్ తింటారు. ఇవి నార్మల్ బియ్యం కంటే సన్నగా, పొడుగ్గా ఉంటుంది. అయితే, ఈ బియ్యంలో ఎక్కువగా డైటరీ ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. తక్కువ గ్లైసెమిక్ ఇండెక్స్ ఉంటాయి. బియ్యంలో ఎక్కువగా గ్లైసెమిక్ ఇండెక్స్ ఉంటాయి. బాస్మతి రైస్‌లో తక్కువగా గ్లైసెమిక్ ఇండెక్స్‌ని కలిగి ఉంటాయి. 50, 58 మధ్య గ్లైసెమిక్ లెవల్స్‌తో బాస్మతి బియ్యం తక్కువ నుండి మధ్యస్థ గ్లైసెమిక్ సూచిక ఆహారం. బాస్మతి బియ్యంలో ఎక్కువ స్థాయిలో ఫైబర్ ఉంటుంది. డైటరీ ఫైబర్ ఎక్కువగా తీసుకోవడం వల్ల టైప్ 2 డయాబెటిస్ వచ్చే ప్రమాదాన్ని తగ్గించొచ్చు.

చర్మం, జుట్టుకి.. బాస్మతి బియ్యంలో ఆరోగ్యకరమైన చర్మం, జుట్టుని ప్రోత్సహించే పోషకాలు ఉన్నాయి. ఇందులోని బి విటమిన్స్, జింక్ మెరిసే చర్మం, ఆరోగ్యకరమైన జుట్టుకి హెల్ప్ చేస్తుంది.



గుండె ఆరోగ్యం.. బాస్మతి బియ్యంలో సహజంగా సంతృప్త కొవ్వులు, కొలెస్ట్రాల్ తక్కువగా ఉంటుంది. ఇది ఆరోగ్యకరమైన హృదయనాళ పనితీరుకు దోహదం చేసే కార్డియో ప్రొటెక్టివ్ సమ్మేళనాలను కలిగి ఉంటుంది. దీంతో గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది.

యాంటీ ఆక్సిడెంట్స్.. బాస్మతి రైస్‌లో విటమిన్ సి, విటమిన్ ఇ వంటి యాంటీ ఆక్సిడెంట్స్ పుష్కలంగా ఉంటాయి. ఇవి బాడీలోని హానికరమైన ఫ్రీ రాడికల్స్‌ని బ్యాలెన్స్ చేస్తుంది. కణాలను రక్షించడంలో, దీర్ఘకాలిక వ్యాధుల ప్రమాదాన్ని యాంటీ ఆక్సిడెంట్స్ కీ రోల్ పోషిస్తాయి.

జీర్ణక్రియకి మంచిది.. బాస్మతి బియ్యంలో పీచు పదార్థాలు ఎక్కువగా ఉంటాయి. ఇవి ప్రేగు కదలికలని ప్రోత్సహించి మలబద్ధకాన్ని నివారిస్తుంది. ఇది శరీరం నుండి వ్యర్థాలను జీర్ణం చేసి తొలగించడానికి, ముఖ్య పోషకాలను పొందడానికి హెల్ప్ చేస్తుంది. దీంతో జీర్ణ సమస్యలు కూడా దూరమవుతాయి.

బరువు తగ్గడం.. బరువు తగ్గడంలో బాస్మతి బియ్యం హెల్ప్ చస్తాయి. బాస్మతి రైస్‌లోని ఫైబర్ బాడీలో నెమ్మదిగా కలిసిపోతుంది. దీంతో ఎక్కువసేపు నిండుగా ఉంటుంది. రోజంతా తక్కువ తినడానికి హెల్ప్ చేస్తుంది. బాస్మతి బియ్యంలో తక్కువ కేలరీలు ఉంటాయి. కాబట్టి, బరువు తగ్గాలని ట్రై చేస్తే బాస్మతి రైస్ బెస్ట్ ఆప్షన్.



అలర్జీలు ఉండవు.. బాస్మతి బియ్యం తింటే ఎలాంటి అలర్జీలు ఉండవు. అలర్జీ ప్రతిచర్యలకు కారణమయ్యే అవకాశం తక్కువగా ఉంటుంది. కాబట్టి, ఎలాంటి ఇబ్బంది లేకుండా తినొచ్చు. నిపుణులు, అధ్యయనాల ప్రకారం ఈ వివరాలను అందించాం. ఈ కథనం కేవలం మీ అవగాహన కోసమే. ఆరోగ్యానికి సంబంధించిన ఏ చిన్న సమస్య ఉన్నా వైద్యులను సంప్రదించడమే ఉత్తమ మార్గం.

# చికెన్‌ని ఈజీగా చిన్న ముక్కలుగా చేయాలంటే ఇలా చేయండి..





చాలా మందికి వంట చేయడమంటే ఇష్టం. కొందరికీ వంట చేయడం ఇష్టమే. కానీ, త్వరగా అయిపోవాలి. ఇప్పుడున్న బిజీ షెడ్యూల్‌లో దేనికి టైమ్ ఉండదు. అందరిని అందుకునేలా ఉండాలంటే త్వరత్వరగా అన్ని పనులు చేసుకోవాలి. అందులో వంట కూడా ఒకటి. మరి అందుకోసం కొన్ని టిప్స్ పాటించాలి. అలాంటి టిప్స్ గురించే ఇప్పుడు మనం తెలుసుకుందాం.





ఉల్లిపాయలు కట్ చేసినప్పుడు.. అదే విధంగా, ప్రతి ఒక్కరు కూడా ఉల్లిపాయలు వాడుతుంటారు. వీటిని కట్ చేయడం, పొట్టు తీయడం కష్టంగా ఉంటుంది. అలా అనిపించినప్పుడు ఉల్లిపాయ మొదలు చివర కట్ చేసి కాసేపు గోరువెచ్చని నీటిలో వేయండి. ఆ తర్వాత కట్ చేయండి. పొట్టు ఈజీగా వస్తుంది. కట్ చేసినప్పుడు నీరు రాదు. కొత్తిమీరని తీయడం.. కొత్తిమీరని చాలా మంది వంటల్లో వాడుతుంటారు. అయితే, దీనిని కట్ చేయడం, ఆకులు తీయడం కష్టంగా ఉంటుంది. దీనికోసం ఓ చిల్లుల గిన్నె తీసుకుని అందులో కొత్తిమీర కాడని పెట్టి లాగండి. కిందకి కాడ వస్తుంది. ఆకులు గిన్నెలో ఉండిపోతాయి. గుడ్లు ఉడికిన తర్వాత వాటి పొట్టు తీయడం చాలా కష్టంగా ఉంటుంది. అయితే, దీనిని ఈజీగా తీయాలంటే కొన్ని ఐస్ క్యూబ్స్ కలిపిన నీటిలో వేయండి. రెండు, మూడు నిమిషాల తర్వాత ఈ గుడ్డు పెంకులు ఈజీగా వచ్చేస్తాయి.




చికెన్ బ్రెస్ట్ ఉడికించేందుకు.. చాలా మంది చికెన్ బ్రెస్ట్‌ని ఫ్రిజ్‌లో పెడతారు. దానిని కాసేపు పక్కన పెడుతుంటారు. కానీ, దానిని చల్లగా ఉన్నప్పుడే ముక్కలుముక్కలుగా కట్ చేయండి. దీనిని ఇలా వండితే త్వరగా ఉడుకుతుంది. హ్యాపీగా ఇలా వండుకోవచ్చు. చిన్న చిన్నవే.. ఇలాంటి చిన్నచిన్న చిట్కాలు పాటించడం వల్ల త్వరగా పనులు అవుతాయి. వంట చేయాలన్నా ఇబ్బందిగా అనిపించదు. హ్యాపీగా వంట చేసుకోవచ్చు.

# బ్లాక్‌హెడ్స్ తగ్గాలంటే.. బొప్పాయితో ఇలా ..!



చాలామంది అమ్మాయిలు ఎదుర్కొనే సమస్యల్లో బ్లాక్ హెడ్స్ ఒకటి. ఎక్కువగా ముక్కు, గడ్డం దగ్గర, ఛాతీ భాగాలపై బ్లాక్‌హెడ్స్ వస్తూ ఉంటాయి. కాలుష్యం, ఒత్తిడి వంటి కారణాల వల్ల బ్లాక్‌హెడ్స్ ఏర్పడుతుంటాయి. బ్లాడ్‌హెడ్స్‌నూ దూరం చేసుకోవడానికి చాలా మంది ట్రీట్మెంట్స్ తీసుకుంటారు, క్లినిక్‌లకు, సెలూన్‌లకు వెళు_ంటారు. బ్లాక్‌హెడ్స్‌ను తొలగించడానికి కొన్ని సహజమైన మార్గాలు సహాయపడతాయి. ఇంట్లోనే ఎలాంటి ఖర్చు లేకుండా.. ఈ సమస్యను పరిష్కరించవచ్చు.



ముల్తానీ మట్టి, కమల తొక్క.. ముల్తానీ మట్టి, కమల తొక్క పొడిని రోజ్ వాటర్‌తో కలిపి మిశ్రమంలా తయారు చేయండి. దీనితో సున్నితంగా ప్రభావిత ప్రాంతం వద్ద స్క్రబ్ చేయండి. ఆ తర్వాత 5 నుంచి 10 నిమిషాల పాటు ఆరనివ్వండి. ఆ తర్వాత ముఖం చల్లటి నీళ్లతో శుభ్రం చేసుకోండి. ముల్తానీ మట్టి చర్మంలోని అధిక నూనెను పీల్చుకుంటుంది, కమల తొక్కల్లోని విటమిన్ సి. వారానికి రెండు సార్లు చేస్తే.. బ్లాక్‌హెడ్స్ మాయం అవుతాయి. ఇవి చర్మాన్ని కాంతివంతంగా చేస్తాయి, చర్మాన్ని మృదువుగా మారుస్తాయి.





చక్కెర – బాదం నూనె.. అర కప్పు చక్కెరలో రెండు చెంచాల బాదం నూనె వేసి బాగా కలపాలి. ఈ మిశ్రమాన్ని చర్మానికి పట్టించి పావుగంట తర్వాత గోరువెచ్చని నీటితో శుభ్రం చేసుకోవాలి. వారంలో రెండుసార్లు ఇలా చేస్తే మంచి రిజల్ట్స్ ఉంటాయి.

తేనె–ఉప్పు.. తేనె, ఉప్పు, నిమ్మరసం మిక్స్ చేసి ముఖంపై స్క్రబ్ చేయాలి. దీన్ని 5 నిమిషాల పాటు ఆరనివ్వండి. నిమ్మరసం మోముపై మురికిని తొలగిస్తే ఉప్పు స్క్రబ్‌లా పనిచేస్తుంది. తేనె చర్మానికి పోషణనిచ్చి మెరిపిస్తుంది. అయిదు నిమిషాల తర్వాత గోరువెచ్చటి నీటితో కడిగేయాలి. వారంలో రెండుమూడుసార్లు చేస్తే సరి. బొప్పాయితో.. బాగా పండిన బొప్పాయి తీసుకొని మెత్తని గుజ్జులా చేసుకోవాలి. అందులో పావుస్పూను శెనగపిండి వేసి బాగా కలపాలి. ఈ మిశ్రమాన్ని బ్లాక్‌హెడ్స్ ఉన్నచోట అప్లై చేసి 20 నిమిషాలు ఆరనివ్వాలి. తర్వాత చల్లని నీటితో ముఖం శుభ్రం చేసుకోవాలి. ఇలా వారానికి రెండుసార్లు చొప్పున క్రమం తప్పకుండా చేయడం వల్ల బ్లాక్‌హెడ్స్ తొలగుతాయి. పచ్చిపాలు కొద్దిగా తీసుకొని వాటితో బ్లాక్‌హెడ్స్ ఉన్నచోట మృదువుగా మర్దన చేసుకోవాలి. తర్వాత గోరువెచ్చని నీటితో ముఖం శుభ్రం చేసుకోవాలి. ఈవిధంగా రోజూ క్రమం తప్పకుండా చేస్తే బ్లాక్‌హెడ్స్ తగ్గుముఖం పడతాయి. నిపుణులు, అధ్యయనాల ప్రకారం ఈ వివరాలను అందించాం. ఈ కథనం కేవలం మీ అవగాహన కోసమే. అందం, ఆరోగ్యానికి సంబంధించిన ఏ చిన్న సమస్య ఉన్నా వైద్యులను సంప్రదించడమే ఉత్తమ మార్గం. గమనించగలరు.

# పౌడర్‌తో స్నానం చేస్తే

స్నానం చేయడానికి చాలా మంది సబ్బుని వాడతారు. అయితే, ఈ సబ్బుల్లో కెమికల్స్ కలుస్తాయి. అలా కాకుండా ఇంట్లోనే నేచురల్‌గా సబ్బుని తయారు చేసి వాడితే మంచి రిజల్ట్స్ ఉంటాయి. ఇందుకోసం పెద్దగా కష్టపడాల్సిన అవసరం లేదు. కొన్ని వస్తువులు అవసరమవుతాయి. అన్నీ కూడా ఇంట్లో దొరికేవే. మరి అవేంటో ఇప్పుడు చూద్దాం.

ముందు నుంచి పెసలతో చాలా మంది సున్నిపిండి తయారు చేసేవారు. కానీ, రాన్రాను దీనిని వాడడం మరిచిపోయారు. అయితే, ఇప్పుడు, ఈ బాత్ పౌడర్‌కి ముఖ్యంగా కావాల్సింది పెసలు. వీటిని బాగా ఫ్రై చేయాలి. చల్లారక వీటిని పొడిలా చేయాలి. కొద్దిగా రవ్వలా మిక్సీ పట్టండి.

తర్వాత ఓట్స్ కూడా తీసుకోండి. వీటిన బాగా రోస్ట్ చేయండి..చల్లారిన తర్వాత వీటిని కూడా పొడిలా చేయాలి. అయితే, ఇవి ఫ్లేవర్ లేని ప్లెయిన్ ఓట్స్ తీసుకోవాలి. వీటిని వాడడం వల్ల స్కిన్ మృదువుగా మారుతుంది.



ఇప్పుడు అందులో కొద్దిగా రోజ్ వాటర్ పౌడర్ కలపాలి. దీనిని మీరు ఇంట్లోనే తయారు చేసుకోవచ్చు. గులాబీ పూలని తీసుకుని వాటిని నీడలోనే ఆరబెట్టి పొడి చేయండి. ఇది కష్టమనుకుంటే ఆన్‌లైన్‌లో నేచురల్ పౌడర్ తీసుకోండి.



ఇప్పుడు రోజ్ వాటర్ తీసుకోండి. ఈ రోజ్ వాటర్‌ని కూడా మీరే తయారు చేసుకోవచ్చు. అయితే, ఈ రోజ్ వాటర్ తీసుకోండి. ఇది ఎలాంటి వాసన లేకుండా ఉంటుందని ఫీల్ అవ్వొద్దు. ఇందులో కలిపేవన్నీ ఫ్రెష్‌గా ఉంటాయి. కాబట్టి, చక్కని స్మెల్ ఉంటుంది. ఇందులో జాస్మిన్ ఆయిల్ కూడా యాడ్ చేయొచ్చు.



ఉసిరి పొడిని కూడా వాడొచ్చు. ఇది చక్కని స్క్రబ్‌లా పనిచేస్తుంది. కాబట్టి కొద్దిగా ఉసిరిపొడి తీసుకోండి. ఇది గనుక ఆన్‌లైన్‌లో తీసుకుంటే నేచురల్‌ది తీసుకోవాలి.

ఇప్పుడు ఓ గిన్నె తీసుకుని అందులో కొద్దిగా పెసల పిండి, ఓట్స్ పౌడర్, జాస్మిన్ ఆయిల్, ఉసిరిపొడి, రోజ్ వాటర్ వేసి బాగా కలపాలి. దీనిని స్నానం చేసేటప్పుడు సబ్బులా వాడుకోవచ్చు. అయితే, ఆయిల్స్, రోజ్ వాటర్ కలిపిన స్క్రబ్‌ని ఫ్రిజ్‌లో పెడితే వారం మూడు నెలల వరకూ నిల్వ ఉంటుంది. అయితే, ఆయిల్స్ కలపని పొడిని 4 నుంచి 5 నెలల వరకూ వాడుకోవచ్చు.

# ఈ హెర్బ్‌తో ఇమ్యూనిటీ పెరుగుతుంది..!



రోజ్మేరీ.. సువాసనతో కూడిన అద్భుతమైన మూలిక, దీన్ని తరచుగా వంటకాలు, ఔషధాల్లో ఉపయోగిస్తుంటారు. ఇది మధ్యధరా ప్రాంతానికి చెందినది, కానీ ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా దీని ఆదారణ పెరుగుతోంది. రోజ్మేరీలో అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుందని నిపుణులు చెబుతున్నారు. ఇందులో యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి, ఇది ఫ్రీ రాడికల్స్ వల్ల కలిగే హాని నుంచి శరీరాన్ని రక్షిస్తుంది. రోజ్మేరీ జీర్ణశక్తిని మెరుగుపరుస్తుందని, జ్ఞాపకశక్తని, ఏకాగ్రతను పెంచుతుందని యాంటీఇన్ఫ్లమేటరీ, క్యాన్సర్ నిరోధక లక్షణాలు ఉంటాయని కొన్ని అధ్యయనాలు సూచిస్తున్నాయి. రోజ్మేరీని మన డైట్‌లో చేర్చుకుంటే.. ఎలాంటి ఆరోగ్య ప్రయోజనాలు పొందవచ్చో ఈ స్టోరీలో చూద్దాం.?

అభిజ్ఞా పనితీరు మెరుగుపరుస్తుంది.. అభిజ్ఞా పనితీరు మెరుగుపరుస్తుంది.. రోజ్మేరీ జ్ఞాపకశక్తి, ఏకాగ్రతను మెరుగుపరుస్తుందని అధ్యయనాలు గుర్తించాయి. ఇది వయస్సు-సంబంధిత అభిజ్ఞా క్షీణత ఉన్న విద్యార్థులకు, వృక్తులకు ప్రయోజనకరంగా ఉంటుంది.




రోజ్మేరీలో శక్తివంతమైన యాంటీఇన్ఫ్లమేటరీ గుణాలు ఉంటాయి. ఇవి శరీరంలో మంటను తగ్గిస్తాయి. గుండె సమస్యలు, క్యాన్సర్ వంటి దీర్ఘకాలిక అనారోగ్యాల ముప్పును తగ్గించడానికి రోజ్మేరీ తోడ్పడుతుంది. రోజ్మేరీ సాంప్రదాయకంగా జీర్ణక్రియను మెరుగుపరచుకోవడానికి ఎక్కువగా వాడుతుంటారు. మీ డైట్‌లో రోజ్మేరీ చేర్చుకుంటే కడుపులో మంట, నొప్పి, గ్యాస్, కడుపు ఉబ్బరం వంటి సమస్యలు పరిష్కారం అవుతాయి.

రోజ్మేరీలో యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి రోగనిరోధక శక్తిని పెంచడంలో సహాయపడతాయి. ఇన్ఫెక్షన్లు, జలుబు, ఫ్లూ వంటి అనారోగ్యాల నుంచి కాపాడుతుంది.

శ్వాసకోశను ఆరోగ్యంగా ఉంచుతుంది.. రోజ్మేరీలోని ముఖ్యమైన నూనెలు ఎక్స్‌పెక్టరెంట్ లక్షణాలను కలిగి ఉంటాయి. ఇవి దగ్గు, జలుబు, శ్వాసకోశంలో శ్లేష్మాన్ని వదిలిచడానికి, రద్దీని తగ్గించడానికి తోడ్పడతాయి. రోజ్మేరీలో యాంటీమైక్రోబయల్ లక్షణాలు ఉంటాయి. ఇది బ్యాక్టీరియాతో పోరాడటానికి, ఇన్ఫెక్షన్లు నిరోధించడానికి తోడ్పడుతుంది.

రోజ్మేరీ అద్భుతమైన సువాసన.. మానసిక స్థితిని మెరుగుపరుస్తుంది, ఒత్తిడిని తగ్గిస్తుంది. రోజ్మేరీ టీ తీసుకున్నా, వంటలో చేర్చుకున్నా.. ఆందోళన, నిరాశ వంటి సమస్యలకు చెక్ పెడుతుంది.

చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచుతుంది.. రోజ్మేరీ ఆయిల్‌లో యాంటీమైక్రోబయల్, యాంటీఆక్సిడెంట్ గుణాలు ఉంటాయి. ఈ గుణాలు చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచడానికి తోడ్పడతాయి. వృద్ధాప్య ఛాయలు త్వరగా రాకుండా అడ్డుకుంటాయి.




రోజ్మేరీని మీ ఆహారంలో చేర్చుకుంటే.. కొన్ని రకాల క్యాన్సర్లు వచ్చే ముప్పు తగ్గుతుందని అధ్యయనాలు పేర్కొన్నాయి. ముఖ్యంగా.. పెద్దప్రేగు, రొమ్ము, ప్రోస్టేట్ క్యాన్సర్లలో క్యాన్సర్ కణాల పెరుగుదలను నిరోధించడానికి సహాయపడుతుంది. అయితే, ఈ ప్రభావాలను నిర్ధారించడానికి మరిన్ని పరిశోధనలు అవసరం. ఆరోగ్య నిపుణులు, అధ్యయనాల ప్రకారం ఈ వివరాలను అందించాం. ఈ కథనం కేవలం మీ అవగాహన కోసమే.


# ఏ ఫంక్షన్‌కైనా బావుంటాయ్

మనం ఎన్నో పండుగలు చేసుకుంటాం. ప్రతి సారి ఒకే హెయిర్ స్టైల్ అంటే బోర్ కొడుతుంది. కాబట్టి, ఒక్కోసారి ఒక్కో హెయిర్ స్టైల్ మిమ్మల్ని ప్రత్యేకంగా కనిపించేలా చేస్తుంది. అలాంటి హెయిర్ స్టైల్స్ గురించి తెలుసుకుందాం.

జుట్టు మధ్యలో పాపిడి తీయండి. మొత్తం హెయిర్‌ని వెనక్కి తీసి రబ్బర్ బ్యాండ్‌తో టైట్ చేయాలి. రబ్బర్ వేసిన మొత్తం జుట్టుని రబ్బర్ బ్యాండ్ చుట్టూ తిప్పి కొప్పులా చేయాలి. ఈ కొప్పుని పూలు, అందమైన స్టోన్స్‌తో అలంకరించండి. అమ్మాయిలు చక్కగా క్యూట్‌గా కనిపించేందుకు ఈ హెయిర్ స్టైల్ కూడా బావుంటుంది. దీని కోసం జుట్టుని మధ్యలోకి పాపిట తీసి వదిలేసి ఒక్కోవైపు నుంచి తిప్పుతూ వెనక్కి తీసుకురావాలి. ఇలా వెనక్కి వచ్చిన తర్వాత అక్కడ పిన్స్ పెట్టి వదిలేయాలి. ఇది ఎలాంటి వారికైనా అందంగా కనిపిస్తుంది.



సాధారణంగా అందరూ జడని బిగుతుగా అల్లుతారు. కానీ, ఇప్పుడు చెప్పే హెయిర్ స్టైల్‌ని వదులుగా అల్లి పూలతో, పూసలతో అలంకరిస్తే జడ అందంగా కనిపిస్తుంది. ఇలా చేస్తే ఏ ఫంక్షన్‌లో అయినా బావుంటుంది. ఇది చాలా ఈజీగా వేసుకోవచ్చు. టైమ్ లేనప్పుడు దీనిని ట్రై చేయొచ్చు. ఈ హెయిర్ స్టైల్ సింపుల్‌గా ఉండడమే కాకుండా ఇబ్బంది లేకుండా ఉంటుంది. మొత్తం జుట్టుని పక్కకి దువ్వుకుని రబ్బరు బ్యాండ్ వేయాలి. రెగ్యులర్ పోనీ కంటే ఈ సైడ్ పోనిటెయిల్ చూడడానికి చాలా చక్కగా ఉంటుంది. వీటితో మీ ఫెస్టివ్ లుక్ వచ్చేస్తుంది. వీటిని మీరు కాలేజ్‌లో ఫంక్షన్స్, స్పెషల్ అకేషన్స్, పండుగలు ఇలాంటి స్పెషల్ పార్టీస్‌లో తళుక్కున మెరిసిపోవచ్చు.



# ఫస్ట్ సింగిల్ డేట్ లాక్...

మెగా హీరో నటిస్తున్న 'పెద్ది' సినిమా షూటింగ్ వేగంగా జరుగుతోంది. ఇటీవల రామోజీ ఫిల్మ్ సిటీలో భారీ యాక్షన్ సన్నివేశాలను పూర్తి చేసిన టీమ్ కర్ణాటకలో గ్రాండ్ సెట్స్ మధ్య పాటని చిత్రీకరించింది. జానీ మాస్టర్ కొరియోగ్రఫీతో తెరకెక్కిన ఈ పాట అద్భుతమైన విజువల్స్‌తో సినిమాకే హైలైట్‌గా నిలవనుంది. ఏ ఆర్ రెహమాన్ అందిస్తున్న సంగీతంపై ఇప్పటికే భారీ అంచనాలు ఉన్నాయి. ఈ క్రమంలో ఫస్ట్ సింగిల్ రిలీజ్ డేట్ ఫిక్స్ చేశారు మేకర్స్. రాబోయే దసరా పండుగ కానుకగా ఈ పాటను అభిమానుల ముందుకు తీసుకురాబోతున్నారు. మైత్రీ మూవీ మేకర్స్ సమర్పణలో సుకుమార్ రైటింగ్స్‌తో కలిసి వృద్ధి సినిమాస్ బ్యానర్‌పై సతీష్ కిలారు ఈ చిత్రాన్ని భారీ బడ్జెట్‌తో తెరకెక్కిస్తున్నారు. విలేజ్ స్పోర్ట్స్ రివేంజ్ బ్యాక్‌డ్రాప్‌లో తెరకెక్కుతోన్న ఈ చిత్రాన్ని సుకుమార్ శిష్యుడు, 'ఉప్పెన' ఫేమ్ సానా బుచ్చిబాబు దర్శకత్వం వహిస్తున్నారు. 'దేవర'తో హిట్ అందుకున్న బాలీవుడ్ బ్యూటీ జాన్వీ కపూర్ ఇందులో హీరోయిన్‌గా నటిస్తోంది. ఇటీవల విడుదల చేసిన గ్లింప్స్ ఎంత సెన్సేషన్ క్రియేట్ చేసిందో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. చివర్లో చెర్రీ కొట్టిన ఐకానిక్ క్రికెట్ షాట్ అందరికీ పిచ్చెక్కినంత పని చేసింది. ఈ షాట్‌ని ఇంటర్నేషనల్ క్రికెటర్లు కూడా ట్రై చేస్తుండటం ఈ సినిమాపై ఉన్న క్రేజ్‌ని చాటిచెబుతోంది. శరవేగంగా షూటింగ్ జరుపుకుంటోన్న ఈ చిత్రం రామ్‌చరణ్ పుట్టినరోజు సందర్భంగా వచ్చే ఏడాది మార్చి 27న ప్రపంచవ్యాప్తంగా రిలీజ్ కానుంది.

ఈ సినిమా షూటింగ్ కొంతకాలంగా హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో జరుగుతోంది. రామోజీ ఫిల్మ్ సిటీలో వేసిన భారీ సెట్‌లో భారీ యాక్షన్ సీక్వెన్స్‌తో పాటు ఇతర కీలక సన్నివేశాలు చిత్రీకరించారు. అలాగే కర్ణాటకలోని మైసూరులో వెయ్యి మంది డ్యాన్సర్లతో సాంగ్ షూట్ చేశారు. జానీ మాస్టర్ కొరియోగ్రఫీలో షూట్ చేసిన ఈ సాంగ్ సినిమాకే హైలెట్ కానున్నట్లు మేకర్స్ చెబుతున్నారు. ఈ చిత్రానికి ఏఆర్ రెహమాన్ సంగీతం మరో ప్రత్యేక ఆకర్షణ కానుంది. 'పెద్ది' నుంచి అప్‌డేట్ వచ్చి చాలాకాలమే అయింది. ఫస్ట్ లుక్, గ్లింప్స్ తర్వాత మేకర్స్ నుంచి మరో అప్‌డేట్ రాలేదు. దీంతో చెర్రీ ఫ్యాన్స్ కాస్త నిరాశకు గురవుతున్నారు. ఈ నేపథ్యంలోనే దసరా పండక్కి వారందరికీ అదిరిపోయే గిఫ్ట్ ఇవ్వాలని ఫిక్స్ అయ్యారు. విజయదశమి రోజున 'పెద్ది' సింగిల్ రిలీజ్ చేసేందుకు మేకర్స్ ముహూర్తం ఫిక్స్ చేశారట. ఇందుకు సంబంధించి ఆ సాంగ్‌ని ఇప్పటికే హీరో రామ్‌చరణ్‌కి వినిపించగా అద్భుతంగా ఉందని చెప్పాడట. ఈ దసరాకి చిరంజీవి, బాబీ కొల్లి కాంబినేషన్లో రెండో మూవీ షూటింగ్ దసరాకి ప్రారంభం కానుంది. దీనిపై మేకర్స్ ఇప్పటికే క్లారిటీ ఇచ్చారు. వీరిద్దరి కాంబినేషన్లో గతంలో వచ్చిన 'వాల్తేరు వీరయ్య' మంచి హిట్ కావడంతో తాజా చిత్రంపై అప్పుడే అంచనాలు మొదలయ్యాయి. ఇలా వచ్చే దసరా పండక్కి తండ్రీ కొడుకులు ఇద్దరూ కలిసి డబుల్ ట్రీట్ ఇవ్వనుండటంతో మెగా అభిమానులంతా రెడీ అయిపోతున్నారు.

# బాలు మరణంతో వెక్కి వెక్కి ఏడ్చాడు



సంగీత మాస్ట్రో ఇళయరాజా, గాన గంధర్వుడు ఎస్.పి బాలసుబ్రహ్మణ్యం మధ్య ఉన్న గాఢమైన స్నేహాన్ని రజినీకాంత్ గుర్తుచేసుకున్నారు.

జీవితంలో కుటుంబసభ్యులు, సన్నిహితులను కోల్పోయినా ధైర్యంగా ఉన్న ఆయన బాలు మరణాన్ని మాత్రం తట్టుకోలేక కన్నీరుమున్నీరయ్యారని రజినీ అన్నారు. ఇళయరాజా సంగీత ప్రస్థానానికి 50 ఏళ్లు పూర్తయిన సందర్భంగా తమిళనాడు ప్రభుత్వం నిర్వహించిన సన్మాన కార్యక్రమంలో రజిని ఈ విషయాలు వెల్లడించారు. తాను నటించిన 'జానీ' సినిమా సమయంలో వారిద్దరి సరదా సంఘటనలను పంచుకున్నారు.

జీవితంలో ఎన్ని ఆటుపోట్లు ఎదురైనా ఏనాడూ కన్నీరు పెట్టని ఇళయరాజా ఎస్పీ బాలసుబ్రమణ్యం మరణించినప్పుడు మాత్రం వెక్కి వెక్కి ఏడ్చారని తెలిపారు సూపర్‌స్టార్ రజినీకాంత్ . సినీ రంగంలోకి అడుగుపెట్టి 50 ఏళ్లయిన సందర్భంగా చెన్నై నగరంలోని నెహ్రూ ఇండోర్ స్టేడియంలో ఇళయరాజాకు తమిళనాడు ప్రభుత్వం తరఫున సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రజినీకాంత్, కమల్ హాసన్ సహా పలువురు సినీ, రాజకీయ ప్రముఖులు అతిథులుగా హాజరై ఇళయరాజాతో తమకున్న అనుబంధం గురించి ప్రసంగించారు. ఈ సందర్భంగా రజినీ మాట్లాడుతూ... ఎస్పీ బాలు మరణం ఇళయరాజాను ఎంతగానో కలచివేసిందన్నారు. తన భార్య, కుమార్తె, సోదరుడు చనిపోయినప్పుడు కూడా కంటతడి పెట్టకుండా నిర్భయంగా ఉన్న ఆయన బాలు మరణాన్ని చూసి తట్టుకోలేకపోయారని, భావోద్వేగంతో కన్నీరుమున్నీరయ్యారని తెలిపారు.

ఈ సందర్భంగా ఇళయరాజా సంబంధించి ఓ సరదా సంఘటన గురించి రజినీ తెలిపారు. నేను నటించిన 'జానీ' సినిమాకి సంగీతం అందించేటప్పుడు తాను, మహేంద్రన్ మద్యం తాగాం. అప్పుడు అక్కడికి వచ్చిన ఇళయరాజాను తాగుతారా? అని ప్రశ్నించగా ఓకే అన్నారు. అర సీసా బీరు తాగి తెల్లవారుజామున 3 గంటల వరకు ఊగుతూనే ఉన్నారు. ఊర్లోని గాసిప్స్ అన్నింటిని గురించి అడిగారు. ఇళయరాజా పెద్ద ప్రేమికుడు. అందుకే ఆయన ప్రేమ పాటలకిచ్చే ట్యూన్లలో రెచ్చిపోతాడు. ఆయన గురించి ఇంకా చాలా విషయాలు ఉన్నాయి. తర్వాత చెబుతా. నేను పురాణాలు, ఇతిహాసాల్లో అద్భుతమైన వ్యక్తుల గురించి చదివాను. కానీ నేను నేరుగా చూసిన అద్భుతమైన వ్యక్తి ఇళయరాజా. అందరి ప్రపంచం వేరు, ఆయన ప్రపంచం వేరు. ఎన్ని కష్టనష్టాలు వచ్చినా చలించరు. ఆయన్ని 'సామి' అని పిలుస్తుంటా. ఇళయరాజాతో స్నేహం దక్కడం నా పూర్వజన్మ సుకృతం' అని అన్నారు రజినీకాంత్. రజినీకాంత్ ప్రసంగంలో సభికులంతా భావోద్వేగానికి గురయ్యారు. తాను ఇళయరాజాని చూస్తూనే ఎదిగానని ఆస్కార్ విజేత ఏఆర్ రెహమాన్ అన్నారు. ఇళయరాజా గురించి మాట్లాడుతూ సోషల్‌మీడియాలో ఆయన వీడియో షేర్ చేశారు. శాస్త్రీయ సంగీతం, పాశ్చాత్య సంగీతంలోని వైవిధ్యాలను తన సంగీతం ద్వారా మమేకం చేసిన అరుదైన వ్యక్తి ఇళయరాజా అని కొనియాడారు. ఆయన సింఫోని కార్యక్రమం యువ సంగీత కళాకారులకు స్ఫూర్తిగా నిలుస్తుందన్నారు. ఇళయరాజా వజ్రోత్సవాలను తమిళనాడు ప్రభుత్వం నిర్వహించడం సంగీత కళాకారులందరికీ లభించిన సత్కారంగా భావిస్తున్నామన్నారు.

# కేరళలో సాంగేసుకోనున్న డార్లింగ్



మారుతి దర్శకత్వం వహిస్తున్న ఈ పాన్ ఇండియా చిత్రాన్ని పీపుల్ మీడియా ఫ్యాక్టరీ నిర్మిస్తోంది. సెప్టెంబర్ 18 నుంచి కేరళలో కొత్త షెడ్యూల్ ప్రారంభమవ్వగా వారం పాటు కొనసాగే ఈ షెడ్యూల్‌లో ప్రభాస్‌పై ప్రేమ్ రక్షిత్ మాస్టర్ కొరియోగ్రఫీతో ఓ పాటను చిత్రీకరించనున్నారు. అనంతరం అక్టోబరులో గ్రీస్‌లో మూడు పాటలను తెరకెక్కించే ప్లాన్ ఉంది. రొమాంటిక్ హారర్ కామెడీగా తెరకెక్కుతున్న ఈ చిత్రంలో ప్రభాస్ ద్విపాత్రాభినయం చేయనున్నారు. పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ వరుస సినిమాలో బిజీగా ఉన్నాడు. తన సినిమా లైనప్ ఆలస్యమవుతున్నా ఇతర సినిమాలతో ప్రేక్షకుల్ని అలరిస్తూనే ఉన్నాడు డార్లింగ్. మొన్నటికి మొన్న 'కన్నప్ప'లో రుద్రగా మెరుపులు మెరిపించిన ప్రభాస్.. తాజాగా 'మిరాయ్'తో తన వాయిస్ ఓవర్‌తో హైప్ ఎక్కించాడు. ప్రభాస్ వాయిస్ ఓవర్ వచ్చే సమయంలో ఫ్యాన్స్ అరుపులతో థియేటర్లలో రచ్చ రచ్చ చేస్తున్నారు. ప్రభాస్ ప్రస్తుతం మారుతి దర్శకత్వంలో ' ది రాజా సాబ్ ' చిత్రంలో నటిస్తున్నాడు. ఇందులో ఆయన తొలిసారి ద్విపాత్రాభినయం చేయడం విశేషం. ఇప్పటికే ఎన్నోసార్లు వాయిదా పడిన ఈ మూవీ సంక్రాంతి కానుకగా వచ్చే ఏడాది జనవరి 9న ప్రపంచవ్యాప్తంగా రిలీజ్ కానుంది. పీపుల్ మీడియా ఫ్యాక్టర్ బ్యానర్‌పై టీజీ విశ్వప్రసాద్ ఈ చిత్రాన్ని సుమారు రూ.400 కోట్ల బడ్జెట్ తెరకెక్కిస్తున్నారు. ఇటీవల విడుదలైన టీజర్‌లో వింటేజ్ ప్రభాస్ కనిపించాడని, విజువల్స్, బీజీఎం అదిరిపోయాయని ప్రేక్షకులు ఫీడ్‌బ్యాక్ వచ్చారు.

రిలీజ్‌కి ఇంకా నాలుగు నెలలే ఉండటంతో షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. ఈ నెల 18 నుంచి కేరళలో కొత్త షెడ్యూల్ మొదలుకానుంది. సుమారు వారం రోజుల పాటు సాగే ఈ షెడ్యూల్‌లో రక్షిత్ మాస్టర్ కొరియోగ్రఫీలో ప్రభాస్‌పై సాంగ్ షూట్ చేయనున్నారట. దీని తర్వాత అక్టోబర్ నుంచి గ్రీస్ దేశంలో మరో షెడ్యూల్ మొదలు కానుందని తెలుస్తోంది. అక్కడ మూడు సాంగ్స్ షూట్ చేయనున్నట్లు మేకర్స్ చెబుతున్నారు. ఈ చిత్రానికి తమన్ సంగీతం అందిస్తున్నాడు. ప్రభాస్ ఇమేజ్‌కి తగినట్లుగా మాస్ బీట్‌లు, ఫాంటసీ వాతావరణానికి తగినట్లుగా బీజీఎం సౌండ్స్ అందించే పనిలో బిజీగా ఉన్నాడట. ప్రభాస్ స్క్రీన్ ప్రెజెన్స్, తమన్ మ్యూజిక్ ఈ సినిమాకి పెద్ద హైలైట్ అవుతుందని చెబుతున్నారు. 'ది రాజా సాబ్' ఫస్ట్ సింగిల్‌ను ప్రభాస్ పుట్టినరోజు కానుకగా అక్టోబర్ 23న రిలీజ్ చేయనున్నట్లు మేకర్స్ తెలిపారు. ప్రభాస్ బర్త్‌డే అంటే ఆయన అభిమానుల సందడి మామూలుగా ఉండదు. ఈసారి తన పుట్టినరోజు నాడు 'ది రాజా సాబ్' ఫస్ట్ సింగిల్ రానుండంతో ఫ్యాన్స్‌కి డబుల్ ట్రీట్ కానుంది. మరోవైపు అక్టోబర్ 2న రిలీజ్ కానున్న 'కాంతార చాప్టర్ 1' మూవీ థియేటర్లలో ఫస్ట్ ట్రైలర్‌ని రిలీజ్ చేయాలని ప్లాన్ చేస్తున్నారట. 'ది రాజా సాబ్' రిలీజ్‌కి ఇంకా నాలుగు నెలలే టైమ్ ఉండటంతో వరుస అప్‌డేట్లతో ప్రభాస్ ఫ్యాన్స్‌ని ఉక్కిరిబిక్కిరి చేసేందుకు మేకర్స్ సిద్ధమవుతున్నారు.

# సంస్కారం లేని వార్తలు ప్రచారం

చైల్డ్ ఆర్టిస్టుగా ఇండస్ట్రీలోకి వచ్చిన మీనా అగ్ర కథానాయకుల సరసన నటించి స్టార్‌గా ఎదిగారు. తాజాగా జగపతిబాబుతో ఆమె 'జయమ్ము నిశ్చయమ్మురా' కార్యక్రమానికి అతిథిగా హాజరై తన కెరీర్, పర్సనల్ లైఫ్ గురించి పలు ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. స్టార్ హీరోలతో నటించిన జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. కృష్ణ, రజనీకాంత్ ఇద్దరికీ తాను కూతురుగా, హీరోయిన్‌గా నటించినట్లు- చెప్పారు. నటుడు జగపతి బాబు హోస్ట్‌గా వ్యవహరిస్తున్న ఈ టాక్ షో 'జీ 5' లో స్ట్రీమింగ్ అవుతోంది. ఇక తాను భర్తను కోల్పోయినప్పుడు సోషల్ మీడియాలో తనపై వచ్చిన న్యూస్‌పై మీనా అసహనం వ్యక్తంచేశారు. నా భర్త చనిపోయిన వారం తర్వాత నేను రెండో పెళ్లి చేసుకుంటున్నట్లు- రాశారు. వాళ్లకు కుటుంబాలు ఉండవా.. ఇలా రాస్తున్నారు. అని చాలా బాధపడ్డాను. ఆ తర్వాత ఎవరు విడాకులు తీసుకొన్నా నాతో పెళ్లి అని రాసేవారు. అలాంటి వార్తల వల్ల నాకు అసహ్యం వేసేదని తెలిపారు. 1986లో చైల్డ్ ఆర్టిస్టుగా ఇండస్ట్రీలోకి వచ్చిన మీనా తమిళంతో పాటు- తెలుగులోనూ అగ్ర హీరోల సరసన నటించారు. రజనీకాంత్, చిరంజీవి, వెంకటేశ్, నాగార్జున, బాలకృష్ణ అందరితోనూ హిట్ సినిమాల్లో అలరించారు. కెరీర్‌లో మంచి అవకాశాలు వస్తున్నప్పుడే 2009లో విద్యాసాగర్‌ను వివాహం చేసుకున్నారు. ఆయన 2022లో అనారోగ్యం కారణంగా తుదిశ్వాస విడిచారు. ప్రస్తుతం మీనా 'మూకుతి అమ్మన్ 2'లో నటిస్తున్నారు.

చాలామంది నిర్మాతలు ఫ్లాప్‌లలో ఉన్నామని తక్కువ అమౌంట్‌తో సినిమా చేస్తున్నామని నన్ను సంప్రదించేవారు. నేను సరేనని అంగీకరించేదాన్ని. ఆ చిత్రాలు సూపర్‌హిట్ అయ్యేవి. తర్వాత నన్ను మర్చిపోయేవారు. ఎప్పుడూ ఇలానే జరిగేది. కెరీర్‌లో వరుస అవకాశాలు వస్తున్నప్పుడే పెళ్లి చేసుకున్నాను. ఆ తర్వాత పాప పుట్టిన రెండేళ్లకు మలయాళం సినిమా దృశ్యం కోసం నన్ను సంప్రదించారు. పాపను వదిలి వెళ్లలేక తిరస్కరించాను. వాళ్లు రిక్వెస్ట్ చేశారు. కథ రాసేటప్పుడు నన్ను దృష్టిలోపెట్టుకున్నట్లు- తెలిపారు. వేరే వారితో సినిమా చేయలేమన్నారు. దీంతో అంగీకరించాను. జగపతిబాబు నాకు ఎప్పుడూ పోటీనే.. మీ పక్కన నేను వస్తుంటే నన్ను ఎవరూ చూసేవారు కాదు. అందరూ మిమ్మల్నే చూసేవారు' అంటూ మీనా సరదా సంగతులు పంచుకున్నారు. దివంగత నటి సౌందర్యతో తన అనుబంధాన్ని పంచుకొని మీనా ఎమోషనల్ అయ్యారు. ఆరోజు ఎన్నికల ప్రచారానికి సౌందర్యతో పాటు- తాను వెళ్లాల్సిఉందని కాకపోతే షూటింగ్ కారణంగా కుదరక వెళ్లలేదన్నారు.



# పవన్‌కి రిక్వెస్ట్



పవర్‌స్టార్ పవన్ కళ్యాణ్ మార్షల్ ఆర్ట్స్‌లో బ్లాక్ బెల్ట్ హోల్డర్ అన్న విషయం అందరికీ తెలిసిందే. సినిమాల్లో తన యాక్షన్ సన్నివేశాల ద్వారా ఆయన ఈ నైపుణ్యాన్ని పలుమార్లు ప్రదర్శించారు. త్వరలో విడుదల కానున్న గ్యాంగ్‌స్టర్ యాక్షన్ డ్రామా 'ఓజీ'లో కూడా పవన్ కళ్యాణ్ తన ఫైటింగ్ స్కిల్స్‌ను మరోసారి అభిమానుల ముందుకు తెచ్చేందుకు సిద్ధమవుతున్నారు. ఈ నేపథ్యంలో సీనియర్ నటుడు సుమన్ చేసిన తాజా వ్యాఖ్యలు ఇప్పుడు సినీ, రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి. ఆదివారం పాడేరులో జరిగిన ఒక కరాటే శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్న సుమన్... పవన్ కళ్యాణ్‌కు ఓ ప్రత్యేక విజ్ఞప్తి చేశారు.

పవన్ కళ్యాణ్ మార్షల్ ఆర్ట్స్‌లో ఎంతో నైపుణ్యం కలిగిన వ్యక్తి. ఆయన మార్గదర్శకత్వంలో రాష్ట్రంలోని పాఠశాలల్లో మార్షల్ ఆర్ట్స్ శిక్షణను ప్రవేశపెట్టగలిగితే విద్యార్థుల శారీరక, మానసిక వికాసానికి అది ఎంతో తోడ్పడుతుంది' అన్నారు. తాను కూడా బ్లాక్ బెల్ట్ హోల్డర్‌నేనని గుర్తుచేసుకున్న సుమన్, ఈ కార్యక్రమానికి తన వంతు సహాయం చేయడానికి సిద్ధంగా ఉన్నట్లు ప్రకటించారు. గిరిజన ప్రాంతాల్లో ఇప్పటికే జరుగుతున్న మార్షల్ ఆర్ట్స్ శిక్షణా కార్యక్రమాలను ప్రశంసిస్తూ కరాటే, జూడో వంటి కళలు అక్కడి యువత ప్రతిభను వెలికితీయడానికి అద్భుతమైన వేదికగా నిలుస్తాయని సుమన్ అభిప్రాయపడ్డారు. ఇలాంటి శిక్షణలు చిన్నారుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంచి, క్రమశిక్షణ, బుద్ధిని పెంపొందిస్తాయని, తద్వారా వారి భవిష్యత్తుకు మేలు కలిగిస్తాయని అన్నారు. సినీ పరిశ్రమలో హీరోగా, క్యారెక్టర్ ఆర్టిస్టుగా విభిన్నమైన పాత్రలతో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న సుమన్ తెలుగు రాష్ట్రాల్లోని రాజకీయ, సామాజిక అంశాలపై తనదైన శైలిలో స్పందిస్తూ ఉంటారు. పవన్ కళ్యాణ్ రాజకీయ ప్రయాణంపైనా చాలాసార్లు ఆయన ప్రశంసలు కురిపించారు. ప్రస్తుతం ఏపీ డిప్యూటీ సీఎం హోదాలో ఉన్న పవన్ కళ్యాణ్‌కి ఆయన చేసిన విజ్ఞప్తి మెగా అభిమానుల్లోనూ, ప్రజల్లోనూ మంచి సానుకూల స్పందన వస్తోంది. మార్షల్ ఆర్ట్స్ విద్యార్థుల్లో క్రమశిక్షణతో పాటు మానసిక ధైర్యాన్ని పెంచుతాయని, ఇది విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి దోహదం చేస్తుందని పలువురు అభిప్రాయపడుతున్నారు. పవన్ కళ్యాణ్ రాజకీయ నాయకుడిగా, సినీ హీరోగా యువతకు ఆదర్శంగా ఉన్న సమయంలో ఆయన ఆధ్వర్యంలో ఇలాంటి శిక్షణ ప్రారంభమైతే అది రాష్ట్రానికి ఎంతో మేలు చేస్తుందని నెటిజన్లు భావిస్తున్నారు.



# సపోర్ట్ లేకుంటే రాణించడం కష్టమే

చిత్రసీమలో బ్యాక్ గ్రౌండ్ సపోర్టు లేకుండా రాణించడం కష్టమే అని నటి ప్రియయాంక చోప్రా అభిప్రాయ పడ్డారు. 2000 సంవత్సరంలో మిస్ వరల్డ్ కిరీటాన్ని సొంతం చేసుకున్న అనంతరం నటి ప్రియాంక చోప్రా ఇండస్ట్రీకి వచ్చి స్టార్‌గా ఎదిగారు. తాజాగా ఆమె ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. తాను సొంత నిర్మాణసంస్థను ప్రారంభించడానికి గల కారణాన్ని వెల్లడించారు. తరతరాలుగా ఇండస్ట్రీలో కొనసాగుతున్న వారు స్టార్‌లుగా ఉన్నారు. అలాంటప్పుడు బయట నుంచి వచ్చినవారు పరిశ్రమలో కొనసాగడం అంత సులభం కాదు. కానీ, నేను ఎంతో కష్టపడి ఆఫర్లు అందుకొని సక్సెస్ అయ్యాను. ఏదైనా పట్టుదలతో ప్రయత్నించడం నా అలవాటు. నేను ఇబ్బందిపడినట్లు- ఎవరూ పడకూడదనే ఉద్దేశంతో.. సినీ నేపథ్యం లేకుండా కొత్తగా ఇండస్ట్రీకి వచ్చేవారిని ప్రోత్సహించడానికే నిర్మాణసంస్థను స్థాపించానని ప్రియాంక తెలిపారు. 2015లో తాను పర్పుల్ పెబుల్ పిక్చర్స్‌ను స్థాపించడానికి బాలీవుడ్ పరిస్థితులే కారణమన్నారు. 2000 సంవత్సరం మిస్ వరల్డ్ కిరీటం గెలుచుకున్న తర్వాత ఇండస్ట్రీలో ఆఫర్లు వచ్చాయి. హిందీ, తమిళ సినిమాల్లో నటించడం మొదలుపెట్టా. ఆ తర్వాత రెండేళ్లకు బాలీవుడ్ పరిస్థితులు అర్థమయ్యాయి. సినీనేపథ్యం లేకుండా ఇండస్ట్రీకి వచ్చినవారిని ఎంత చులకనగా చూస్తారో తెలుసుకొన్నాను.

ప్రియాంక నిర్మాణసంస్థలో 2016లో సంతోశ్ మిశ్రా దర్శకత్వంలో వచ్చిన భోజ్‌పురి మొదటి సినిమాగా విడుదలైంది. ఆ తర్వాత ఆమె నటించిన పలు చిత్రాలు విడుదలై విజయాన్ని అందుకున్నాయి. ఇక ప్రియాంక సినిమాల విషయానికొస్తే.. ప్రస్తుతం ఎస్ఎస్ఎంబీ 29లో నటిస్తున్నారు. రాజమౌళి దర్శకత్వంలో మహేశ్‌బాబు హీరోగా ఇది రూపొందుతోంది.



# దుల్కర్ మూవీలో రమ్యకృష్ణ

మాలీవుడ్ స్టార్ యాక్టర్ దుల్కర్ కొత్త తెలుగు సినిమాను ప్రకటించాడని తెలిసిందే. దక్యూ41 వర్కింగ్ -టైటిల్‌తో వస్తోన్న ఈ సినిమాను టాలీవుడ్ లీడింగ్ బ్యానర్ ఎస్ఎల్‌వీ సినిమాస్ తెరకె క్కిస్తోంది. ఈ చిత్రంలో పొడుగుకాళ్ల సుందరి పూజాహెగ్డే ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తుందని ఇటీవలే ప్రక టించారు. కాగా మేకర్స్ ఇప్పుడు మరో క్రేజీ అనౌన్స్‌మెంట్ చేశారు. మరో స్టార్ రమ్యకృష్ణ ఈ చిత్రంలో కీలక పాత్రలో నటిస్తోంది.బాహుబలి ఫ్రాంచైజీలో శివగామి లాంటి పవర్ ఫుల్ రోల్‌తో గ్లోబల్ బాక్సాఫీస్‌ను షేక్ చేసింది రమ్యకృష్ణ. ఇంతకీ రమ్యకృష్ణ ఈ ప్రాజెక్టులో ఎలాంటి పాత్రలో కనిపించబోతు న్నారన్నది మాత్రం ప్రస్తుతానికి సస్పెన్స్ నెలకొంది. ఈ మూవీతో రవి నేలకుడిటి డైరెక్టర్‌గా పరిచయమవు తున్నాడు. ప్రస్తుతం ఉ41 షూటింగ్ దశలో ఉంది. ఎస్ఎల్‌వీ సినిమాస్ బ్యానర్ ఇటీ-వలే విడుదలైన లోక చాప్టర్ 1 బాక్సాఫీస్ వద్ద వసూళ్ల వర్షం కురిపిస్తోంది.ఈ బ్యానర్‌లో ప్రస్తుతం నాని నటిస్తోన్నది ప్యారడైస్ కూడా ఉంది.

Printed, Edited by , Published and Owned by .M Chandrasekhar Address Plot No 12. Journalist. Colony .Near. B.T.R.Nagar. vaartha Office Back Side .KG Road. Kurnool. Andhra Pradesh .Pincode 518 001
Printed at Uttejitha printer's, KURNOOL. AP. Cell No. 9440140418, RNI APTEL/2008/24570 ,